UNIVERSAL
LIBRARY
OU_204712
UNIVERSAL
LIBRARY

T82
R16A

RGT 11913

OSMANIA UNIVERSITY LIBRARY

రామానుజరావు, సంపాదకు

(ప్రతి బాబాలేమో) అధ్యక్ష

వెలుగుల : H26

OUP—730—20-4-81—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T82 R16A

Accession No. P.G. 1913

Author

Title [illegible]
[illegible] 1926.

This book should be returned on or before the date last marked below

~~Text Book~~

విజ్ఞాపన

ఇది "అరేబియన్ నైట్సు" కథలలోని "ఆలీబాబా నలుబది దొంగలు" అను పేరుగల కథ. దీని నాంధ్రదేశమునకు ప్రస్తుత దేశ కాల పాత్రములకుఁ దగినవిధంబున భద్రాచలపురవాసియు స్వరాజ్య రథాదిబహుగ్రంథకర్తయు నగు శ్రీయుత సోమరాజు రామానుజరావు గారిచే—వారు రంగూనుపురమున శ్రీయాంధ్రజాతీయ నాటకసభయం దున్నపుడు తత్సభాధికారులగు శ్రీ వెలగల వేంకటరెడ్డిగారి యాజ్ఞాప్రకారము రచింపఁబడి యనేకసారులు ప్రదర్శింపఁబడి పేరుగాంచినది. ఇందలి కథాసంవిధానము పాత్రపోషణము యథోచితముగ నున్నదనియే మా నమ్మకము. నెరసులున్నచో పండితులు మా కెఱింగించి నట్లయిన గ్రంథకర్తగారి యనుమతిపై పునర్ముద్రణమున సవరించు కొందుము

ఇట్లు,
ప్రకాశకుఁడు.

ప్రథమమున దీనిం బ్రదర్శించువారికి రజితపాత్రి
బహుమానము

ఇందలి పాత్రలు.

పురుషులు.

1. అదృష్టగుప్తుఁడు
2. లోభగుప్తుఁడు
3. మైరావణుఁడు
4. జంబూకుఁడు
5. మారీచుఁడు
6. కరటకుఁడు.
7. దమనకుఁడు
8. రేచుక్క
9. పగటిచుక్క
10. పోలీసుకర్మచారి
11. ఇద్దఱు భటులు
12. మైరావణుని పరివారము 40 దొంగలు
13. అదృష్టగుప్తుని బంధువులు
14. రామలాలు

స్త్రీలు.

15. చతుర
16. ప్రమద

అలీ బాబా

అను

అదృష్టవిజయము.

ప్రథమాంకము.

[రాట్నము త్రిప్పుచు చతుర ప్రవేశించును]

చతు—(పాట) మోహన—రూపకం.

జయ జయ రాట్నపురాణా । జయ జయ సుగుణోపేతా
జయ జయ సఫలప్రదాత । జయ సుజాతా॥ జ॥
సింధుహిమంబుల హైందవ । నిఖిలావనిజనులు నాగరికులై
ప్రాపకులై । విఖ్యాతిని వెలసిరిగదమ్మా॥ జ॥
మాంచెష్టరు మిల్లులెల్ల । మాంతిగో నిశక్తిచేత ।
సంఛేదిత కుశ్యభాగ। జాలములై నశియించును॥ జ॥
తల్లీ । హైందవుల కల్పవల్లీ । సుగుణామతల్లీ ।
పెల్లుగ నిను నాశించిన । బీదల నను బాలింపుము॥ జ॥

ఆహాహా! రాట్నపుదివ్యమహాత్మ్యము నెంతతలంచినను దనివితీఱదు గదా!

శా. రాట్నంబే సకలార్థసాధక మగున్ రాట్నంబె సంపూజ్యమా
రాట్నంబే భరతస్వరాజ్యసఫలారంభం బనూనం బగున్

రాట్టంబే పరదేశవస్త్రహరణబ్రహ్మాస్త్ర సాదృశ్య మహా
రాట్టం బీశ్వరచక్రసన్నిభము స్వారాజ్యప్రభాదీప్త మహా
సీ పిడికెడన్నము లేని బీదసాధుల కెల్ల
నిర్మలచింతామణీ సమంబు
బహువిదేశోన్ముఖ భారతీయధనస్రో
వంతీసితాంతనివారణంబు
పరదేశధనదాహబ్రహ్మరక్షస్సమూ
హములపాలి సుదర్శనాయుధంబు
చిరకాలమ్మునుండి భరతవర్షమునకు
గురుతరాయుశ్శ్రీలఁ గూర్చు తల్లి
మఱువక భజింపు మావారల మనుచుతల్లి
విస్మరించిన వారిచు పిశాచవల్లి
ఘనతరైశ్వర్యములఁ గూర్చు కల్పవల్లి
కామితము లిచ్చు చరకేంద్ర రామతల్లి.

[అదృష్టగుప్తుఁడు ప్రవేశించును.]

అదృ—చతురా! అతిపవిత్రమైన నీచరకాగానము నా శ్రవణంబులకు బ్రహ్మానందముం గూర్చి నన్నిందు లాగుకొనివచ్చినది శ్రీకృష్ణ మురళీనినాదము బృందావనమునందలి గోగోపికానికరంబు నాకర్షించినటు లీచరకానినాదము భారతీయుల నిట్టె సమాకర్షించును గదా!

చతు—అటులే సమాకర్షించినచో మనదేశ మిట్లు దరిద్రదేవతకు నిలయమై యుండనేల? ఇన్నిదినములనుండియు ఖద్దరువస్త్రము నే కట్టుఁడని మీరు చేయు ప్రచారములందలి బోధలను విని యెందఱు ఖద్దరును దాల్చినారు? ఎందఱు చరకా చేఁబట్టినారు?

అదృ—విదేశవస్త్రవ్యామోహమునఁ బడిన మన హిందువుల దుస్థితిం దలంచుకొనిన మిగుల సంతాపముగు మన్నది.

సీ. కడుదట్టమైన యీఖద్దరుగుడ్డ ధ
రింపలే మను నాగరికుఁ డొకండు
సన్నని గ్లాసుగో సవరించి మురియుచు
విడువఁగలేని వివేకి యొకఁడు
ఆతపవేళలఁ దతిగాన్సహంబు లీ
మురికగుడ్డల నెడుమూర్ఖుఁ డొకఁడు
మందంపు గుడ్డచే నందంబు చెడునని
మదినెంచు నతిసుకుమారి యొకఁడు

ఆ. వె. మనను రాట్నమూన మర్యాదకేభంగి
మనుచు దలచు దుష్టజనుఁ డొకండు
ఖద్దరనిన నెఱుఁగఁగాలేక వ్యామోహ
వార్ధి మునిఁగె భరతవర్ష మిప్పు డు.

[లోభగుప్తుఁడు ప్రవేశించును.]

లోభ—అదృష్టగుప్తా! నీవు సుఖముగ నిచ్చటనే పొద్దులు పుచ్చుచుంటివా? చతురా! నీవింక నాపాడు రాట్నమును విడువలేదా?

అదృ—హరిహరి! సోదరా! పరమపవిత్రమై భరత రాజ్యాభ్యుదయహేతువైన రాట్నమును దూషించుచున్నావేమి?

లోభ—నీకంటికి పరమపవిత్రమైనది నాకంటికి నేడు పరమవిద్రోహకారణమై తోఁచుచున్నది. నేటి మనయధికారుల యుద్దేశము నెఱుఁగవా!

గీ. తివిరి రాట్నంబునను నూలు దీయువారు
గట్టిఖద్దరువస్త్రము లట్టువారు

పూని సర్కారునౌకరీ ల్గొనువారు
నేఁడు రాజవిద్రోహులై నెగడువారు.

రావుబహద్దరుబిరుదు వహించి సర్కారువారి ప్రాపకముఁ గల్గి యున్న
వాఁడుండనే యిట్టి రాజద్రోహమున కేమిచ్చెదవా?

అదృ—సోదరా! ఇంత యన్యాయముండునా?

సీ. మన పాలకుల నవమానింపఁగా నేఁడు
రాట్టంబు క్రొత్తగాఁ బుట్టినదియె?
ఖద్దరువస్త్రము ల్గట్టిన మన పూర్వు
లందఱు విద్రోహులైనవారె?
నౌకరీల్సేయక నాగలి చేఁబూను
వారెల్ల ద్రోహులౌ వారగుదురె?
అదిగాక నసహావాదార్భాట మొనరించు
నెల్ల రుద్యమతత్త్వ మెఱుఁగువారె?
ప్రభువులయిన యట్టి సర్కారు వారికన్న,
నెక్కుడుగ మన మేద్రోహ మొఱఁగనట్టి
వారి విద్రోహులంచును బలుకఁదగునె?
వారొసంగిన బిరుదుల కారణమున.

లోభ—ఛీ! నీ దుర్వాదమును మానకున్నావు! సర్కారువారి ప్రాపక
మున్నచో నాన కనేకలాభములు గలవు!—కంట్రాక్టులు బియ్య
ము సందర్భమునను, కిరసనాయిలు లస్మాకమునందును నాకు
రావుబహద్దరుబిరుదు వచ్చినది వారి యనుగ్రహమున నేకదా!

అదృ—సోదరా! కోపగింపకుము; ఆ బిరుదులవలన మీ స్వాతంత్ర్య
శక్తి చచ్చె—కేవలము మీరు దాసులైతిరి గాని యంతకన్న
నధిక మేమైనఁ గల్గినదా? ఇట్టి యస్వాతంత్ర్యపుబిరుదులవలన
నేమిలాభము.

లోభ—అదృష్టగుప్తా! నీవింత యవివేకి వగుదువని నే నెన్నఁ డెఱుఁగ నైతిని. నీవు చదివినచదువంతయు నేల, తగులఁబెట్టనా? ఉద్యోగముచేసి ధనము గణింపని నూరావిద్యావివేక మేల? బిరుదులవలన లాభము లేదంటివి ఇదిగో వినుము.

సీ. పలువురిలోఁ రావుబహదూరుగా రన్న
యెనలేనికీర్తి గణింపవచ్చు
మొగమోటమున వోట్లను గణించి, కౌన్సిలు
నందు మెంబరుపద మందవచ్చు
సర్కారువారితో సమముగా నున్నత
స్థితి నాసనము లధిష్ఠింపవచ్చు
ప్రాపకంబునఁ జేసి ప్రతివాదిపై సుల
భంబుగా డిక్రీలు బడయవచ్చు
ఇతరులతో విరోధ మేహానిఁగూర్చునో
యనుచు సాటివార లదరుచుండ
నొక్క బిరుదుగల్గి యున్నమాత్రంబున
నమితమైనలాభ మందవచ్చు.

అదృ—సోదరా! పాపము శమించుఁగాక!—నీవ్యామోహదశకుఁ బరిణామకాలము వచ్చినప్పుడే నీ విందలిఫలితంబు నెఱుంగుదువు గాక!—

లోభ—నీమొండివాదము గట్టిపెట్టుము. నీకొఱకై యుద్యోగము నొకటి విచారించితిని. శ్రేయస్కాముఁడ వైతివేని, నామాట విని, సర్కారుద్యోగము గావించి సత్కీర్తినందుము.

అదృ—అన్నా! నన్ను నీ వేమన్నను సరియే; కాని నే నుద్యోగము మాత్ర మొనరింపను.

గీ. రత్నగర్భ దరిద్రవారాసి మునుఁగ
పరులపాదంబులను గొల్చి బానిసలయి
భారతీయులు సల్పిన పాతకంబు
భరతమాతను దాస్యంబుపా లొనర్చె.

ఇంక నెంతకాలము కన్నులు మూసికొని దాస్యమహాంబుధి మునిఁగి యుఁగవాల్ల నుండవలయు ?

లోభ — లేసిపోని శ్రీరంగనీతులం బల్కుచు నీవంటి తెలివిమాలినవా రుద్యోగంబులను మాని నిరర్థక జీవనంబులను సల్పిన దేశంబు నకు దరిద్రముగాదా !

అదృ — సోదరా! హిందువులు కొందఱు సర్కారువారి యుద్యోగము లను మానినందువలన నా దేశము దరిద్రంబు పాలైనది !— ఇట్లు విపరీతముగఁ బలుక నేల ?

సీ. ఖద్దరువస్త్రము లట్టులే మాని మాన్
ఛేష్టరుగడ్డ కాశించినాము
ఘనమైన చెకుముకియును గృహాగ్నియు మాని
యగ్గిపెట్టె జపాను నడిగినాము
నవధాన్యములు పండునవని నుపేక్షించి
దాస్యంబుసేయ సిద్ధపడినాము
అభిమానములు మాని యాత్మగౌరవమెల్ల
నధమంబు బిరుదుల కమ్మినాము
చేతితో నెల్లవస్తువుల్ జేసికొనక
భ్రాంతి నడ్డమైనవి దేశవస్తువులను
కొని మనధనంబు వెచ్చించి కొల్లకొలఁది
తీరని దరిద్రమును కోరి తెచ్చినాము

లోభ—నీయుపన్యాసములను నేను లక్ష్యముచేయను; నిరుద్యోగివై యింటఁ గూర్చుండి, ముప్పూటలును మేయుచు మదమెక్కుచుంటివి కాఁబోలును. నీ వుద్యోగముచేయువేని నీ కొక్కకబళమన్నము వేయువాఁడను గాను అదిగాక, దేశమునందంతట దొంగతనములు విశేషముగ జరుగుచున్నవి వాని నసహాయవాదులు గావించుచున్నవారని ప్రతీతిగ నున్నది. నీవిట్టి ప్రవర్తనము గలవాఁడవేని, నీకు కారాగృహప్రాప్తి తప్పదు. నీ కొక్కవారముదినములు గడు విచ్చితిని. ఈలోన నేదియో యొకటి స్థిరపఱచుకొని చెప్పుము........చతురా! నీ వీ యభాగ్యుని బోధలందుఁ జిక్కి రాట్నమును విడువకున్నావు; రాట్నమును విడువకుంటివా నీ మర్యాదయును దక్కదు. జాగ్రత్త. (నిష్క్రమించును.)

అద్వ—చతురా! ఏంటివి యీమూర్ఖపు మాటలు!

చతు—కటకటా! ఎచ్చటనో దొంగతనములు జరుగుచున్నవఁట! వాని నసహాయవాదులు చేయుచున్నారని యనుమాన మఁట! ఎంత పాపము!

అద్వ—ఈశంకముల దీర్చుకొనుటకైన నాచార్యులకొఱకు ప్రయత్నింపవలసినదే! కాని యీనాటి యసహాయవాదులకు శాంతి తత్త్వము బోధపడకుండు టెంతయు నుద్యమమున కవరోధకారణముగ నున్నది చూఁడు—

గీ. ధృతి నుపన్యాసపీఠంబు లెక్కవచ్చు
నింపు దీపింపఁగ నుపన్యసింపవచ్చు
తిన్నగా రాట్నమున నూలు నేయవచ్చు
గట్టిఖద్దరువస్త్రము గట్టవచ్చు
దండియుద్యోగ మాసింపకుండవచ్చు

తగిన యాత్మగౌరవమును దాల్పవచ్చు
విశ్వభారతి సేవ గావింపవచ్చు
పూని పరదేశవస్తువుల్ మానవచ్చు
కాని, భీషణవిలయ సంక్షోభమందు
అగ్నివర్షముల్ గురిసెడు సదనమందు
చటులగతి ఫిరంగులు పేలు సమయమందు
వివిధదండాహతులు గల్గు వేళయందు
విమలసత్యాగ్రహవ్రతావేశమునను
శాంతమును దాల్పఁగల్గిన సత్పురుషులు
కొలఁదిగా భూతలంబున వెలయుచుండ
గల్గుహైందవులును శాంతి నందునాఁడె
సకలభారతీయస్వరాజ్యంబు గలుగు.

చతు— మీయుద్యమము హృద్యముగ నున్నది. కాని, మీయన్న గారు మిమ్ము గృహత్యాగులం జేసినచో మీ రమితకష్టముల ననుభవింతురేమో కదా!

అద్రు— వెఱ్ఱి నాన్నా! ఇందులకా విచారము!

సీ. బండఁగోవల నున్న మండూకములకు నే
యఖిలేశమూర్తి యాహార మిచ్చె
అంతరాళంబుల నల్లాడుపులుగులు
తినుట కేపరమాత్మ తిండి నిచ్చె
కాననంబున వృద్ధి గాంచి మిన్నందు వృ
క్షంబుల కెవఁడు నీరంబు లిచ్చె
జనియించినంతనే జననిపాలిండ్లలో
శిశువుల కెవ్వాఁడు క్షీర మిచ్చె

సృష్టిలోకనాథుఁ డవ్యయుఁ డప్రమే
యుండు జీవనాయకుండై నన్ను
జనన మందఁ జేసి మనుమార్గమును జూప
కేటుల సంహారించు నిందువదన.

కావున నింక మన కావిచార మక్కఱలేదు. మన మింక పోవుదము
రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.

ఆలీ బాబా

అను

అదృష్ట విజయము

ద్వితీయాంకము

లోభగుప్తుని యిల్లు.

[ప్రవేశము:—లోభగుప్తుడు, ప్రమద]

ప్రమ—నేను నాల్గు దినములు పుట్టినింటికి వెళ్ళివచ్చునప్పటికి కొంపలో నింతయల్లరి యేమి?

(అనుబంధము 1.)

లోభ—నేను చేసినయల్లరి యేమున్నది?

ప్రమ—చతురను రాట్నము కూడదని మీరు మిగుల నార్భాటము చేయుచున్నారట కదా!

లోభ—ప్రమదా! నీవు నయితము రాట్నముపై నింత వెఱ్ఱి యేల?

ప్రమ—మీకు విరోధ మేల?

లోభ—నేటి మన ప్రభుత్వమువారి కాగ్రహము వచ్చునని నేను రాట్నమును నిరాకరింపవలసివచ్చినది

ప్రమ—మీమాటలను విన్నకొలదియు నాకు పరమాసహ్యముగ నున్నది; మీరు విందులకొఱకని బహుమానములకొఱకని వ్యయముచేయు ధనమునకు మితియున్నదా?

సీ. దొరల విందులకని, మఱియుచు వేయిరూ
ప్యముల నెంచక వెచ్చపఱచినారు
కిసిమిసిలోన విస్కీబుడ్ల కింకొక్క
వేయిరూకలు ఖర్చుపెట్టినారు
పందితోడలకని వైనుబొట్లఁకని,
మించినధనము వెచ్చించినారు
డాన్సింగుపార్టీలహడావిడులకు నొక్క
పంచి చందాల నొసంగినారు
పేరునకు రావుబహదూరుగారె కాని,
లెక్కయే లేదు వ్యయమగు రొక్కమునకు
రావుబహదూరు లగునపరాధమునకు
నిచ్చుచున్నారు ముడుపుల నిట్లు మీరు.

ఈదిక్కు— మాలినబిరుదు లేల? దానికై యింకీఖర్చు లేల? ఇది లేనివారి పనియే శ్రేయముగ నున్నదిగదా! రావుబహద్దరుగా రని రాబడిపన్ను తగ్గించరా. ఓట్లసమయము వచ్చినప్పుడు నోట్లు చెల్లకపని గడచినదా? అదిగాక, మీకీబిరుదు వచ్చినతరువాత మన కూరిలోనివా రెందఱు విరోధులైరో తెలిసికొంటిరా?

లోభ— విరోధులైన నన్నూరిలోనివా రేమిచేయఁగలరు? నేను తలంచుకొన్నచో నాకువిరోధియైన ప్రతివానిని మట్టుపెట్టించఁగలను.

ప్రియ— అట్టిపనులుచేసి ప్రజావిరోధము మఱింత బలపఱచుకొనఁ జూచుచుంటిరా? కానిండు. మీపనులతో నాకు నిమిత్తము లేదు; మీరు వ్యర్థముగ ధనవ్యయము చేయుటకుమాత్రము నేనొప్పను. ఈసారి దొరలకని దొరసానులకని యింటిలోని రాగిదమ్మిడీయయినను ఖర్చుపెట్టనిచ్చుదానను గానని తెలిసికొనుఁడు.

లోభ—సరే! నే నిట్టికర్చులు చేయునుగాని, చతురచేత రాట్టుకును మాత్రము మాన్పింపఁగలవా ?

ప్రేమ—ఒక్కనాఁటికి మాన్పింపను. ఈసన్నగడ్డల కంతెంతధన మేల వ్యయముచేయవలెను ? క్రిందటిసంవత్సరము చతుర యొడికిన నూలుతోడనే మాయందఱిబట్టలను నేయించుకొంటిమి ఏదో విధమున ధనమును కూడబెట్టవలయునని నేను ప్రయత్నించుచుండఁగా నదిమేలుతరుగదని మీరు విచారించుచున్నారా? అది గాక దిక్కులేనిదిగదా యని నేను చతురం దెచ్చి యింటఁజేర్చఁగా మీరు దానిపై దుర్బుద్ధిగలిగినదని నే నిదివఱకే గ్రహించితిని. అట్టి వెఱ్ఱివేషములు వేసినచో మీరావుబహద్దరుపెద్దతనమును నడువీధి కెక్కించెదను. తెలిసినదా ?

లోభ—ప్రేమదా ! నాకా ! దానిపై దుర్బుద్ధియా ! ఎంతమాటెంత మాట ! నాతమ్ముఁడదృష్టగుప్తుఁడుగాని దానితో సరసము లాడునది నేను గాదు.

ప్రేమ—అన్నట్లు చెప్పవచ్చినమాట మఱచితిని. మనకొంపపై గవ్వ యాదాయముగాని గడియతీరికగాని లేని మీతమ్ముఁడొకఁడు తిని తిమ్మరాజువలె తిరుగుచుండుటేమి? అతనికి త్వరలో నుద్వాసన చెప్పినచో మన కెంతో యొకర్చు తగ్గును.

లోభ—నేను నందులకే సమయమున కెదురుచూచుచున్నాను. ఉద్యోగముచేయుమని చెప్పఁగా చేయనని యేమేమో పెద్దకూతలు కూసినాఁడు ; ఒకవారముదినములలోపల నేదోయొకటి స్థిరపఱచుకొమ్మంటిని. ఉద్యోగముచేసెనా మనకు లాభమే- చేయఁడా యింటనుండి గెంటివేసెదను.

ప్రేమ—ఆపని మంచికానిండు

(నిష్క్రమించును.)

లోభ—బ్రిదికితినిరా దైవమా! ఏమిచిత్రమో భర్తనయ్యును-నాయెదుట నిదియున్నంత సేపును నాగుండెలు కొట్టుకొనుచునే యుండును. నేనే యననేల?

గీ. రాజసభలందు ప్లాటుఫారములయందుఁ
జేరి ధణాధణ లాడించువారిలోన
మూడువంతులు కొంపలో ముదిత గీచి
నట్టిగీటును దాఁటలేనట్టివారె.

ప్రమద చెప్పిన యన్నివిషయములకన్న చతురవిషయమే—నామదిని మిగుల వేధించుచున్నది. దీనిసుందరాకారముం జూచినప్పటి నుండియు నాహృదయము మదనతాపవశమై మఱుగుచున్నది. కాని చండశాసనురాలగు నాసతిని దలంచినచో నామాట యెత్తుటకే భయమగుచున్నది. ఈనడుమ నిది పుట్టినింటికిఁబోయి నప్పుడు పిలగుననుకొంటిని గాని నాకు క్లబ్బులోని పార్టీలతో డనే కాలము సరిపోయినది. ఆహా! చతురసౌందర్యము!

సీ. వెడఁదలై నిడుదలై వెలయుకన్నులలోన
చాంచల్యమునుఁ జూపు మించుబోఁడి
నవమోహనంబుగ నవ్వినఁ జెక్కిళ్ళ
చిఱుతగుంటలుగల వరకపోల
అంటిన పసివాడు నను విభ్రమము గొల్పు
నవనవాంగకముల చివురుబోఁడి
మునులనేనియును సమ్మోహసాగరమున
ముంచునందముగల్గు నంచయాన
పొడవుగాక మిగుల పొట్టియునుంగాక
తగినరూపు గల్గు సొగసులాడి

దీనిమీఱుదాని దీనియానగుదాని
నింతవఱకుఁ గాన నింతులందు.

దీనిని వశముగావించుకొని యానందించు భాగ్య మెట్లుగల్గునో నాకేమియుఁ బాలుపోకుండనున్నది. అదృష్టగుప్తునిపై దీని కించుకయును రాగ మున్నట్లున్నది. కాని యింతటితో వాఁడే నాగృహము నుండి విరుగడయై పోవనున్నాఁడు గదా! ఇంక నా కావిచార మేల? ....జాము రాత్రియైనట్లున్నది. క్లబ్బునకుఁ బోయి రెండు పెగ్గులవిస్కీ గొంతుదిగజార్చితినా యిందుల కేదేనియాలోచనము తోఁపఁగలదు. ఈదినములలోన క్లబ్బులోన విస్కీత్రాగుట ఘనకార్యములలో నొక్కటియైపోయినది.

సీ. పలువురు గొప్పవారలతోడ స్నేహంబు
గలిగింపఁగా సహకారి యగుచు
దొరలతోనైనను వెలువక షేక్హాండు
చేయింపసాధనోపాయ మగుచు
నెట్టిచింతలనైన నిట్టె మాయంబొన
ర్పఁగదగునౌషధప్రాయ మగుచు
మదిన ధైర్యంబును మాయించి నిర్భర
ధైర్యంబొసఁగ వరదాన మగుచు
భాసురానందదివ్యవారాసిఁ దేల్చు
స్నేహితునివంటి దైనవిస్కీరసంబు
నింతచవిఁజూడఁ గ్లబ్బున కేగకున్న
వాఁడు నవనాగరికుఁడు గాలేఁడు వాఁడు.

(నిష్క్రమించును)

ద్వితీయ రంగము.

[కరటకుఁడు విస్కీబుడ్డితో ప్రవేశించును.]

కర— పాట.

హాయిహాయీ మహానందసందాయీ।
బహుమాయా మయముగద సారాయీ॥ హాయి॥
లోకంబుమరపించి। శోకంబుమాయించి।
ధైర్యంబు దెప్పించుగా।
హాయ్‌హాయ్ - శౌర్యంబునిప్పించుగా
గాలిలోన। స్వర్గమంత। గానుపింపజేయుగా।
మేలౌబ్రహ్మజ్ఞాన మిప్పించుగా॥ హాయి॥

పార్శీవోడి షాపుకెళ్ళి యెనిమిదిరూపాయలిచ్చి విస్కీబుడ్డి రహస్యంగా తెచ్చి నాకిమ్మని బాబుగారు లోభగుప్తుఁడుగారు చెప్పినారు. ఇది పెద్దమ్మగారి కంటబడకూడదట! నామ్మట్టుకునాకు— దీన్నిచూడగనే కళ్ళుచూసుకొంపోయి నోరూట లూరుచున్నది. మెల్లగా మూతవిప్పి సగం తాగేసి కాళీలో నీళ్ళు భరాయిస్తే కనుక్కునే వాళ్లెవళ్లు? బాబుగారికి సిషా చెయ్యకుంటే యిం కొకబుడ్డి తెప్పిస్తాను! లెక్కేమిటి? విర్భాగ్యపు ముండకొడుకు మాదమేనకుఁ డెక్కడికో. చస్తాను- సముద్రాని క్కసపడఁడు- తాగుబోతుకు త్రోడు లేకుంటే కష్టం—ముండలముఠాకోరుకు తోడుంటేకష్టం-(బుడ్డి మూతివిప్పుచు) ఈమూలగదిలో కెవ్వ రూ రారు. నాయిష్టమే యిష్టం- నేనూ చూస్తూవుంటానుగదా గొప్పోరు గొప్పోరనటమే కాని గొప్పోరేంతాగ్గలరు? నాజూకుగా అరగ్లాసుతాగేటప్పటికీ పరలోకం కళ్ళజూచి కళ్లుతేలేస్తారు అయినారమ్ముసారాయి ముందర విసికీ బ్రాందీ-నిషాలేని చెత్త సగుకు—నోటికి గాటేవుండదు. ఇటువంటి సరుకు—రెండు

మూడుడ్రాము లయితే ఆపోదు. బుడ్డిబుడ్డి పూర్తిగా తాగే స్తే ఏదో కొంచెం—దిమదిమ లాడుతుంది. గొప్పోరిందులో సోడాలు లిమినేడ్లుకూడా కలుపుతారు—చప్పగా గాటుచచ్చి పోవడానికి—తాగడమంటే వాళ్ళకేం తెలుసును. (బుడ్డిత్రాం ద్రావి) మొత్తానికి రమ్మకంటే కొంచెమసహ్యం తక్కువ— అసహ్యాంతక్కువే-అసలుపనీ తక్కువే- తాగేవోళ్ళంతాయి నండిబాబూ! ఎనిమిది రూపాయిలుబెట్టి- యిసికితాగటంకంటే యెనిమిదణాలుబెట్టి- కమ్మగా రమ్మసారా తాగటం తెలివైన పని. ఇప్పుడు చాలామంది గొప్పగొప్పో రాపనేచేస్తున్నారు; తాగేటప్పుడు కొంచెం కళ్ళుమూసుకుంటే రమ్మసారా దీనమ్మమొగుడు పనిచేస్తుంది- ఇప్పటికి పిలకట్టుకుందిరాబాబూ- పట్టుదప్పకుండ మరికొంచెమిప్పుడే బిగిస్తాను. (మరికొంత తాగి) అసహ్యమంతా మొదటిసారే-కాని, నిషాచేశా కొంతతాగినా పానకమే- ఇంత తాగానుగన కీమాత్రం పనిచేసింది. (బుడ్డి చూచి) చాలాంతాగేశాను బాబుగా రేమంటారో! ఏమం టారు? బుడ్డితెస్తూంటే చేయిజారి పగిలిపోయిందంటాను. (తలవిసరుట సూచించి) రెండోసారి తాగిందంగుకుంది. ఇప్పుడు చూడరా నాసామిరంగా నాతమాషా-ఇప్పుడు హరిహరాదు లొచ్చినా నన్నాపలేరన్నమాట- దమనకుడుగాడుంటే పాప మింకొంచెం తాగేసునుగదా! దురదృష్టపు గాడిదెకొడుకు.

పాట

సారాయిదాగితే స్వర్గమ్మురా । యేవి ।
కారమ్ములేకుండతాగండిరా॥ సారా॥
కిందేడులోకాలు । మీదేడులోకాలు ।
గాజుసీసా చిన్న కంతాన జూడరా॥ సారా॥

ఈతకల్లంటేను పాతదైవమురా ।
తాటికల్లంటేను తల్లిగాదంట్రా ॥
రెండుపూటలు కల్లు వొకపూట సారాయి।
దండిగా తాగేసి । తొందవాలాడరా॥ సారా॥

[ప్రమద ప్రవేశము.]

ప్రమ—ఈమూల నెవ్వఁడో వెఱ్ఱికేకలు వేయుచున్నాఁడు. (దగ్గఱకు వచ్చి) ఏమియిది. కరటకుఁడు-అబ్బ-ఏమి యీదుర్గంధము-సందేహ మెందులకు? తెగత్రాగుచున్నాఁడు; వీని కీయింగ్లీషు సారాయి మెక్కడిదో. వీఁ డిప్పు డీప్రపంచమున లేఁడు. ఈ సమయమందే వీనినోట కొంత పేల్పింపవలెను. కరటకా! — కరటకా !—

కర—(కన్నులు మూసికొని తూఁగుచు) ఎవఁడురా అది ? దమనకా !

ప్రమ—(స్వ) వీఁడు నన్ను దమనకునిగ భావించినాఁడు. నేను నటులే నటించెదను. (ప్రకాశముగా) ఓరి ! కరటకా ! నేను లేకుండ త్రాగుచున్నావా !

కర—హేం హేం హేం హేం ఎర్రిముండకొడకా ! నీకు లేకుండ తాగుతు నటరా! నిన్ను లేనని బొంగ్గొట్టుకుని సస్తూంటే నిష్టూర మేస్తున్నావా! దొంగు తాగే యిసికీ- కొంచెం రుచిచూడు-

ప్రమ—కరటకా! ఖాబుగారింకా జీతమైన నివ్వలేదే? నీ కీ విస్కీ యెక్కడిది ?

కర—(తూఁగుచు) ఎనిమిది రూపాయి లిచ్చి సొంతానికి నాచేత తెప్పించారోయి యెదవనాగన్న-

ప్రమ—కరటకా ! ఖాబుగారు విస్కీ త్రాగెదరఁటరా !

కర—(తూఁగుచు) అబ్బో! విచిత్రాలు నేర్చుకున్నావు లేరా! నువ్వో

న్నిసార్లు పెమిదెబ్బ్మగారి కొరకతేమండ తెచ్చియిచ్చావు గామరా ?

ప్రమ—అవునవును. నేనూరకే యంటిని; కాని యప్పుడు ప్రత్యేకము గా బాబుగారీవేళ నేల తెప్పించిరి?

కర—(తూగుచు) ఇదిగో! మనలోమాట రహస్యంసుమా! ఈరాత్రి అంతాపండుకొన్న తరువాత, చతురతోటి మాట్లాడి దాన్ని లోబరుచుకుంటాడట! రవంతధైర్యంకోసం యిస్కీ తెప్పించాడు.

ప్రమ—చతుర సమ్మతించినదా?

కర—ఏమో! నన్నువాగించకురా! మనస్సు తిన్నగా లేదు. బుడ్డిలో నింకేమయిన మిగిలినదా?

ప్రమ—ఆ! ఇదిగో! (ఇచ్చును)

కర—(త్రాగి) నాకు నిదరొస్తుంది. లేపకురా. (పరుండును.)

ప్రమ—(తనలో రోషముతో) ఏమి! చావు తుదకు లావుదుఃఖమని నట్లింతకాలమున కీమునకు చతురపై భ్రాంతికలిగినదా! ఈప్రమద గుడ్డిదనుకొనెనా? నానోరునొక్కి యొకమూలఁ బడవైచి స్వతంత్రతముగ చతురతో నేకచ్ఛత్రాధిపత్య మొనరింపఁ దలంచెనా! ఈసౌభాగ్యమునకు త్రాగుడొకటి యభ్యాసమైన దా! నే ననుమానించుచునే యుంటిని. కాని మిన్నాతనిసంగతి కనుగొందును.

(అనుబంధము 2)

(నిష్క్రమించును.)

తృతీయరంగము.

లోభగుప్తుని మందిరము.

[చతుర రాట్నము త్రిప్పుచుఁ గూర్చుండియుండును.]

(అనుబంధము 3.)

చతు—(విచారముతో) అకటా! నాస్థితి క్రమక్రమముగ నపాయముగఁ బరిణమించుచున్నది. నేనేమి సేయుదును? నేఁటిసాయంకాలమున, లోభగుప్తుఁడు నాకడకువచ్చి-నాపైఁ దన కమితానురాగముగలదని-తన్ను ప్రేమింపుమని పల్కి- నిర్బంధింపఁబోయి యంతలో-ప్రమద యచ్చటికివచ్చుటచేత—నన్నువదలి చనినాఁడు. తల్లిదండ్రులు గతించినకతమున, నీప్రమద నన్ను పెంచిపెద్దదానిం జేసె ననినమాటయే కాని, నేను కేవల నిరర్థకజీవననైతిని గదా! దేశమంతయు నాందోళనమునందుండ-నిరర్థకురాలనగు నావలన దేశమున కుపకారలేశమైన లేదు గదా! ఏలనాజీవితము?

మ. చరకా ద్రిప్పుచు, దేశమాతపయి భాస్వద్గీతము ల్పాడుచున్
పరమానందమునన్ స్వరాజ్యనిధికై పాత్రింబు చేఁబూనుచున్
సరవిన్ హిందుజనప్రబోధమునకై సంచారముం జేయుచి
క్కరణిన్ భారతమాతఁ గొల్వనగుభాగ్యం బెప్డు చేకూరునో.

ఆహా! దేశసేవచేయని జన్మము జన్మమా!

సీ. ఆశాంతరము లంట దేశసంకీర్తన
నోరునొవ్వఁగఁ బాడ నేరఁ డేని
పూని చేతులు నొప్పిపుట్టెడునందాక
ప్రత్తిరాట్నపునూలు వడకఁ డేని
కాంగ్రెసుచందాలు గణియింప పాదము
లరిగెడునందాక తిరుగఁ డేని

సరసవాక్యములతో శాంతితత్త్వమును దే
శంబున నందందుఁ జాటఁడేని
ప్రేమ దేశీయవ్రత మాచరింపఁడేని
చేరి హైందవలక్ష్మిఁ బూజింపఁడేని
వాఁడు భారతమాతగర్భంబుఁ జెఱుపఁ
బుట్టినట్టి యభాగ్యుఁ డీపుడమిలోన.

(గడియారము పదునొకండుకొట్టుచున్నది.)

అబ్బ! ఆలోచనం దవిలి పొద్దే యెఱఁగనైతిని. చాల రాత్రి యైనది. ఇంక వెళ్ళి పండుకొందును. నేఁటిరాత్రి యేమిహేతువు ననోకాని యన్నదమ్ములిద్దఱును గృహమునకు రాలేదు. ప్రమద నిద్రించుచున్నది.

[అదృష్టగుప్తుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

అదృ—చతురా! నీవింకను మేల్కనియే యుంటివా! చాలరాత్రి మీఱినదికాదా!

చతు—మీకుగాని రాత్రి నాకైనదా!

అదృ—నేనిఁక నేఁటితో గృహత్యాగినై పోవలసినవాఁడనేకదా! నాకు దివారాత్రివిభాగముతోఁగాని సుఖముతోఁగాని యేమిపని యున్నది?

చతు—ఆర్యా! పిత్రార్జితమగు నైశ్వర్యముగల సమిష్టికుటుంబము గదా మీది; మిమ్మింటినుండి పొమ్మను టాతనికి ధర్మమేనా?

అదృ—ఈదినములలో సామంతమే ధర్మము.

చతు—లోకులు మీసోదరుని దూషింపరా?

అదృ—లోకులకు వెఱచువాఁడైనచో నిట్లు ప్రవర్తించునా? ఇప్పుడేమి చేయుచున్నాఁడో యెఱుఁగుదువా?

చతు—ఏమిచేయుచున్నాఁడు?

అద్రు—రైలుస్టేషనునందలి రిఫ్రెష్మెంటురూములో తనశరీరమును తా నెఱుంగకుండ నున్నాఁడు.

చతు—కటకటా! ఈ మధుపానభూత మాతని నెట్లావహించినదో కదా! త్రాగుబోతు లెంతబుద్ధితక్కువవారు!

సీ. వరనిర్మలాంబుసేవనముననే కదా
మాతంగతతి బలోపేత మయ్యె
జలపానమునఁ గదా శాంతస్వరూపగో
మాత సుక్షీరప్రదాత యయ్యె
తుహినపావనవారిదోహదంబునఁ గాదె
క్షితిరుహంబులు ఫలాన్వితము లయ్యె
నీరు ద్రావుటఁ గాదె నింగి వ్రేలుచు మేఘుఁ
డింపుగా నవని వర్షింప నయ్యె
సఖిఁ జీవనముల కాధార మై నీర
మమరుచుండ జనము లాశతోడ
గౌరవంబు ధనము నారోగ్యము హరించు
మధువు ద్రావుచుండ్రు రధము లగుచు.

అద్రు—చతురా! ఎన్నిప్రయత్నములుచేసినను మనదేశ మీమధుపానభూతమును వదల్చుకొనలేదనియే తోఁచుచున్నది.

చతు—సరిగాని—మీరీగృహమును వదలినపిదప నెందుఁబోవుదురు?

అద్రు—నాజీవనమునకా విచారము!

గీ. దేశమంతయు మద్యశాధీన మగుచు
భూరికల్లోలవారిధి మునిఁగినపుడు
భారతీయునికర్తవ్యభార మేది
దాని నొదల సంప్రీతిఁ దాల్చువాఁడ.

చతు—అట్లైన నా దొక్క కోరిక యున్నది. మీ రాలకింపవలయును.

అదృ—అది యేమి?

చతు—ఈకష్టగృహంబునుండి వెలువడి, యానందముతోడ దేశారాధనము గావింపవలయునని యున్నది.

అదృ—ఆడుదానవు నీ వేమిచేయుదువు?

చతు—ఆ! అదేమిమాట! ఆడువారలు మనదేశమం దెందఱు దేశసేవ చేయుటలేదు.

సీ. భారతమాతృసేవాధీన గాదె యా
పావని కిస్తూరిబాయిగాంధి
రమణులకెల్ల మార్గప్రదర్శక గాదె
నిర్మలాఖ్య సరోజినీమతల్లి
సకలంబు దేశసేవకు రోసె వరభక్తి
పూర్ణ యౌ మనయన్నపూర్ణమాంబ
కులవృత్తి మాని నిష్కలుష సేవావ్రతం
బును బూనె యామినీపూర్ణతిలక
యెందఱెందఱో మనదేశమందు నిప్పు
డబలలే కార్యరంగమం దవతరించు
చున్నవారలు గాన నా యోపినంత
సేవ గావించి సార్థకజీవి నగుదు.

అదృ—నీయుద్యమము శ్లాఘాపాత్రమే కాని—ఎవరది? ఓహో! నాయన్న మధుపానవశమున తూలుచు నిట్లు వచ్చుచున్నాడు.

చతు—ఎంతఘోరము!

[లోభగుప్తుడు మధుపానము చేసి ప్రవేశించును.]

లోభ—ఓహో! అర్ధరాత్రమున మీ రిద్దఱు నిందుఁజేరి శృంగారనాటక మాడుచుంటిరా!—వినాశకాలము! ఓరీ అదృష్టగుప్తా! నీ వుద్యోగము చేయునది చేయనిది నిర్ణయించి చెప్పవలసినది

నీఁడే. వింటివా! హే హే హే హే-నీకు చతురపాదములకు సేవచేయు మహోద్యోగము లభించినది కాదా! ఇంక వే ఱుద్యోగ మేల?

[ప్రమద చాటున ప్రవేశించును.]

ప్రమ—(స్వగ) కరటకుఁడు చెప్పినదంతయు జరుగుచున్నది. కానిమ్ము. అదృష్టగుప్తు నింటనుండి వెడలఁగొట్టనీ-తరువాత నీతఁడు చతురపై చేయివైచినప్పుడు బయల్పడుదును. (చాటున దాగును.)

లోభ—ఓరీ! మాటాడవేమి? సన్నిపాతజ్వర మేమైన నావేశించినదా!

ప్రమ—(తనలో) మధుపానసన్నిపాతము నిన్నావేశించినది.

అదృ—సోదరా! ఈనిష్ఠురవాక్యములతోఁ బని యేమి? నే నుద్యోగముల కాశించువాఁడను గానని యెఱింగియు పలుమారులు ప్రశ్నింప నేల?

లోభ—అట్లయిన నీవడిగేయి గృహము నాయింటనుండి కదలవచ్చును.

అదృ—సోదరా! మధుపానమత్తతచే నోడలెఱుఁగకున్న నీకు నే నేమిచెప్పఁగలను? కాని,

క. మనతండ్రి గడించిన యీ
ఘనసంపద లెల్ల నాకుఁ గలదర్ధము నీ
వనరాకు నాకు లేదని
యనుజా! న్యాయంబు సలుపుమా దయతోడఁ.

లోభ—ఏమేమీ! ఇందు నీకు భాగముగలదా! ఇది మనతండ్రి గడించిన దనియా నీయభిప్రాయము! మనతండ్రియాస్తి యిందు చిల్లిగవ్వంత లేదు. ఉన్న దానిని నిర్వ్యాపారివై చిన్ననాటనుండియు నీవే తిని పాడుచేసితివి. ఇది నాస్వార్జితము! వెట్టియాశలు పెట్టుకొనక కదలుము.

ప్రమ—(తనలో) తాగియున్నను చక్కగాఁ జెప్పినాఁడు.

అదృ—(కన్నులు మూసి) పరమేశ్వరా! నా కీగతి దెచ్చితివా! ఈ ప్రపంచసముద్రమున నేకాకింజేసి నన్నేమిచేయఁ దలంచితివి?

లోభ—ఇంక నాలోచించుచు నిలువఁబడియుంటి వేమి? కదలెదవా లేదా?

అదృ—సోదరా! నీయుద్దేశ మిట్లున్నప్పుడు, నేనెట్లు మారుపలుకుదును? కాని ధర్మాధర్మములను బరీక్షించు పరమేశ్వరుఁడు నీ యన్యాయకృత్యములకు నీ కేమస్థితిఁ గలిగించునో యని మిగుల విచారించుచున్నాను.

లోభ—దుర్మార్గుఁడా! ఏమంటివి! నన్ను భగవంతుఁడు శిక్షించునని-నేను పాపాత్ముఁడనని యాక్షేపించుచుంటివా! కదలెదవా-గెంటనా?

అదృ—నీ కామాటయు కష్టమైనదా! కానిమ్ము పోయెదను. సోదరా! సెలవు. అసహాయుఁడను నీ సోదరుఁడను. అర్ధరాత్రమున నింటనుండి గెంటుచుంటివి! ఇందులకు నీ కేనాఁటికైన భగవంతుఁడు పశ్చాత్తాపముం గలిగించుఁగాక! నా కా పరమేశ్వరుఁడే శరణ్యము.

ఆ. సవతితల్లి యూన భవనంబు వెలువడి
నట్టి ధ్రువున కెవ్వఁ డార్తిఁ బాపె
నట్టి దేవదేవుఁ డాద్యంతశూన్యుఁడే
కాచుఁ గాక నాకు గాసి దీఱ. (నిష్క్రమించును)

చతు—(తనలో) ఆహా! ఎంత శాంతమూర్తి వెడలిపోవుచున్నాఁడు.

ప్రేమ—(తనలో) ఇప్పు డీతాగుబోతు చతురపై నత్యాచార మాచరింపఁగలఁడు. కావున నేను జాగరూకనై యుండవలెను.

లోభ—హే హే హే హే—నా కొంపనుండి శని వదలిపోయినది. చతురా! ఎన్నినాళ్ళకు నా కొంటరిగ దొరికితివి. ఇఁక నీవు

నన్ననుగ్రహింపవో. అదిగో మొగము చిట్లించుకొనుచు న్నావు! నాదగ్గఱ వాసన వచ్చుచున్నదా యేమి? ఈవాసన రాకుండ, నీకొఱకే రెండుసారులు బట్టలను గుడ్డలకంత పూసి కొంటిని. ఇంకను వాసనయేనా ?

గీ. కీచకుని ద్రౌపది దయను జూచినట్లు
సీత రావణు ధన్యాత్ముఁ జేసినట్లు
అల కిరాతుని దమయంతి యుగసినట్లు
నన్ను దయఁజూడరాదటే సన్నుతాంగి.

మొగమట్లు ముడిచినా వేమి? ఇది సారాయి త్రాగిన ప్రేలాపన మను కొనుచున్నావా? నన్ను చంపుకొని తినుచున్న మొట్టు—కొంచె మానందముకొఱకు విస్కీ—సేవించినమాట నిజమే కాని, నేను మంచి వ్యక్తిలో నున్నాను. మాగపాటేమియును లేదు.

చతు—అయ్యా! నన్నింతట నవమానించి యిట్లు చేయుట నీకుఁదగునా?

లోభ—ఏమి? ఒంటరిదానవా! నేను దండకుండఁగా నొంటరిదాన వయ్యెదవా? (దగ్గఱకుఁ బోవును.)

చతు—(తప్పుకొని) నన్ను పెంచి పితృసమానులైయున్న మీ కిమర్యాద కూడదు. (అనుబంధము. 4)

లోభ—హేహేహే—చతురా! నీకు బొత్తిగా శాస్త్రజ్ఞానము లేన ట్లున్నది అడ్డదిడ్డముగ మాటాడుచున్నావు! నేను నిన్ను పెంచి నంతన తండ్రి ననుచున్నావా ?

గీ. లేమగో! నిన్ను పెంచుట లెక్క—యేమి?
చేర్చి యనసంపదలను సృష్టించినట్టి
బ్రహ్మయే కన్నబిడ్డను భారతిని, ర
మించె ననిపల్క—వినవె యోమించుబోణి.

అంతటివాఁ డాపనిచేయుచుఁగా సామాన్యుఁడనైన నాకేమిదోషమున్నది ?

ప్రియ—(స్వగతము) పాండిత్యము క్రమముగ ముదిరి తలకెక్కు-చున్నది.

లోభ—ఏమియాలోచించుచున్నావు? సమ్మతియేకదా?

చతు—వాంఛయే లేని, నన్నేల బాధించెదరు?

లోభ—అబ్బ! ఎంతజాణతనము చూపుచుంటివి? వాంఛ గింఛ యని సంస్కృత మువయోగించుచుంటివే! అంతవాంఛయే లేనిదానవైనచో-అదృష్టగుప్తునితో నాగుసగుస లేమి? అర్ధరాత్రిమున రాద్ధాంతసిద్ధాంతము లేమి? అదృష్టగుప్తుఁడు నీ కైశ్వర్యవంతుఁడయ్యెనా! నేను దరిద్రుఁడనైతినా! వాఁ డందగాఁడయ్యెనా! నే నవాకారినైతినా? వాఁడు సరసుఁడయ్యెనా! నేను విరసుఁడనైతినా? అబ్బ! తనకు వాంఛయే లేదఁట!

ప్రియ—(కోపముతో తనలో) ఏని సరసముమండ! ఇంతకాలమునకు సరస మారంభించినాఁడు. నాకన్నుల యెదుటనే యొకతొత్తుతో సరసమా! పోయి నోటిమీఁదఁ గొట్టుదునా?

చతు—మహాశయా! దిక్కు-లేని నన్నిట్లేల దుఃఖింపఁజేసెదరు? మీదారినిపోయి పండుకొనుఁడు; ఇది చూచిన ప్రియదాదేవి యాగ్రహించును.

లోభ—(వికటముగ నవ్వి) ఏమేమీ! ప్రియదపేరు చెప్పి నన్ను బెదరించుచుంటివా? ఆ వెఱ్ఱి భ్రాంతి మానుము. అదిగాక, దిక్కు-లేనిదానవను దుఃఖమేల నీకు? ఆదుఃఖ మదృష్టగుప్తుఁ డిల్లు విడిచిపోయెనని యేమో? నే నెఱుఁగుదును లే-నాదగ్గఱ లేనిపోని బెట్టుసరులు చేసితివా నిన్నిప్పుడే బలవంతముగఁ గౌఁగలించుకొందును. (కౌఁగలింపఁబోవును.)

చతు—(పెద్దగా నాక్రందించుచు) హా! దైవమా! నన్నిప్పుడెవ్వరు రక్షింతురు!

ప్రేమ—(ప్రవేశించి నిడదీసి) ఏమీ యర్ధరాత్రమున నీ గంధ్రగో శము! మీరిద్దఱు నిచ్చట సరసములు ప్రారంభించినారా? ఆహాహా! ఎంతయందముగ నున్నది! సిగ్గులేని మొగమునకు నవ్వే సింగారమఁట! ఈ త్రాగుడు- ఈ సరసము- ఏడ్చినట్లున్నది; పూర్తిగ త్రాగుబోతులలోఁ జేరినట్లైనా, యింకేమైన సంశయ మున్నదా! చచ్చినట్లు పోయి పండుకొనక నింకను నిలువఁబడి యుంటివా! నీ రావుబహదూరుప్రయోజకము నిట్లు వెలిగిం చుచుంటివా! జ్ఞానహీనుఁడా!

గీ. మూత్రమునకన్న దుర్గంధపూరిత మయి

డాయగ నసహ్య మైనసారాయి ద్రావి

నడికిరేయిని శృంగార నాటకంబు

లాడుచుంటివ! నీబుద్ధి పాడుగాను.

లోభ—(భయముతో తడబడుచు) కాదు-కాదు-నా-నా మాటవినుఁ.

ప్రేమ—ఛీ! దుర్గంధపూర్ణమైన నీ నోరింక నాకడ విప్పకు. పోయి పండుకొనకుంటివా చూడు- నే నేమిచేసెదనో- నీతిబాహ్యుఁ డా! కులభ్రష్టుఁడా! తిరిగి ప్రత్యుత్తరము లిచ్చుచుంటివా? పొమ్మిచ్చటినుండి.

లోభ—(నిష్క్రమించును)

ప్రేమ—ఏమే నడిరేయి మేలుకొని నీవు చేయుచున్న దిదియా! దుర్మా ర్గురాలా! త్రాచుపాము నోడిలోఁ జేర్చినట్లు ని న్నింటఁజేర్చ నింతంత చరిత్రములకుఁ గారణమైతివా?

చతు—అమ్మా! నాదోష మేమియును లేదు. నేను రాట్నమును ద్రిప్పు చుండఁగా—

ప్రేమ—నా కందటిచరిత్రలును దెలియును. పద సిగదికి-నా కెదురాడ కుము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.

ఆలీబాబా

అను

అదృష్టవిజయము.

తృతీయాంకము.

ప్రథమరంగము:—రాజవీధి.

[విచారముతో నదృష్టగుప్తుఁడు ప్రవేశించును.]

(అనుబంధము. 5)

అదృ—అకటకటా! దరిద్ర మెంతివారి నైన తృణప్రాయముగఁ బరిగణింపఁ జేయును గదా! మానవులకు మరణదుఃఖమునకన్న నధికమైన దీదరిద్రదుఃఖమే.

సీ. బహుకళానిధి బృహస్పతివంటివాఁ డైన
బంధురమూర్ఖరూపము ధరించు
ధరణిలో నధికసౌందర్యవంతుం డైనఁ
గడు నవాకారి యై కానుపించు
సుజ్ఞానయుక్తుఁ డౌ ప్రజ్ఞాన్వితుం డైన
జడుఁ డౌ నశక్తుని సరణిఁ దోఁచు
ప్రథితాసమానశూరాగ్రేసరుం డైనఁ
దగనిదుర్బలుని చందము వహించు

బాంధవసమూహ మెంతేని పరిబలియున్న
క్షితిసహాయవిహీనుని గతిని దాల్చు
హీనగతు లోనగుదరిద్ర మెంతవారి
నెంత జేయును విధిరేమి నీశ్వరాజ్ఞ.

ఇప్పటికి మూఁడుదినంబులనుండి యు నాకాహారము లేదు; వస్త్రములు కడు మలినంబులై యసహ్యములుగ నున్నవి. ఎప్పుడు నొకరిని దేహి యని యర్థించినవాఁడను గాను. ఏమిచేయుదును? అన్నిటి కన్న నధికమగు నీయాఁకలిబాధ నెవ్వరికిఁ జెప్పుకొందును?

ఉ. ఆఁకలిబాధచేత సగమై; కడుజీర్ణపుచేలయుక్తశో
కాకులదేహవల్లి పరువంటఁగ రాక నసహ్యపూర్ణమై
వ్యాకులమౌ మనంబునను భస్మమొనర్చు విషాదవహ్ని భీ
మాకృతితోఁ జెలంగ నకటా! యెటు లోర్తు దరిద్రదుఃఖముల్.

పూవులమ్మినచోట కట్టెలమ్మినచందమున, నీపురమున నే నెఱింగిన వారియెదుట నీదరిద్రము ననుభవించుచు జీవించుటకన్న మరణించుటయే శ్రేయము. కావున, నీపురమును వదలి మఱియొక చోటికి బోవుదును. ఈశ్వరుఁడే సదా నాకు సంరక్షకుఁడు.

ఉ. ఓపరమేశ! యోవరద! మోహరమూర్తి! జగన్నియామకా!
నీపదముల్ నిరంతరము నమ్మి భజించిన దాసుఁడం గదా!
నాపయి నింత తామసమునం జరియింపఁగ నేటి కయ్యా! సం
తాపితభక్తలోకభయదారణ! కారణకారణా! హరీ!!

(అనుబంధము 6.)

[రామలాలు ప్రవేశించును.]

రామ—నాయనా! అదృష్టగుప్తా! నన్నెఱుంగుదువా! నేను రామలాలను పేరుగల మాలవాఁడను. నీతండ్రికి ప్రాణమిత్రుఁడను.

అదృ—అయ్యా! నవస్థాంతరమున నేను నిన్నెఱుంగనా!

రామ—నీయన్న దుర్మార్గుఁడై నీ కొనరించిన యన్యాయమును విం
టిని. ఇప్పుడే యాతనిం దులవాడునట్లు దూషించి వచ్చితిని.
నీ వాతనిపై వ్యాజ్యము వేసినచో నీకు రావలసిన సగపాలు
నీకు వచ్చునే; ఇట్లేల చేసితివి!

అదృ—ఆర్యా! నేను కోర్టుకెక్క నసువ్రతముఁ గలవాఁడ నని తమ
రెఱుఁగరా!—

రామ—అట్లయిన నిప్పుడు నీప్రయత్నమేమి?

అదృ—ఏమున్నది! ఈపురమును వదలి మఱియొకచోటి కరుగ
ప్రయత్నమున నున్నాఁడను.

రామ—అచ్చటి ప్రయత్నము?

అదృ—పరమేశ్వరునిదే భారము!

రామ—నీవట్టి నిరాధారప్రయత్నముం జేయవద్దు. ఈస్థలమును
విడువవద్దు.

అదృ—అయ్యా! ఎఱిఁగినవారి యెదుట హైన్య మనుభవించుట
కష్టము గాదా!

రామ—వెఱ్ఱివాఁడా! హైన్య మేల ననుభవింతువు? పరదేశమున
నున్నాఁడని నీ వనుకొనిన పరమేశ్వరుఁడు నీ కిచ్చటమా
త్రము లేఁడా? నామాట వినుము; నీతండ్రి నాకు ప్రాణ
మిత్రుఁడు; నే నీయూరు వచ్చిన ప్రారంభదినములలోన నా
కపరిమితసహాయములు జేసియున్నాఁడు. కావున నాతనికి
నేను ఋణగ్రస్తుఁడనై యుంటిని. ఆఋణము నిప్పుడు నీకు
తీర్చుకొందును. నేను నీ కైదువందలరూప్యముల నిచ్చెదను.
దీనిని నీవు పెట్టుబడిగ నీవద్ద నుంచుకొమ్ము. ఇప్పుడు మనదేశ
మం దంతట లబ్బీసాహెబులు తంగేడుచెక్క రేలచెక్క వర్త
కమును విరివిగా చేయుచున్నారు. వారితోడ నీకు గుత్తమాట

లాడి వ్యవహారము కట్టుదిట్టము చేసెదను. అందు నీకు విశేష
ము లాభింపఁగలదు. మా యిల్లొకటి కాళీగా నున్నది. ప్రస్తు
తము నీ వందుండవచ్చును.

అద్రు—అయ్యా! మీయుపకార భారము నాకు భరింపరానంత
యైనది నా కీర్తనము మీ రూరక యీయనక్కఱలేదు.
క్రమముగ నేను తీర్చుకొందును

రామ—నీకు సావకాశమున్నచో—తీర్పవచ్చును; లేకున్నను ని
న్నది బాధించునది గాదు.

అద్రు—ఇందువలన నా యన్నతో మీకు విరోధము కల్గునేమో కదా!

రామ—అతఁడు గాఁపుబహద్దరనియు, కౌన్సిలుమెంబరనియా నీకు
భీతి? అతఁడు నన్నేమిచేయఁగలఁడు.

అద్రు—ఏమిచేయఁగలఁడు? ఏ యిన్కంటాక్సునో యధికముచేయింపఁ
బ్రయత్నింపవచ్చును. వీరి ప్రయోజకత్వము లింతేకదా!

సీ. మీవార్డులో రోడ్లు లేవు సత్వరముగ
వేయింతునని కడు వేఁడి వేఁడి
పైపు లింటింటిలోపల మీకు వేయింతు
నంచు నాపదమాటలాడి యాడి
గుడ్డిలాంతరు లేల గొప్ప గ్యాస్ లైటుల
నెలకొల్పెద నటంచుఁ బలికి పలికి
దరఖాస్తుపై మీకు స్థలము లిప్పింపఁగాఁ
జేసెదనని నచ్చఁజెప్పి చెప్పి
జనుల నమ్మించి వోట్లను సంగ్రహించి
పదవి లభియింప వెనుకటి బ్రదుకు మఱచి
తన విరోధికి నపకారమును దలంతు
రిపుడు కౌన్సిలర్లందు ననేకమంది.

రామ—నీవల్లు తలంచుచున్నావు గాని, ఉపకారము చేయుటకు నీ రెంతసమర్థులో యపకారము చేయుటకునయిత మంతే సమర్థులు. కుర్చీలపై నిండుగాఁ గూర్చుండి ప్రతితీర్మానమునకు గంగిరెద్దువలె తమ సమ్మతిఁ దెల్పుటే పీఠచట చేయు నుద్యోగము- ఈమాటలకేమి మనము పోదము రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము:—పాపికొండలలోని యొక ప్రదేశము.

[అదృష్టగుప్తుఁడు వేసడములతో ప్రవేశము.]

అదృ—అహాహా! ఏమి యీ పాపికొండల సౌందర్యము! ఆంధ్రదేశమున కలంకారమగు ప్రదేశము గదా యిది. పుణ్యాత్ముఁడగు రామలాలు ననుగ్రహమున నేలతంగేడుచెక్కలం గొట్టించు ప్రయత్నంబునఁ గ్రమంబుగ నీపాపికొండలకు వచ్చిన కారణమున నాకు పరమపావని యగుగోదావరీనదిని దర్శించుభాగ్యమబ్బినది.

సీ. నాసికాక్షేత్రవిభాసితగోముఖం
బునుముఖమండలం బై తలిర్ప,
దుమ్ముగూడెమ్మునడిమన నానకట్టయే
కంఠాభరణ మయి కాంతిమీఱ,
ధవళేశ్వరమ్మువందలి బంధనమ్ము న
త్కటిబంధసూత్రమై తనరుచుండ,
సప్తగోదావరీసలిలప్రవాహంబు
చిరకుచ్ఛిళ్ళను చెలువుమిగులఁ,
గూర్చునాసిక భద్రాద్రి కోటిలింగ
పుణ్యదేశంబులను తీరములను గల్గి

పతిని రత్నాకరుని జేర సత్వరయమునఁ
బ్రీతి స్రవియించు గోదావరీమతల్లి.

(అనుబంధము 7)

కోయలు దూరంబున చెక్కను సిద్ధపఱచుచున్నారు. ఈవేసడంబులకోడ
వారు వచ్చునందాక నే నిందే యుండెదను.

[తెరలో నశ్వధ్వని]

అదృ—(ఆశ్చర్యముతో) ఏమిది? ఇచ్చట నశ్వహేషానినాదము వినం బడుచున్నది! ఒకరిదిగా వినంబడదు. పలుపు రశ్వంబులపై వచ్చుట కేమికారణమో- రాజభటుల యలికిడి యీప్రాంతంబులం దుండదుగదా! భయంకరం బగునీయరణ్యమున సంచరించు వీరు చోరులై యుండరుగదా! సరే! ఎందులకైన మంచిది. ఈసమీపమునందలి తింత్రిణీ వృక్షము నారోహించి జరుగఁగల చర్యలం గనిపెట్టెదను.

(చింతచెట్టుపై కెక్కును.)

[మైరాపణునితో 40 దొంగలు ప్రవేశింతురు]

(అనుబంధము 8)

మైరా—పరిజనులారా! మీరు లోకంబంతయు—విచ్చలవిడిగా దోచి తెచ్చిన యనంతధనసముదాయంబులను గుహాంతరంబునం దుంపుఁడు—జయ్ తిలో త్తమా (గుహాబ్రద్దలుకాఁగా దొంగలు ధనమును లోపల నుంచివత్తురు.)

మైరా—సెబాస్! లెంకలారా! మీ ధైర్యసాహసంబుల కమందానందంబు నందితిని. మీ రేయేపట్ల నేయేవిధంబులుగ, ధనసంగ్రహంబు గావించితిరో వివరింపుఁడు.

1 దొంగ—సామీ! నాపలుకులినండి; మనూళ్లోవున్న పెద్దమారువోడి యింటికెళ్ళి మొద్దునిద్దర పొయ్యేవాడిమీద మత్తుమందు జల్లి

సేతికందొచ్చిన రూపాయలు లచ్చలకు లచ్చలు తెచ్చేసినాను రేడా!

మైరా—సెబాస్! నీసాహసము మెచ్చదగినది; రే! రెండవదొంగా! నీసంపాదన మేమిరా?

2 దొంగ—బాబూ! నే నిలాగంటలాగంటె కన్నాలొడిసేవాణ్ణి గానండిబాబు! దొంగతనాలు కన్నాలొడవడం పిరికినాయాళ్ళ చేసేపనులండి-మత్తుమందులు-గిత్తుమందులు నాకుపుక్కెనుకు-యేశానంటే, బందిపోటుయ్యాల.

ఆ. కన్నమొనుసుకన్న గనము దోపిడిసేత
యాలికన్న సాని యమితగొప్ప
చనటకల్లుకన్న చారాయియే పెద్ద
యిచపదాభిరామ యిచనకర్రి.

అన్నాడండి మాతాతగారు.

1 దొంగ--ఏడిచినారులేరా-నువ్వు-మీతాతాను-ఏటిరాబందిపోటులో నున్నాడి పసందు; మొద్దునాగుండీ మీదబడి పొడుత్తావు యద వనాయాలా! ఆడు నీకన్న మొద్దైతే పీకుగెపోవంటారి.

2 దొంగ—పోడంటారి మరి నీయంటి యదవన్న రెదవ—

మైరా—ఓరీ! మీ కీయనవసరవాగ్వివాద మేల? రెండవదొంగా! నీ బందిపోటేమో చెప్పుము.

2 దొంగ—బాబూ! ఏటిసెప్పను? పెద్దమొకం బాటకాడ పెనుమట్టి కొటారికొమ్మెక్కి సూతునుగండా-నాసామిరంగా-నాసామిరంగా-దూరాన గనపడ్డదండి పెద్దిసెట్టి పెద్దగుఱ్ఱం--ఆటానూ ఆజీనూ-చూసేటప్పటికి మారాజా! యీడికాడేమన్న లేకపోతాదా అని దురిబినేసి సావుకాగుసి సెట్టుకిందికిరానిచ్చి-గుబాలునను కొమ్మకొమ్మ-జలజల జలనాడించి దుబుక్కన పెద్దసెట్టిమీద

మూకి పీకెట్టుకొని, నలిమేసి-కిందబడేసి-తీసుకు రెండువక్క-లనున్న రూపాయలసంచులు దోచుకొని నొకటేపరు గొకటే పరుగు బాబూ—

మైరా—ధళిధళీ! చోరుడా! నీపరాక్రమము ప్రశంసనీయము. రే! మూడవదొంగా! నీవృత్తాంత మేమి?

3 దొంగ—బాబూ! సెవొగ్గిను-యిన్నవించుకుంటాను. రాసోరింటో రాతిరి పెళ్ళి బాబూ-నీనుగొప్పోరిబట్ట లేసుకొని-నాటకంలో మీసాలుబెట్టుకొని పెళ్ళోరింటికి సుట్టాన్నని పేరెట్టుకొని ఎళ్ళాను బాబూ! పెళ్ళికూతురు మేనమామ ననన్నాను బాబూ! ఇంట్లో మల్లెపూవంటి పక్కేశారు సామీ—సాదేం పెళ్ళికూతు ర్నగలన్నీ సంచుగాలో పెట్టేశారు బాబు—అద్దరాతి రద్దరాతిరే సంచుగానంచుగా లేపదీశాను బాబూ!

మైరా—నీశక్తికి సంతసము మెచ్చినాము నాల్గవదొంగా! నీప్రతాప మేమి?

4 దొంగ—బాబూ! మేమైదుగురమెల్లి భాగోతం గట్టామండి-ఊళ్ళో వాళ్ళంతా భాగోతంలోనున్నాటే యిళ్ళన్నీ వూడిచేసుకొచ్చామండి

మైరా—సరి-మీరందరు తగినవారే-మీమీ పరాక్రమములద్భుతములుగా నున్నవి. ఇంక వినవలసిన పని లేదు. మిత్రులారా! మీరిల్లే దినదినము నేమఱక-నప్రమత్తులై-దేశదేశంబులందిరిగి-యపారమైన ధనము నార్జింపవలెను. మీరించుకైన నశ్రద్ధవహింపరాదు; దురాత్ములగు రాజభటులు మీవెనుక నున్నను లేకున్నను సదా యున్నటులే తలంచి-యెప్పటికప్పుడు-శత్రువులకు దొరకకుండ పారిపోవుటకుం దగిన స్థితిలో నుండవలెను. ఎన్నడును మీపై నితరుల కనుమానము గల్గించకొనకుడు. మీరు

శత్రువులకు పట్టుపడుట కనుపడు నప్పుచిహ్నములను వేనిని గాని వదలవలదు.

సీ. మూర్ఖుల క్షణములో మోసగింపఁగఁజాలు
బైరాగివేషము ల్బడయవలయు
గుడ్డివారలలీల కుంటివారలలీలఁ
దిరిగి రహస్యముల్ దెలియవలయు
పగటివేషములందు భాగవతములందుఁ
గూడి లోకులను లోఁగొనఁగవలయు
తీరైన దర్వేషు ఫకీరువేషములతో
దొరలయింటిపురంబుఁ జొరఁగవలయు
మెలఁగి పురపాలకులతోడఁ జెలిమిచేసి
వారియుక్తికిఁ బ్రతియుక్తిఁ బన్నవలయు
దొంగలు టలు కన్నుల దుమ్ముఁగొట్టి
ప్రజలధనమును తస్కరింపఁగవలయు.

అందఱు—చిత్తము- చిత్తము- స్వామీ- చిత్తము.

మైరా—సరే! ఇంక మనము మనపనులపైఁ బోదము రండు.

(అనబాధము 8)

(అందఱు నిష్క్రమింతురు)

[అదృష్టగుప్తుఁడు చెట్టుపైనుండి దిగివచ్చి]

అదృ—(అటునిటుఁజూచి) భయము లేదు—చోరు లతిదూర మరిగిరి అబ్బబ్బ! చెట్టుపై నున్నంతసేపును నేదొంగకన్నునాపైఁ బడునో యెవ్వఁడు తనకృపాణమున నన్ను కఱక్కున నరకివేయునో యని ప్రాణములు బిగఁబట్టుకొని యుంటినిగదా! ఈచోరులందఱు నెంతెంతధనమును తస్కరించి, యీగుహాతలమున భద్రపఱచు చున్నారు. ఈకవాటమును మానవులు తెఱచుటకు దుస్సాధ్య

మైనపని. ఇది భూతసంబంధ మగుగుహ కాని సామాన్య మైనదిగాదు. ఔరా! ఎంతచిత్రము!

సీ. అల నరిందముబాబు నగచాట్లఁ బెట్టిన
చోరు పూలాస్పెహబుపేరు వింటి!
నారీపిశాచియై నరహంత యగుజూలి
లియ యనునామ మాలించినాఁడ!
చిత్రంబుగా నోట్లు సృష్టించినట్టి కా
లూరాయ యనువాని పేరు వింటి!
ఫ్రాంసుదేశపు ఘోరహింసాస్వరూపుఁడౌ
మైకేయ రనువాని మాట వింటి!
బహుచతురులైన రేచుక్క పగటిచుక్క
లనెడువారల చరితంబు వినినవాఁడఁ
గాని, యింతటిచోరశిఖామణిని, గ
నఁగ విననగ లేదు; మఱి నబ్బ యగును యితఁడు.

దేశంబునం దెల్లయెడల దొంగతనములు జరుగుచున్నవనియు నసహాయులకు గారణమనియు దుర్వార్తలు ప్రబలిన దీచోరులమూలముననే యని తోఁచుచున్నది. ఆచోరుఁడు "జయ్ తిలోత్తమా" యనిపలుకుటచేతగదా యీకవాటము బ్రద్దలయ్యె — నేను నటులే పలికిచూచెదఁగాక! జయ్ తిలోత్తమా!

(గుహాబ్రద్దలయి ధనము కనఁబడును)

(అనుబంధము 9)

ఆహా! నాకన్నులకు భ్రమకలిగెనా? నేను స్వప్నావస్థయం దుంటినా? జాగ్రదవస్థయం దుంటినా! ఏమియుం దోఁచుటలేదు.

గీ. రాజితము లైన నవరత్న రాసులివ్వి,
యరయ బహుళార్బుదములు రూప్యంబు లివ్వి,
రజత హేమ భూషణసహస్రంబు లివ్వి,
ధనదునవనిధు లమరె నీతావునందె.

ఈధనమంతయుం గంటుపార్జనముగదా! ఇట్టిపరదేశంబుల నిలచుటయుం బాపమని పెద్దలు చెప్పుదురు. ఈధనము నిందే వదలి చనియెదనా! కాదు- కాదు- ఈచోరులమూలమున, సజ్జనుల కనేకుల కిప్పుడు దుష్కీర్తి రానున్నది. కావున నీధనముం గొనిపోయి పుణ్యమార్గమున వ్యయమగు నట్లొనరించి యీచోరుల గుట్టు బట్టబయలు గావించి మట్టుబెట్టవలయును. చెక్క మోసికొని పోవు మాం వేసడంబులు గలవుగదా! వానిపై నెరు తెలియఁగకుండ నడుగున నీసంచులు వైచి పైన చెక్కతోఁగప్పి గృహంబుఁ జేర్చెదఁ గాక.

(ధనమును సంగ్రహించుచుండ
తెర వ్రాలును.)

ఇది తృతీయాంకము.

ఆలీబాబా

అను

అదృష్టవిజయము.

చతుర్థాంకము.

ప్రథమరంగము.

లోభగుప్తు మందిరము.

[ప్రమద, లోభగుప్తుడు ప్రవేశింతురు.]

ప్రమ—నే నెంతబోధించినను త్రాగుట మానరు గదా!

లోభ—అబ్బబ్బ! మరల నారంభించితివా!

ప్రమ—గుప్తున కిల్లంతయు దుర్గంధముతో నిండిపోవుచుండఁగా నెట్లారంభింపకుందును. త్రాగు డారంభమైనతరువాత పలువురిలోన మీకు రవంత గౌరవమైన నున్న దేమో కనిపెట్టితిరా?

సీ. ప్రేమతోఁ బెద్ద లార్జించినద్రవ్య మ
ర్థాంశమైనను గానరాదు నేఁడు
ప్రియవస్తువులచేతఁ బెంచిన కట్టి దే
హంపుచందము సన్ననయ్యె నేఁడు
సాటివారలలోన సరిసమానంబుగఁ
దల యెత్తుధైర్యంబు దరలె నేఁడు

మంచిచెడ్డల విమర్శించంగఁ దగుబుద్ధి
సామర్థ్య మంతయు సమసె నేఁడు
త్రాగుటకు ధనమంతయుఁ దగులఁబెట్టి
బయట నింటను పరిహాసపాత్రు లగుచు
మిగిలినధనంబు నయ్యెకు మ్రింగివైచి
కడకు భిక్షాటనము సేయఁ దలఁచినారె

కొన్నినాళ్లు త్రాగినజాడయైన నా కేమియు లేకుండఁ ద్రాగినప్పుడు యిం
టికే రాకుండ దాని కేదియో కల్లకారణ మొకటికల్పించి దిన
ములు గడిపితిరి. క్రమముగ నింత తెగించి కొంపలోననే
త్రాగ నారంభించినారేమి?

లోభ—ఇంక దొంగతనమువలన నేమి లాభమున్నది ? నీ కెట్లును
తెలియనే తెలిసినది గాదా!

ప్రేమ—ఎక్కినట్లే యున్నదిజవాబు—అదేమియమృతమా-ఔషధమా!
దానికి రోత లేకుండ, నసహ్యము లేకుండ, వాసనలేకుండ, యెరు
చియనకుండ—నేమని త్రాగుచున్నారు! ఇంతకన్న నావు పం
చితము త్రాగరాదా? పుణ్యము వచ్చునఁట !

లోభ—నీ యల్లరివలన నిషామంతయు దిగిపోయినది. ఇఁకఁ బరుండ
రాదా! చాలరాత్రి యైనది గదా !

ప్రేమ—నాయల్లరి కేమిగాని, మీ రిట్లు సంపాదనలేకుండ సారాయి
యే మోక్షసాధనమని యెన్నినాళ్లు కొంప గుల్లచేయుచుఁ
గూర్చుండఁదలంచినారు ? (అనుబంధము. 10)

లోభ—ఇకనో! నాల్గుదినములు తాళుము; తిరిగి వర్తక మెట్లుసాగిం
తునో చూడుము.

ప్రేమ—ఇంకను మీకు వర్తకముచేయుటకు బుద్ధి స్వాస్థ్యమునం
దున్నదా?

లోభ — ఒకసారి యొకచాయమునకు తాగి యిక తాగుడు మానివేయుదును.

ప్రియ — అట్టి మనోదార్ఢ్యము మీకుఁ గలదా!

లోభ — ఏల కలుగదు?

ప్రియ — ఐనచో నేఁటినుండియే తాగుడు నేల మానివేయలేరు?

లోభ — ఒక్కమారుగ మానివేయుట కష్టము గాదా!

ప్రియ — అప్పుడుమాత్రము కష్టము గాదా?

లోభ — అబ్బ! నాకిప్పు డేమియుఁ దోఁచకున్నది. రేపు నీప్రశ్నలకన్నిటికిని సమాధానములు చెప్పెదనులే!

ప్రియ — మీతమ్ముఁ డత్యంతదుష్టుఁడు మన యింటినుండి వెడలిపోయిన తరువాత నెంతయుద్భ్రష్టవర్తనుఁడయ్యెనో చూచితిరా!— గోకులాష్టమినాఁడు గోవులపంచకు గతిలేనివాఁడు పట్టిరోజుననే పట్టుశాలువ తలకుఁ జుట్టినాఁడు. ఒంటిపూఁటతిండికైనఁ నోడలి సౌష్టవము తగ్గినవాఁడు కలహంసముతో కిలకలలాడుచున్నాఁడు. పిల్లికి పిడుచ వేయుటకైన కొంపలో లేక బెంగటిలువాఁడు పెద్ద ధనపుమాట లభినయించెదనను తాండవము లాడుచున్నాఁడు — అతనిసంగతియేదియోయింపూరాచి తద్దసలాధరహాస్యము నెఱింగి యట్లాచరింపుఁడు.

లోభ — అబ్బ! వాఁ డిప్పు డంత వాఁడయ్యెనా?

ప్రియ — ఎచ్చటనో యాతని కొకధనపుపాతు దొరికినదని చిన్నవదంతి గానున్నది. మీరేదియో నాలుగుమంచిమాట లాడినచో నారహస్యము వెల్లడించును. మీరు తప్పక రేపాతనివద్ద కేగి యారహస్యము నెఱింగిరండు.

లోభ — తప్పక వెళ్లెదను.

ప్రియ—నేను మరల రేపు జ్ఞప్తికి దెచ్చెదను. రండు చాల ప్రొద్దు బోయినది.

(ఇరువురు నిష్క్రమింతురు.)

ద్వి తీ య ర ం గ ము.

[అదృష్టగుప్తుని మందిరము]

[అదృష్టగుప్తుఁ డొంటరిగ ప్రవేశించును.]

అదృ—ఆహా! పరమేశ్వరుని చిద్విలాస మెంత వర్ణనీయము!

సీ. సర్వసర్వంసహాచక్రవర్తులు భిక్ష
మో యని గుమ్మాల మొఱలువెట్ట
సంకరజన్ములౌ చండాలురకు పూజ్య
రాజ్యాధికారగౌరవము గల్గ
పరమపవిత్రుల్ పాపాత్ములగు దుష్ట
దనుజుల కౌఁగిళ్ళఁ బెనఁగులాడ
పదివేవురకుఁ బతివ్రత లైనకులటలు
శ్రీరంగనీతులు చెప్పుచుండ
దివ్యమానులు చెఱల బాధింపఁబడఁగ
దొంగబైరాగులే జగద్గురులు గాఁగ
బానిసకు బానిసీడవై పరమపురుష!
చోద్యముగ లోక మెటు ద్రిప్పుచుంటివయ్యా.

[తెరలో]

అయ్యా! తమయన్నగారు వచ్చి వేచియున్నారు

అదృ—శీఘ్రముగ రమ్మనుము. (స్వగతము) ఏమి యీవిపరీతము!

[లోభగుప్తుఁడు ప్రవేశించును.]

లోభ—తమ్ముఁడా! అదృష్టగుప్తా! క్షేమమా!

అదృ—ఆ!- నీయనుగ్రహమున నిట్లు క్షేమముగ నుంటిని.

లోభ—

ఉ. తమ్ముఁడ! యెన్ని నాళ్ళకు, ముదంబున నిన్గనవయ్యెనయ్య! ఖే
దమ్ము తొలంగ బాంధవమతమ్ము జెలంగె మహీయమా విరో
ధమ్ముఁ దలంచి చింతిల కేదం, గతచింతను నీడుమయ్య; కా
లమ్మపుడట్లు వక్రమయి లాతియొనర్చె సహోదరత్వముఁ.

అదృ—సోదరా! గతజలసేతుబంధన మేల? మీరు తొలుత నిం దాసీ
నులుగండు; సావకాశముగ మాటలాడుకొందము.

లోభ—(కూరుచుండును)

(సేవకుఁడొకఁడు ఫలాహారముల తెచ్చిపెట్టును.)

లోభ—అయ్యయ్యో! ఇప్పుడే కడుపునిండ తినివచ్చితిని. ఇప్పు డివి
యన్నియు నేల?

అదృ—(నవ్వుచు) అన్నయ్యా! ఇది స్వధనసంపాదితముగాని మన
పితార్జితము కాదు. నీవు నాకు దాయభాగముగా నిచ్చినది
గాదు. సంశయింపక నాయానందముకొఱకైన కొన్ని ఫలా
హారములను భుజింపక తప్పదు.

లోభ—నిన్ను చిన్నబుచ్చనేల? అటులనే కానిమ్ము (తినుచు నలుసం
కలఁజూచి) తమ్ముఁడా! నీవు దాయభాగ మిచ్చినవి కావని
నన్నెత్తిపొడిచితివి. ఈ నీయైశ్వర్యము నెదుట నాసిరి యెంత?
అందు నీకు రాఁగలభాగ్య మెంత?

అదృ—అన్నయ్యా! లోకుల వెఱ్ఱియేకాని- ఎవరి యదృష్టము నెవ్వరు
మార్పఁగలరు?

గీ. మహిగతాగత నిఖిలకర్మంబులకును
ప్రజలు కర్తలమని గర్వపడుట తప్పు;

అసహాయువాడివై యార్భాట మొనరించు
వాఁడు కేలను కల్లుపాక దూఱు
ధర్మపీఠమున జూదరుల శిక్షించిన
వాఁడు మేజిడీపేక లాడుచుండు
సత్యబోధను పఠశాలం దొనరించు
నొజ్జ లస్పృత్యం బాడు నుపిదత్రోడ

గీ. రంగమున ధర్మరాజపాత్రంబు దాల్చి
కాలిచెప్పులకొఱకు వాగ్రహము దాల్చు
సర్వధర్మాచరణపూర్వనిర్వహుండు
జనులలో నుండఁబోవఁ డీశ్వరుఁడు దక్క.

లోభ — కావున నీధనము నీ కెట్లు లభించిన సరే — పరమేశ్వరదత్త మగుదానిని నీ వనుభవించితివి కావున దోషము లేదు. నా కొకింత తద్వృత్తాంతము నెఱిగింతువేని విని యూర కానందించెదను.

అదృ — అన్నయ్యా! ఎట్లు వచ్చిన నేమి? దొంగతనమో దొరతనమో- నీతమ్ముని యభ్యుదయము గదా నీవు కోరునది ?- చాలును. ఇంతటితో నాప్రశంస కట్టిపెట్టుము. సోదరా! చతురక్షేమమే గదా! —

లోభ — (తనలో) వీఁ డెందాను లోఁబడకయున్నాఁడు. చతురయాశఁ జూపి యీరహస్యమును వెడలఁగ్రక్కించెదఁగాక! (ప్రకాశముగా) తమ్ముఁడా! చెప్పమఱచితిని. చతుర నీకొఱ కెంతయో బెంగగొనియున్నది. నాపై నీకు కొంచె మాగ్రహ మున్నను — ఆబాలిక నీప్రేమము నందఁదగినది గదా! దానికొఱకైన మాయింటి కొకమారు రాఁగూడదా ?

అదృ — అన్నా! వెనుక నీవు నన్ను తన్నిన పదతాడన మింకను స్మృతి

యం దున్నది. నేను మఱతుననుకొంటివా ? అయినను "పితృ సమో జ్యేష్ఠ" యను శృతి ననుసరింపవలయును గదా! నీవు వలచినకాంతను వలచితి నేని నాకన్నులు పోవును గదా !

లోభ—తమ్ముఁడా ! గతకృత్యము లన్నియు స్వప్నప్రాయములుగ మఱువవలయు నని నిన్నుఁ బ్రార్థించియుంటి నే! తిరిగి దాని నేల మరల మరల వచించి నన్ను వంచింపఁ దలపోసెదవు ? నీమన సింతకఠినమా? ఆచతుర పెద్దవాఁడఁ నగునాతోడ నేమి సుఖం పఁగలదు ? అది యెన్నటికైన నీధనమే కాని నాది గాదు. ఆ నాఁడు దుర్విధిపరిపాకమున నీతోడ నే నెట్లుకలహించితినో, అట్లే—చతురయందు నీకుఁగల ప్రణయమునుసయితం మాటంక పఱచితిని గాని వేఱు కాదు. దినము లొక్క తీరుగ నుండునవి కావు. మనస్సు లొక్క భావమునందు నిలుకడఁ గాంచునవిగావు. ఆదినములు పోయినవి. వానితోపాటు నీదరిద్రదేవతయు నా యిల్లు వదలిపోయినప్పుడే వదలిపోయినది. ఇప్పుడు నీసోద రుని దయఁజూడుము. నాయింటికి రమ్ము. చతురతో నానంద ముగ మాటలాడుము. నీ కభ్యంతర మేమి? నా యిల్లు నీదికాదా! నా ధనము నీదికాదా ! ఏకగర్భజనితుల మైన మనలో మనకు భేద మేమున్నది ?

చ. అనుజుఁడనైన నాపయిన నాగ్రహ మూనకుమయ్య, నాపయిం
గనికర మింత మానిసను; కంజదళాయత చారులోచనన్
ఘనకుచయుగ్మ నా చతురఁ గాంచుటకైనను మద్గృహాంతరం
బున కరుదెంచుమయ్య; మన ముందటివైరము విస్మరింపఁగన్.

అదృ—(తనలో) ఎంతయైన నీతఁడు సోదరుఁడుఁగదా! అదిగాక గర్వ భావవర్జితుఁడై నాతోడ నతిదీనంబుగ భాషింపుచున్నవాఁడు. ఏకారణముననో యొకింత పొరపుగల్గినమాత్రమున సన్నిహిత

రక్తబంధువులఁ గాదనవచ్చునా? తెగినదాకఁ ద్రెంపుటకర్తవ్యము గాదు. అదిగాక నీతనితో నిసమయమున విరోధపడితినా— యిఁక చతుర నా కెన్నటికి లభింపదు. కావున నీతని కోరికఁ దీర్చుటయే మంచిది. (ప్రకాశముగా) బంధువాత్సల్య పరిపూర్ణ మహోదరా ! సహోదరా !

గీ. తండ్రివైనను నీవె; సోదరుఁడవైన
నీవె కా కన్యబాంధవు లేరి నాకు ?
ఇంతలోన క్షమాపణ మేలనయ్య,
నేను నీదాసుఁడను గానె మాననీయ !

లోభ—సోదరా ! నీబంధువాత్సల్యమును నే నెఱుంగనా ! నన్నొక్క మారు కౌఁగలించుకొని నాయలమటఁ దీర్పుము.

అదృ—(కౌఁగలించుకొనును.)

లోభ—అదృష్టగుప్తా ! ఇప్పుడుగదా నాసోదరుఁడ వైతివి? నే నేల నీయైశ్వర్యాగమనకారణముం బ్రశ్నించితో యిప్పుడు వినుము.

గీ. సత్కారము లభించిన నీకు సంపదలకు
సంశయించుచు నుండిరి జనులు నిన్ను
దష్టజననిందలకుచోటు దొలఁగ, నే య
పాయము నురాక గాపాడవలదె చెప్పుమ !

[తెరలో]

బాబూ ! అన్నగారికిని, తమకును భోజనము సిద్ధమయినది.

అదృ—అన్నా! నాధనలాభవృత్తాంతమంతయుఁ దమకు భోజనసమయమున నెఱింగించెదను రండు.

లోభ—అట్లే కానిమ్ము. (ఇరువురు నిష్క్రమింతురు)

3 వ రంగము.

[కరటకుఁడు దమనకుఁడు ప్రవేశము.]

కర—దమనకా! వంగలేనివాడు దొంగలలో గలసెనన్నట్లు—పనిపాటలుచేతగాక బందిపోటుతన మారంభించితివటరా! నీతాడు తెగ-నిన్న బీడీముక్కకు గతిలేనివాడ వీదినమున బిళ్ళకుడుములవంటి పదిరూపాయలను దెచ్చితివి!—మన యదృష్టగ ప్రుణైశ్వర్యదేవత నిన్నేమైన పూనినదా యేమి?—

దమ—అదృష్టదేవత యేమో కాని—అమ్మవారుమాత్రము పూనినదిరా.

కర—అదియేమి ?—

దమ—నిన్న రాత్రి నిద్రపట్టక తిన్నగా బయలుదేరి పాములపుట్టవీధిని పోమాలమ్మ గుడివద్ద జాతరజరుగుచుండగా చూతమని వెళ్ళితిని. ఇదివఱకు నాకు కొంచెము ఏదోసంబంధ మున్నదొకతె శివముపట్టి వేపమండలు చేతబట్టుకొని యూగుచున్నది.

కర—అబ్బా! నిజముగా దానికి శివము పూనినదటరా !

దమ—అబ్బె!-శివమూ లేదు—శవమూ లేదు. నన్ను జనములోనుంచి యెప్పుడు చూచినదో మెల్లగా కన్నుగిలిపి—అట్టె-అట్టె-అనుచు నాదగ్గఱకువచ్చి, వేపనారతో కట్టి పసపుగాచిన త్రాడు దీసికొని ఛెళ్ళున నావీపుపై నొక్కటి తగులవచ్చినది ఆదెబ్బతో నా కొడలు తెలియకుండ విఱుచుకొని పడుచుండగా నా కమ్మవారుపూనిన దని భ్రమపడికాబోలును పదిమంది నన్ను బట్టుకొని వీరణములు, డప్పులు, చేగంట ప్లిల్లులుపడ ఢమ ఢమ ఢమ ఢమ వాయించిరి. నాకు తెలివి వచ్చిరాకముందే యింకొకడు బుడ్డెడుసారా తెచ్చి నా నోటబోసెను. దానితో నాకును అమ్మవా రావేశమై పోయినది. అప్పుడు నావలపు

గత్తె వచ్చి నాభుజములపై చేయువైచి యథేచ్ఛగా నాట్య మాడసాగినది. అబ్బబ్బ !-ఆసౌఖ్య మేమిసౌఖ్య మనుకొన్నావు?- మా కూరిపొడుగునా ఖుగ్గిలాలపొగలే ! ఎక్కడజూచిన స్నానలే ! ఎవరినిజూచిన కానుకలిచ్చేవారే ! ఆసందున దాని మెడలోనున్న పుస్తెలకొందును నేను త్రెంపుకొన్నది కూడ నది చూడలేదు. అదిగో ఆ బొపతు రూపాయిలివి !—

కర—సెభాస్ రా ! దమనకా ! మంచిపని చేసితివి.

దమ—సరే కాని- నీవదాటున నన్నమాట నా కుపదేశప్రాయముగా నున్నది సుమా !

కర—ఏమాట ?

దమ—వంగలేనివాడు దొంగలలో కలసె నన్నమాటయే ! ఈలోభ గుప్తునిదగ్గర పాడుకొలువు మన కేన్నాళ్ళురా! జీతమైనను సరిగా నిచ్చినపాపమున బోడు- సరిగదా, తిట్లు, కొట్లు తప్పుటలేదు.

కర—అట్లయిన నిప్పు, డేదొంగలలో కలియ దలచితివి ?

దమ—ఈచుట్టుప్రక్కల నేదో దొంగలగుంపు తిరుగుచున్న దని కొంచెముగా నాకు తెలిసినది. అందు చేరినచో నా కేమైన లాభింపగలదేమో యని యున్నది. పిల్లా మేక లేనేలేరు- సరే కదా, కల్లునీళ్ళకైనా కానిడబ్బు లేని గతియేమిరా ?—

కర—ఐనను, నివంతి తొందరపడకు. అమ్మగారు నాతో నొకమాట నేడు పొరబాటున నోరుజారినది.

దమ—మనకు లాభించునదేనా ?

కర—జరిగినచో లాభించునేమో యనియే తోచుచున్నది. ఐనను నా కావృత్తాంతమేమో పూర్ణముగా తెలియలేదు. ఎక్కడ నో సంచేకొలది నేడు ధనము దొరకుననియు, దానికొఱకు బాబుగారు వెళ్ళెదరనియు ప్రమద చెప్పినది.

దమ—ఐన మనకేమిలాభము! ఇదివర కీతడు సంచులకొలదిగ గణింప లేదా—గణించిన మనబొమిడిలో పడెనా!—

కర—అదికాదు. ఇది గణింపకుండ వచ్చునది మనకు బహుమానములు దొరుకును.

దమ—పచ్చియమేధ్యమును తిను పరమభాగ్యశాలులముగదరా !—

ప్రమద—(ప్రవేశించి) కరటక దమనకులారా !! ఇంక నిచ్చట నేమి చేయుచుంటిరి? ఇంటిలో నెంతపని యున్నది !

దమ—ఏమిచేయుమన్నావ్! కానిలేక కడుపు కాలుచున్నది. క్రిందట మూడునెలలజీత మీయలేదని ఒకరితో నొకరము చెప్పుకొని ఏడ్చుచున్నాము.

ప్రమ—దమనకా! విచారింపకుము. నేడే మీకు బహుమానములు కూడ దొరుకును.

దమ—ఎప్పుడు?–చచ్చిన తరువాత?

ప్రమ—ఆ !—ఎవరు చచ్చిన తరువాతరా ! తులువా !—

దమ—మేమాకలిచే చచ్చిన తరువాత గాని యనుచున్నానమ్మా ! ఒకరినేల యందును ? బాబుగారి నామాట యడిగిన నాజీతము పిలక యూడునని నెమలుగినట్లున్నా !

కర—ఛీ ! ఛీ ! అసందర్భపుమాట లాడెదవేమి? రా ! రా!

(నిష్క్రమింతురు)

ప్రమ—ఆహా! అదృష్టగుప్తుని ధనరహస్యము నెఱింగి నానాథుని సైత మాగుహాకడకు కట్టెలను గాడిదెల నిచ్చి పంపంగా నీతులువదమనకు లిట్లు విరసోక్తు లాడెనేమి? ఊ– దీనికి విచారమేల? ఆహా! ఇక నే నెంతో భాగ్యశాలిని గావచ్చునుకదా! అదృష్టగుప్తునికొఱకును, ఆదొంగలకొఱకును దమ్మిడీకాసు మిగులనిత్తునా ! (నిష్క్రమించును.)

4 వ రంగము:—మైరావణుని గుహ.

మైరా— (అనుబంధము 8)

పరివారములారా! నేఁడు మన కత్యంతప్రియకరమగు నమావాస్య. సురాత్ముఁడగు సూర్యుఁడు పశ్చిమశైలంబునఁ గ్రుంకుచున్నవాఁడు. మనలఁ గన్నతల్లివలె- గాఢాంధకారము దిశాముఖములందు సాంద్రముగ గ్రిందుకొనుచున్నది. మన పంచకల్యాణుల్లవే- మెడలు నిక్కించి ప్రయాణంబుల కాయత్తంబులగుచున్నవి. హెచ్చరిక! హెచ్చరిక! కాళీమాత కరుణారసము మనపైఁ బ్రవహించుచుండ- భీతి రవంతైన లేక నప్రమత్తులై కార్యంబుదెసవారలు గావలయును. మీ కరవాలంబులు- సమయమొదవిన- మానవరక్తపానంబున నుపయుక్తంబులై యుండునుగదా! మీ స్వేచ్ఛావిహారంబులకీరాత్రియే పరమావధి. ఈరేయి మన ప్రాకారంబుల నాటంకపఱచిన దుండగీండ్ర నెవ్వరినైన సరియే- ప్రాణంబులతో నుండనీయకుఁడు. మీ శత్రువులకొఱకు కాలయముండే తన యమపురకవాటంబులను స్వేచ్ఛగాఁ దెఱచియుంచినాఁడు. ఈ యమప్రతినిధి యపర మైరావణుఁడీమైరావణుఁడు మీ కాజ్ఞ యిచ్చుచున్నవాఁడు.

సీ. పదను కత్తులతోడ నెదురైన పగతుర
నభయతఁ జీల్చి చెండాడవలయు
బాటసారులపైన బడి కాలు సేతులఁ
గట్టి కన్నుల దుమ్ము గొట్టవలయు
పౌరుషంబును జంపు నపభీతిని దోలి
కడుసాహసం బెదఁ గాంచవలయు
తనరు రాత్రించరత్వంబు సార్థకముగా
భయదస్వరూపులై ప్రబలవలయు

ఎవడు మన కీడు జగములనెం దటంచు
కాలునబ్బకైనను బొమ్మ గట్టవలయు
రుధిరమే పానకంబుగఁ గోరవలయు
నిలను మైరావణునిపేరు నిలుపవలయు

దొంగలు—జయ్- కాళీమాతకు జయ్

మైరా—పరివారములారా! ఇదే మీకరవాలంబులను పైకెత్తి కాళీమాత నొక్కమారు స్తోత్రము జేసి బయలుదేఱుఁడు. మహిషాసురమారణప్రతాపశాలినియు, ప్రచండభైరవస్వరూపిణియు, రుధిరాస్వాదనప్రమత్తయు నగు కాత్యాయనీదేవియే మనకార్యంబులకు మార్గదర్శిని. ఏదీ!- కంఠము లెత్తి మరియొకమారు కాళీస్తోత్రము చేయుఁడు.

అంద—జయ్- కాళీమాతకు జయ్.

(అనుబంధము 8)

(అందఱు నిష్క్రమింతురు)

[లోభగుప్తుఁడు ప్రవేశము.]

లోభ—ఆహా! ప్రమాదమునుండి భగవదనుగ్రహమున బయలువడితిని. ఆచోరులు తమ యశ్వంబుల నెక్కి యీదారిగా నరిగిరి. నేను వీరి దృష్టిపథంబునం బడియుండిన నప్పుడె నన్ను రెండు తునకలు జేసియుందురు ఔరా! వీరి మొగంబుల నింతైన శాంతరసము బొడకట్టదే! పెద్దపులిగుహయందుఁ జిక్కిన మేకచందంబున నే నీగుహఁజేరి నిష్కారణమరణంబు పాలు గావలసివచ్చునేమో!—ఆ! అటులేల జరుగును. ధనము లభించిన యంతనే మరలివత్తునుగదా! ఆ! మఱచితి—వాతమ్ముఁడు వచించిన దదేమిమాట?-బహ్మోత్తమా!-కాదు కాదు చక్రోత్తమా! అదియునుగాదు. ఖడ్గోత్తమా!-కాదు- ఆ-స్మృతికి వచ్చినది.

తిలోత్తమ "జయ్ తిలోత్తమ" యని పల్కుటతోడనే యీ కవాటంబులు విడిపోవుననిగదా నాతమ్ముఁడు చెప్పెను. నేనటు లేల చేయకూడదు. (దగ్గర కేగి) ఓహో! చలోత్త-కాదు-కాదు- జయ్ తిలోత్తమా!

(గుహ తెఱువఁబడును.)

లోభ—భళి! భళీ! తమ్ముఁడా! తమ్ముఁడా! అదృష్టగుప్తా! నీకు చిరాయుష్యము గలుగుగాక! నీనోట నమృతము వర్షించుగాక! ఓ సెట్టిలోభగుప్తా! పరమాత్ముఁడు నీకీమహాధనపంక్తుల జూపగా—నిప్పుడింక మొద్దువలె నిలువబడియుంటివేమి? వహ్వా! వహ్వా! చతురా! నీపంట పండినదే! ఇంక నీవిప్పుడు నన్నేల వరింపవో చూచెద. ధనలక్ష్మికి నాపై నెంతయనుగ్రహము గల్గినది. ఓహో! నేనిదియంతయు ననుభవించుట కీశ్వరుఁడు చిరాయువ్య మిచ్చెనో-లేదో- నాకిది యొకవేళ కలకాదుగదా! (చేయి కఱచుకొని) కాదుకాదు. ఇది నిక్కువమే! కలగాదు. హాయి. హాయి. నాకన్ను లింతధనము నెప్పుడైనఁ జూచెనా? ధనము-ధనము- ధనమే ప్రాణము. ప్రాణము పోయినఁ బోవుగాక! ధనము పోవచ్చునా?

(లోపలకుఁ బోవును. తలుపు మూయఁబడును)

[దొంగలతో మైరావణుఁడు ప్రవేశము.]

(అనుబంధము 8)

మైరా—(గాడిదలను జూచి) ఛీ! ఏమందభాగ్యుఁడు నాకఱకత్తికి బలిగాఁదలంచి నాగుహచెంగట నడుగుపెట్టినాఁడు. హుం- ఎవఁడు భయములేక- పెద్దపులి మీసములతో నుయ్యాలలూగ నెంచినవాఁడు- బుసలుకొట్టు పాముల నాలుకలచెంతఁజేరి యేయదృష్టహీనుఁడు తెద్దరళాగ్నిజ్వాలలయందు భస్మీభూతము గాఁదలంచినవాఁడు?

1 దొంగ—మహాప్రభూ! ఏమిది? జగజ్జేతలగు మీపరివారము లుండఁగా- మీకాగ్రహంబు గల్పించిన పాపాత్ముఁడెవ్వఁడు?

2 దొంగ—మైరావణసార్వభౌమా! [illegible] పానమునం దుంటిమి! ఇప్పుడు మీహృదయమునందు నీనూతనోత్పాతంబు నుద్భవింపఁజేసిన ఘోరకార్యమేమి? తత్కార్యంబునకు హేతుభూతుఁడగు పాతకుని బరిమార్చి వానిశిరంబును మీపాదముల నుంతుము.

మైరా—ఛీ! ఛీ! దివాంధములారా! కన్నులు మూసికొనియుంటిరా? శరీరములు మఱచియుంటిరా?-బుద్ధిలేక మిమ్మెవ్వఁడో టక్కరి మోసపుచ్చి- యీప్రాంతంబులఁ దిరుగుచు మనగుట్టు వెలిబెట్టఁదలంచిన మాకిప్పట్టున నెఱుఁగక నన్ను ప్రశ్నింపుచుంటిరా! మందబుద్ధులైన మిమ్మేమిచేసినను బాపము లేదు. ఆవేసషంబులు మీకన్నులకు గనఁబడలేదా?- గుహాముఖమువఱకు గనపడుచున్న యాకొత్తయడుగుల జాడ కొత్తవారివని తెలిసికొనలేకుంటిరా!-ఆపాపి యెవ్వఁడో గుర్తించి కట్టిపెట్టి నాకడ నుంపలేని మీప్రాణంబులకు బ్రాయువారని మొఱుంగుఁడు.

(అనుబంధము 11)

మైరా—చాలు చాలు నేఁటితో మీరు చెప్పినవెల్ల గుహాంతరమున డించిరంట- పదపడి కర్తవ్య మాలోచింతము. "జయ్ శీలోత్తమ"

అంద—(గుహా తెరువఁబడఁగా లోపలికేగి లోభగుప్తుని పట్టితెత్తురు)

(అనుబంధము 12)

మైరా—రే! కపటకిరాతాచరణా! ఎవ్వఁడవు నీవు? నిర్భయముగా నింక జొచ్చుటకు నీకెంత సాహసము. ఇది జగత్ప్రసిద్ధుఁడగు

మైరావణుని సహాయుని యెఱుంగవటరా? టక్కరీ! మిక్కిలి
యగు ధనంబు దక్కునని భీతి లేక — ప్రాణంబులపై నాశ లేక-
నీకార్చిచ్చు నరచేతఁ బట్టుకొంటివేమి? నీప్రేగులతోడ రాలు
గొట్టెదను. నీనోరు పెకలించి ప్రాణసంబుల గ్రుచ్చెద- నీ వెచ్చని
నెత్తురుతో కాళీమాత నభిషేకించెద — గడగడ వణఁకుచు మొ
ద్దువలె నిలిచెద వేమి? నాగుట్టు వెలిబెట్టి బట్టబయలు జేయ
సమకట్టిన కట్టిడివైన నిన్ను బట్టి వాలార్చెద. నీశరీరంబును రెండు
చీలికలు జేసి యీగుహకు ఘోరముగ వైచెద- ఎవ్వఁడవు నీవు?

లోభ—(భయముతో) మమమమ మహాప్రభూ! రరరరరక్షింప వలెను.

మైరా—రే! చెనటీ! పిఱికిపందా! (కాలితోఁదన్ని) ఎవఁడవు నీవు? నీకు మాయిక్కవ మెఱింగించిన చండాలుఁడెవఁడు? మీరింక నెందఱుగలరు? వడవడ వణఁకెద వేమి? చెప్పెదవా — చంపవలయునా? ఇదిగో కరవాలము!

లోభ—(భయముతో) రరరరరరక్షింపుము — రరరరరరరక్షింపుము.

మైరా—(కాలితోఁదన్ని) ఛీ! వీనినోట మాటయే వెలువడుట లేదు. భీతిచే వీని ప్రాణము లిదివఱకే సగముపోయినవి ఐనను వీనిని వదలిన నపాయముగలదు. చోరులారా! వీనిని నిలువున కత్తితో రెండుతునకలుగా ఖండించివేసి మన దుర్గసుదుర్గంబున వ్రేలాడదీయుఁడు. కావుకావుమని మూకలుగట్టి కాకులు వీని మాంసమును బొడుచుకొని రక్తంబుపీల్చి సుఖించుచుండుఁగాక!

(అందఱును కలసి లోభగుప్తుని చంపుదురు)

(తెర వ్రాలును.)

ఇది చతుర్థాంకము.

ఆలీబాబా

అను

అదృష్టవిజయము.

పంచమాంకము.

[కరటకుఁడు సారాబుడ్డితో ప్రవేశము.]

కర—దీని తల్లిసిగదరగ! ఈతకల్లంటే యీతకల్లుగాదురా నాసామి రంగా! దొర్లు- మహారాజులు- గొప్పోరు- సకుబుకున్నోరు- గరాణావోరు- పేకెట్లాటా- బుసికీలాట- పెసపెస్సన్లంట- యేటేటో తాగుతారుగద- మహారాజా- ఈతకల్లుమజా దేనికీలేదు. సొకబారైనా- మైమొత్తించి యిసిరిసిరి కొట్టేసింది; కిందేడు లోకాలు మీందేడులోకాలు కళ్ళాన బుఱ్ఱ సికోపులాగ గాలిలో ఆడిపోయినాయి— దొర్లు భూమి తిరుగుతాందని తాగినప్పుడు కనిపెట్టేశారు బాబా! ఆశికి భూమొక్కటే తిరిగిందిగాని యీతకల్లు పట్టుమీద నా ఇల్లూ- వాకిలీ- కలిగ్గ్రమంతా గిర గిర గిర గిర గిర తిరిగిపోతాంది నాసామీ!............బాబా- తాగుతానని నవ్వెంకి తాగనోళ్ళెవళ్ళూలేరూ—

పాట ధన్యాసి—ఆది.

తాగని వాడెవ్వడురా యెంకా ।
తాగుడు దోషంబేమిటిరా॥ తా॥

తెల్లవారగనె నల్లమందు వేసుకున్న వాఁడ్ల ప్రోపుకను ।
చల్లగ హోటలులోన దూరి నవనాగరికముగా కాఫీనీళ్ళను॥ తా॥
కేంపువారలౌ యువకులును దాగిని పట్టిరొపక మద్దిలోన ।
నీటుగ కల్లీ బిగించి సూటుహాటు। మోటుసిజరు సిగరెట్లు ముక్కను॥ తా॥
ఫోన్సులేనిమందు సుగుణము గాంచుకొని గ్లాసులోన పోయుంచి।
అందులోననె సుధవైయుంచీ-యందమైనసోడా లిమినేడులు॥ తా॥
తాగుటకేదియు దొరకనప్పుడును తాగుడుసురచేసెవ్వడురా ।
వేఁడబుగ దాహంబు నప్పుడు బాగుగ చెంబెడు మంచినీళ్ల
యుర॥ తా॥

[ప్రమద ప్రవేశము.]

ప్రమ—ప్రాణేశ్వరుఁ డరిగి యేఁడుదినములైనది మరలి రాని కారణము తెలియదయ్యె; నోటనన్న సమంగళముగాని- యాచోరుల గుహయందు నను ... విధముగా జరిగిన నేమిగతి? ఛీ! ఛీ! నేనెంత మాట తలంచితిని? లెక్కలేని ధనసంచయంబులం దెచ్చును దొంగసొమ్మగుటచేత, సింటికిఁ దెచ్చుటకు భయపడుచు మఱొక్కచో దాయఁ బ్రయత్నించుచుండెనో-కాక సంములభించిన మణిసంచయంబులను మార్చి ధనముగా నొనర్పఁ దగుచుండెనో. ఏదియెట్లైననీవిషయమున మెలకువగనుండుటమే మంచిది. ఏమో కాని యెంతసరిపుచ్చుకొందమనుకొన్నను నాచిత్తము కీడునే శంకించుచున్నది. కరటకుఁడేఁడి? కరటకా! కరటకా!!

కర—(కూఁగుచు) ఏటిబాబూ! తాగితే-నే నా ళ్ళీళ్లడబ్బెట్టితాగేనా! ఏలంజకొడుకు న కిచ్చాడేఁటి?

ప్రమ—(తనలో) ఈనీచుఁడు తలమున్కలగునట్లు త్రాగియున్నవాఁడు నోరువిప్పిన సాదుకంపు గొట్టుచున్నది! (ప్రకాశముగా) ఓరీ! కరటకా! కరటకా!

కర—(తూగుచు) ఎవళ్ళురా? నాకు సిరె) త్తిపోయిందంటే సూసు
కోండ్రామరి!

పద్మ—(కాలితోఁదన్ని) ఛీ! దురాత్మా! కన్నులు విప్పిచూడు.

కర—(భయముతో) బాబూ-బాబూ- తాగలేదుబాబు- వోల్ల మాలినోళ్ళబద్దాలాడేవారు- నామీద.

పద్మ—ఛీ! త్రాగుడుమూటను మానివేయుము. నీయజమానియేడి?

కర—యిసికితాగి యింగిలీషుక్లబ్బులో తూగుతున్నాడేమో—

పద్మ—ఛీ! తులువా! అసంబద్ధప్రలాపము లాడకుము.

కర—(తనలో గొణుగుకొనుచు) అచందర్భమేటిరా బాబూ. బాబుగారు చుక్కేసుకోట మబద్దమేంటి? నేనుగాదు బాబూ బట్ట సాటు నెట్టుకోని బుడ్లకు బుడ్లు తెచ్చేసేవోణ్ణి—

పద్మ—ఛీ! నిన్నుచూచిన నాయొడలు మండుచున్నది. ఇక్కడినుండి నీవు శీఘ్రముగ నావలకుఁబొమ్ము.

కర—అంటే శాగా బాబూ- తాగినోడితో మనకేంమాటలు.

(నిష్క్రమించును.)

పద్మ—ఆహాహా! భర్తృప్రాణసందేహ భావవ్యాళము ప్రాణానిలంబులంబట్టి పాలార్చుచున్నది. కల్లోలసాగరంబువలె మనంబు క్షోభించుచున్నది. నాధున కేదియో కీడు మూడినదనియే నా నిశ్చయము! ఏమిచేయుదును? ఎవ్వరి నేమందును?

[చతుర ప్రవేశము.]

చతు—అమ్మా! మీరు చెప్పినప్రకారము పూలమాలలు కట్టితిని; గంధముతీసి సిద్ధముచేసితిని.

పద్మ—ఓసీ! పాపాత్మురాలా! నానాధుఁ డదినమున ధనముతోవచ్చునని సంబరపడి -పూలమాలలుగట్టి- గంధము తీయవలసినదని చెప్పితిని. ఎంతయేడ్చుచు పూవులుగ్రుచ్చితివో -నీయుసురు తగిలి

[అదృష్టగుప్తుఁడు ప్రవేశించును.]

అదృ—వదినా! అన్నగారింకను రాలేదా?

ప్రమ—నాయనా! అదృష్టగుప్తా!- వచ్చితివా!- ఇటు కూర్చుండుము. ఇప్పుడు నీకొఱకే కబురంపవలయునని యుంటిని.

అదృ—వదినా! కూర్చుండుటకు తగినసావకాశము లేదు. తొలుత అన్నగారి వృత్తాంతమేమో చెప్పుము.

ప్రమ—ఏమిచెప్పుదును నాయనా! ఇఁకనే వచ్చెదరో, ఇఁకనేవచ్చెదరో యని రాత్రియెల్ల వేచి ప్రజాగరము చేసి వేసరితిని. ఇప్పటి వఱకు వారిజాడయే లేదు. ఆప్రదేశ మంతటిదూరమున నున్నదా యేమి?

అదృ—ఏమీ? ఇప్పటివఱ కింటికి రానేలేదా? అట్లయిన నేదియో మహాపాయమే సంభవించినదని తలంపవలసి యున్నది.

ప్రమ—ఆ-ఆ-నానాధున కపాయము గలిగియుండునా! అదృష్టగుప్తా! ఇప్పు డేమిసాధనము? ఆచోరులు నానాధుని వధించిరనియే తలంతువా?

అదృ—వధించిరో సాధించిరో- ఇప్పు డేదినిర్ణయింతమన్నను వీలులేదు. మీ రల్లరిచేయవలదు. మనమిప్పు డెంతమెలకువతో మెలగిన నంత శ్రేయము. నీభర్త తమ్ముఁడని నన్ను కనికరింపక నైశ్వర్య మదంబున నింటినుండి గెంటించినను రక్తసంబంధవాత్సల్యము నన్ను వదలఁ జాలదు. కష్టకాలంబున నేను మిమ్ముఁ గాపాడక తప్పదు. మీరు కలవరమును మనంబుననే దిగమ్రింగి యుండ వలయును గాని గందరగోళ మొనరింపకుఁడు.

ప్రమ—అయ్యో-అయ్యో-నా కిం కేది దిక్కు? నాధుఁడు మొన్నటి యుదయమునసే లేచి యీపాడు చతురమొగము జూచెనమ్మా! పాడముఁడ-దీని మొగమున నిప్పులు పోయ.

అద్రు—ఆ-ఆ-దాసి నేల నన్యాయముగా తిట్టెదవమ్మా!

ప్రేమ—ఇంత యన్యాయమున కీముండయే కారణము నాయనా !

చతు—అయ్యో! నేనేమి చేసితిని?

అద్రు—వదినా! ఈచతుర......చతురా! నీవు పొమ్ము.

చతు— (నిష్క్రమించును.)

అద్రు—ఈచతురను నీ వీసందిగ్ధసమయమున నీరీతి కారుణ్యాము తీరని కారామికి కారణమగును. దానిని నీ వెంతపెంచినను సన్నిహితురాలు కాదుగదా! మనరహస్యంబుల నన్నిటి నెఱింగిన దీనితో మన కిప్పట్టున చెలిమి శ్రేయంబుగాని-కర్జంబు కర్తవ్యము గాదు. దీనిని నీవిఁక నేమియు నాడకుము. తప్పున్నను తగవు పెంచవలదు. నీవిఁక లోని కరిగి శాంతచిత్తవై యుండుము. నేను మిఁగిలినపని చూచుకొందును.

(అనుబంధము 14)

ప్రేమ—నాయనా! అట్లే చేయుదును. ఇంత కన్న నేనుచేయవలసిన దేమున్నది?

(నిష్క్రమించును)

అద్రు—ఛీ! ఛీ! ధనాశాపిశాచ మెంతో చెడ్డది. ఇందుల కేమిచేయవచ్చును. తిలోత్తమ యనుమాటనుబట్టి నాయన్న గుహలోన చిక్కుపడి వారిచేతులలో మరణించి యుండునని తోఁచుచున్నది. కానిమ్ము. ఏమైనను తడవుచేసిన కార్యముగాదు. తొందర పడవలయును.

(నిష్క్రమించును)

రెండవరంగము.

మైరావణునిగుహ.

[లోభగుప్తునిశవము రెండుతునుకలుగాఁ గట్టఁబడియుండును]

మైరా — సరదారులారా! మనరహస్యము నెఱిఁగి మన ధనస్థానంబుల నపహరింపఁ దలఁచిన దురాత్ముని పాతాళగుహాముఖంబునకు వ్రేలాడదీసితిమిగదా! ఇట్టికష్టుల కందఱకిది ప్రాయశ్చిత్తసూచకముగా నుండునుగాక! ఈమైరావణుండు దండిమగల గుండెలఁ దీయు గండరగండండని జగం బెఱుంగుఁగాక! మన గుహామర్మంబుల నింక నెంద ఱెంద ఱెఱింగి యుండిరో మనము ప్రయత్నించి యాంతులువలంబట్టి పాలార్చి యిట్టులే యొనర్పవలయు. లేదేని యెంతమోసంబైన నగును.

సీ. మనగుహామర్మంబులను బొడగాంచిన
కలుషాత్ములను బొడగాంచువఱకు
అత్యంతమాయారహస్యరూపంబుల
వారి యోగడఁ బసిపట్టువఱకు
యీలోకజగముల నెంగదూఱిన వాని
శిరము వేయివ్రక్కలు సేయువఱకు
దోర్దర్పమునఁ దునాతునకలు గావించి
పీడక చీల్చి చెండాడువఱకు
వంచకులనెల్ల రూపుమాయించువరకు
ఘోరవైరాగ్నిశిఖలు చల్లారువఱకు
మీర లప్రమత్తతతోడ మెలఁగవలయు
రయమునన్ వాని పొడగాంచి రండు పొండు.

(అనుబంధము. 15)

(అందఱు నిష్క్రమింతురు)

[అదృష్టగుప్తుఁడు ప్రవేశము.]

అదృ—నేనుసైతము పిరికింటఁబడిన సిశ్లోగస్మారణముఁగాంచి యుందును. ఇప్పటికి భయములేదు. నా సోదరుని కళేబరముం గొనిచని యి కళేబరము మరల నీగుహయందు దాఁచెదఁ గాక! నాసోదరుని దారుణమరణంబు నీకన్నులఁ జూచినకొలఁదియు మనంబంతయు భయాకులమై కంపించుచున్నది శరీరము జలదరించుచున్నది. ఔరా! పులినోట కండవలె నే నీఘోరరాక్షసులవారికి జిక్కి-యుంటినే; సత్వరం బరుగవలయు. మరల దొంగలిందు వచ్చిరేని నేను శమనపురంబున ప్రాతకాపు నౌదుఁగదా! ప్రియబంధువత్సల సమూదరా! సోదరా! ఎంతపాటు దెచ్చికొంటివి? నీవు నాతోడ నకారణబాంధవ్యంబు సలుపుట నీయవాంతరమరణంబునకుఁ గారణంబయ్యెనా! ఐశ్వర్యమబ్బిన యనంతరమున రెండునాళ్లైన నీవు నాయింట విందునుగుడుచు ప్రాప్తంబు లేకపోయెనుగా—చట్టునిచ్చి నీకువివాహంబు సల్పెదనని మొన్నకదా యంటివి! నీవగ్గత్తె మంతలో నంతరించెనా! ఏకగర్భజనితులమై భౌతికసుఖదుఃఖపరంపరలయందు భాగహారులమైన మన కీమెడబాటు గలిగించి నీకు నాపాశ్యంబిడించి యాహాతవిధి నిన్నపహరించెనా? సుగుణరాశీ! నీగర్భంబున వంశాంకురంబగు నొక్కకుమారుండైనఁ గలుగకపోయెను గదా! "లోభగుప్తుఁ డనుపేరు నాకుసార్థకమైనది. తమ్ముఁడా! ఈధనము లభించెనేని యపకీర్తిఁ బాపుకొందు" నని నీవంటివే! ఇప్పుడు ప్రాణంబులనే బాపుకొంటివిగదా! సోదరా! లోకసామాన్యమరణంబు నందినవాఁడవేని నీమృతికి దుఃఖించియుండను గాని-ఘోరరాక్షసులనడుమ, కరవాలంబున రెండుతునుకలుగాఁ జీల్పఁబడి గుహకు వ్రేలాడదీయఁబడి యింట వారు పక్షుల కాహార

మైతివా! హా! ఘోరము ! ఘోరము ! ఈవిచారమును మా వధూనిక యెట్లుభరింతు? నాకెన్నినాళ్ల కీవంత యంతరింతు?

[తెరలో చప్పుడగును]

అదృ—ఓహో! కడుమోసము సంఘటిల్లె-ఆచోరులిందు వచ్చుచున్నటులున్నారు. శీఘ్రముగా నీతావు వదలి చనవలయును. సోదర మరణంబునకు దుఃఖించుట కిది తఱిగాదు. ఈశవము నెవ్వరైన గాంచిరేని గుట్టు బయల్పడును. ఈకళేబరఖండంబులం గొని యగ్నిసంస్కారము గావించి క్రియ్మకొనవలయును.

(శవఖండములతో నిష్క్రమించును.)

[దొంగలతో మైరావణుఁడు ప్రవేశము]

(అనుబంధము 8)

మైరా—(శవము లేకుండుటఁజూచి, ఆశ్చర్యపడి) హా! ఏమి యాశ్చర్యము. ఇంతటి సాహసం బొనరించిన యాదురాత్ములింకెంతైనఁ గావింపఁగలరు పరివారములారా! ఈదురాత్ముల దురాగతంబు నాకమితాగ్రహంబు గలిగించుచున్నది. మన మాటులరిగి కొన్ని క్షణంబులైనఁ గాలేదు. ఇంతలో నాపాపాత్ములు వచ్చి శవ ఖండములం గొని చనిరి. వారనతిదూర మరిగియుందురు. కావున వెంబడించి వారిం బరిమార్పవలయు. వారి సహచరులు మఱి యెందఱుగలరో మన మెఱుఁగవలయు. మనగుట్టు బయలు పడిన రాజదండనంబు నందుదుము. మీ మీ చాకచక్యంబులు మెఱయ క్రోధతామ్రాక్షులై బయలుదేఱుఁడు. ఈప్రయత్నంబున మీప్రాణంబుల కాసింపరాదు. లెండు- ఆయత్తముగండు- వారి వెంబడింపఁ బొండు.

(అనుబంధము 16)

(దొంగలు నిష్క్రమింతురు.)

మైరా—హా! కష్టము. కష్టము.

చ. నలువదిమంది చోరుల యనర్గళదివ్యపరాక్రమక్రమా
విలసనమెల్ల నేఁటి కొకభీరుని మూలమునన్ నిరంకుశో
జ్జ్వలగతి మాని డీలువడి బాహుపరాక్రమ మొజ్జగించి దు
ష్ఫలమును గాంచనయ్యెడి! విచారము దీఱెడుదారి యేమొకో?

ఇంకవలఁ కీమైరావణుండు తా నాడినదాట- పాడినదిపాటగా నిరంకుశ ప్రతాపంబు చెల్లుబడియగుచుండె !- కుబేరుని ద్రవ్యసంతానంబులు నాకు దిగ్గుడుపులకైనఁ బనికిరావయ్యె—కార్తికేయుని ప్రతాపము నాయెనుట రవిదీపన్యాయమయ్యె-జమునిశాసనంబు నాయెదుట వ్యతిరేకమయ్యె- విధివ్రాలు నాచేఁ బరిపూర్ణముగాఁ దుడువబడుచుండె- ఆభగవంతుఁ డెచ్చటనుండెనో నాకు తెలియదగనిదయ్యె- ఆహా! ఇప్పుడు నాదుర్గతి కేమందును- దీనికేదిదారి?-ఏప్రతిక్రియ నాలోచింతును?-ఏమిచేయుదును?-ఈ దుర్మార్గుఁడొకఁడో పదిమందియో తెలియఁబడదయ్యె- ఎవ్వఁడైన వీఁడశ్రుతమేధావిశారదుఁడనుటకు సందియములేదు. జగచ్చండశాసనుఁడగు మైరావణుని కన్నుగప్పు టెంతియనియే యీతులువ తనమనంబునఁ దలంచెగా?-ధనలోభంబు వహించి తస్కరించెఁబో, నాకు ప్రతిస్పర్ధియై నిలచి నన్ను సాధింపనెంచునే? వాని నేల రాచి-కండలు వెదజల్లి—నాపరాభవముం దీర్చుకొనకుందునే? క్షణమాత్రంబైన నేమఱక- నన్ను నీడవలె ననుసరించి రక్షించు పరాక్రమశాలురగు నలుబదిమంది మల్లులాప్రల్లదుని బట్టి పాలార్చి చీల్కలు ఫేల్కలుగాఁ జేయకుందురే? ఛీ—ఛీఁ డనవెంత? వీనికై నేనింతగా సంతాపంబు నందఁ జనదు. శలభఁబునట్లు వీని మత్కోపాగ్నిని వ్రేయింతు—

సీ. భూధరంబులచక్కఁ బొంచి పక్కలనిక్క
దండిగాఁ దోఁచుపక్షిచయము లుండ
ఒడుపున మెడలందు నురులు దగిల్చి జ
క్కాడెడు పిండారిగండు లుండ
మూరువేసాల నున్మత్తప్రలాపంబు
లాడుకత్తెరదొంగ లమరియుండ
తైలాంజనము మేనఁ దాల్చుకన్నపుదొంగ
లతిసాహసులు నాకు నండఁ గల్గ
స్వర్గ మర్త్య పాతాళ ప్రపంచములను
పంచబంగాళముగ వణకించఁ గల్గు
నధిపు నాచేత కరవాల మమరియుండ
నడలు జెందెడి దేవుని యబ్బ యైన.

(అనుబంధము 17)

(నిష్క్రమించును.)

3 రంగము:—జంబూకుని గృహప్రాంతము.

చతు—(ప్రవేశించి) ఎంత దుర్మార్గుఁడై చరించినను దిక్కులేని నా కిన్నినాళ్ళనుండియుఁ బ్రభువగు నీలోభగుప్తుని దుర్మరణముం దలంచుకొనినకొలఁదియు నాదుఃఖ మాఁగుటలేదు. "పరుల కనుమానము గలుగకుండ నీ యిరుతునకల నొక్కటిగాఁ గుట్టించి దహనము గావింపవలయు" నని మాయదృష్టగుప్తుఁడు చెప్పినమాట యెంతయు సమంజసముగ నున్నది. ఈపరిసరము నందే నే నెఱింగిన జంబూకనామధేయుం డగు నొక ముసలిదర్జీ యుండవలయును. వానికన్నులకు గంతలుగట్టి కుట్టించి స్వామి ఋణముఁ దీర్చుకొందు. ఇచ్చట విశేషకాలము జాగుచేయుట

వలన లాభములేదు. కర్తవ్యముఁ బరికింపవలయు- ఇదే జంబూకుని యిల్లువలె నున్నది. జంబుకా! జంబూకా!

(తలుపుతట్టును.)

[జంబూకుఁడు ప్రవేశము.]

జంబూ——ఎవరువారు? ఎవరువారు?

చతు——తాతా! ఇటుచూఁడు-నేను-చతురను.

జంబూ——చతురవా! ఏచతురవే పిల్లా? నాబుద్ధికి జ్ఞాపకశక్తి తగ్గిపోయినది సుమా!

చతు——నేను తాతా! లోభగుప్తునింట నుండుదానను. నీవు నల్లమందుకొఱకు వచ్చువాఁడవు గాదా!

జంబూ——అవునే!-అవునే-చతురా!-తెలిసినది. నే నీనడుమ నొకయేడాదినుండియు యిల్లువదలి రాలేక- పొరుగింటి శరభన్నదుమందు తెప్పించుకొనుచున్నానులే!

చతు——అవును. తాతా! అందులకే- బహుదినములయ్యె-చూచిపోవలయునని వచ్చితిని.

జంబూ——అబ్బా! ఎంతబాంకితివే- నీయిల్లు నేలగట్ట!-నీవెక్కడ? శ్రీమంతుల యింటిబిడ్డవు. నేను దరిద్రుఁడను. నాయింటికి నీవూరక చూడవత్తువా?-నేనేమి లోకజ్ఞానము లేనివాఁడ ననుకొంటివఁటే!- ఏదో పని యుండియే వచ్చితివి. చెప్పు-చెప్పు-నాప్రాణము విసిగించక నీవు వచ్చినపని యేదో తెమల్చు.

చతు——తాతా! పనిలేక రాలేదుగాని- నీలాభనష్టము లెట్లున్నవి; పని బాగుగా సాగుచున్నదా?

జంబూ——లాభనష్టముల కేమిలే!-నా యొక్క-పొట్ట పూడకపోవునా?-చతురా! నీయజమానుడు బాగున్నాఁడా?

చతు——అటు లడిగితివేమి?——

జంబూ—అది కాదు. మగవాడుండగా నీవు వచ్చితి వేమని సంశయ పడితిని.

చతు—జంబూకా! మగవా రున్నమాత్రమేమి?-నేను చేయునది వా రింటి భానిసతనము గాని ప్రభుత్వము కాదుగదా! సరికాని—తాతా! మా లోభగుప్తుఁడు నీకిది పంపినాడు చూడు.

జంబూ—ఆ!-ఆ!-ఏమే చతురా! నాదృష్టి సరిగా కనపడుట లేదేమో! ఇది నిజముగా నూఱురూపాయల కాగితమే నా?—

చతు—సంశయము లేకుండ—ఇది నీకు మాయయ్య బహుమానముగఁ బంపినాడు.

జంబూ—అకారణముగనే! అబద్ధము కాదుగదా! అబ్బే!-మొదలే లోభగుప్తుఁడు. అతఁడేల పంపును? ఎందులకే నాతో పరిహాసము చతురా!—

చతు—పరిహాసము కాదు తాతా! నీతోడు.

జంబూ—ఆ-నిజమేనఁటే! భళిభళి! చతురా! మీ లోభగుప్తునకు నూరేండ్లు నిండును గాక! నీవెంత ఛట్కారివే!

(అనుబంధము 18)

చతు—తాతా! నీవలన నొకపని గావలసివచ్చినది సుమా!—

జంబూ—ఆ-అదిగో! పిల్లా! నేను చెప్పలేదఁటే?-ఊతగింజ వేసి తాటి గింజ లాగవలయునని వచ్చితివి. నీ వూరక నూఱురూపాయలఁ దెచ్చితివా!

చతు—తాతా! మాయయ్య కొక గొప్పచిక్కు వచ్చినది. ఎవ్వరితో చెప్పవుగదా?

జంబూ—అబ్బే! నీతోడు-చతురా! నా చెవినిఁబడ్డ రహస్యము నీటఁబడ్డ రాయివలె యెక్కడికిఁ బోవదని నమ్ము.

చతు—సర్కారుసంబంధమైన నాణెబుంగ యొకటి—విలువగలది—

జంబూ—ఈనడుమ మీ లోభగుప్తుడు నా నెఱుంగలవ్యాపారము చేస్తున్నాడా ?

చతు—అవును. సంగతివిను. ఆబుంగ యేకారణముననో చినిగిపోయినది. కుట్టవలయునని నిన్నుఁ గొనిరమ్మనెను.

జంబూ—చతురా! తెలియ కడిగెదను. కోపపడకు-దాని నిందేల గొనిరారాదు—నేనేల రావలెను?

చతు—ఊరక వచ్చుటమాత్రమే కాదు. నేను నీరెండుకన్నులకు గంతలుకట్టి తీసికొని పోవుదును.

జంబూ—ఏమే! యింత రహస్యము. మీ బాబెవ్వరినైన ఖూనీ చేయలేదు గదా!

చతు—ముసలిముండకొడుకవు—ఏదియో కల్పించి యల్లరిచేయఁగలవు పని యైనతరువాత నీకు మఱి నాయుపాయములు బహుమానము దొరుకును.

జంబూ—ఓ- అయిన నిఁక సంశయమే లేదు. నిజముగా శవమైనను కుట్టెదను లే-పద-సరేగాని, నేను ముసలివాడను. నేను చేసిన పని నీకు నచ్చునో; నచ్చదో?

చతు—ఛీ- నీశృంగారము చితక- పద- పద.

(గంతలుకట్టి తీసికొనిపోవును.)

(అనుబంధము 19)

(నిష్క్రమింతురు.)

4 వ రంగము.

[దమనకుఁడు ప్రవేశించును.]

దమ—"కలి పోసిపెట్టినా వుట్టివంక కేచూచె" నన్నట్లు మాకరటకుడో గాడిదెకొడుకు- లోభగుప్తుని తన్నువదలినా- తానుమాత్రము

లోభగుప్తుని పాడుకొంప వదలలేదు. మల్లిశెట్టి పుల్లిశెట్టి వల్లకాట్లో కలిస్తే- నడుమనున్న నాగిశెట్టి బాగుపడ్డట్లు అదృష్టగుప్తుని పని బాగున్నది. కట్టెలమోత పోయి- కాసుల మోత వచ్చినది. కయ్యాళియుండ ప్రియదరుమాత్రియు మంచి ప్రాయశ్చిత్త మైనది. కార్యములకయినా కరిటెడు కాంప్రిందినీళ్ళు ఖర్చుచేయని పాడుకొంపలో—తొత్తువలె కరటకు డున్నను నే నుండను. వంకలేనివాడు దొంగలలో కలిసె ననుసామెత మా కరటకుడు చెప్పనేచెప్పినాడు. ఏదొంగలలోనైనా కలిసెదను. దొంగలకు వేరుగా కొమ్ములున్నవా? దొంగ లేదేశముననో వేరుగా పుట్టుదురా! ఎవడుదొంగతనము జేసిన వాడే దొంగ— అదిగో-ఎవరో యిద్దరీవంకకే వచ్చుచున్నారు. ఒక ధనికుని వేషము వేసికొని వీరిలోచేరి మొదట ఘరాణాదొంగతన మారంభించెదను. (చాటున నుండును.)

[రేచుక్క- పగటిచుక్క- అనువిద్దఱు దొంగలు ప్రవేశింతురు.]

పగ—ఓరీ! రేచుక్కా! నే నీవేళ నీతో దొంగతనానికి రానుపోరా!

రేచు—ఎందుచేతరా! పగటిచుక్కా!

పగ—ఇక్కడికి రెండునెల్లనుంచి నాకు పెళ్ళిచేయుమని మన మైరావణరాజుగారిని అడుగుతున్నాను. చేశాడే కాదు—పెళ్ళిచేసుకొందే నేను దొంగతనమే చెయ్యను.

రేచు—ఉండుండు. అప్పుడే తొందరపడకు. మన డబ్బు దొంగిలించే దొంగ దొరికినతరువాత మనపెద్ద నీకు తప్పక పెళ్ళిచేస్తాడులే.

పగ—ఏంచేస్తాడోరా! ఈ లోపల మనపెద్దకే- పెద్దపెండ్లయ్యేట్టు కనపడుతూంది.

రేచు—ఛీ- అదేమిమాట?

పగ—నీ వ్రారక అభిమానానికి పడిచస్తావుగాని- ఇంత రాద్ధాంత

మైనతరువాత మనదొంగతనాలు సాగునా? మనడబ్బు నిలచునటరా?

రేచు—ఆసంగతి తరువాత చూచుకోవచ్చునుగాని నీవీదారిన వెళ్ళు; నే నాదారిన వెళ్ళుదును. దొంగతనానికి పాచిక పారకున్నచో మన శత్రువునైనా వెనుకు. శత్రువుజాడ యేయబద్ధమో కల్పించియైన చెప్పకున్నచో మన దొరవలన మాటవచ్చును.

పగ—నీమాటమీ దున్నానుగాని పంపనిరాయిది—చండాలప్పని—పెళ్ళీలేదూ పెటాకులూ లేదు.

దమ—(తనలో) నేను దొంగిలింపవలెనని వస్తే- వీళ్ళే నాపాలిటికి దొంగలైనారు. వీళ్ళకంట బడకుండా పారిపోవడమే యిప్పుడు గొప్పపని.

[పారిపోబోగా రేచుక్క పట్టుకొనును.]

రేచు—ఎక్కడికి పోతావురా? నిలువు. నీదగ్గరేముందో పెట్టి కదులు.

దమ—(తనలో) తన్నబోయి తన్నులు దిన్నట్లయింది నాపని. ఐనా భయములేదు. (ప్రకాశముగ) నాదగ్గరేమీ లేదు. అబ్బే! నన్ను కొడితే నీకొచ్చేలాభమేమీ లేదు.

రేచు—ఊరపందివలె బలిసి- గంగిరెద్దువలె బొంతలు మీద వేసుకున్నావు. చూస్తే వర్తకునివలె నున్నావు. యెర్రనియేగాని లేకుండా ఎందులకు వచ్చితివి. మాకేమి మడులున్నవనుకొన్నావా? మాన్యాలున్నావనుకొన్నావా? మాకు వర్తకాలా! అమ్మకాలా! వట్టిచేతులతో చెవులుకోసినకుక్కవలె పరుగెత్తుకొని ఎప్పుడూ రావుగదా!- రావుగదా!- (కొట్టుచున్నాడు.)

దమ—బాబూ! కొట్టకు- కొట్టకు- అదిగో కొట్టకుమనగాను—

రేచు—(చెవులుపట్టుకొని సాగదీయును) ధన మెక్కడ దాచితివో చెప్పు—చెప్పకపోయితివా నీ చెవు లూడదీయుదును.

దమ—ఇదిగో- చెప్పులుమాత్రము వదలు- సావకాశంగా చెపుతాను.

రేచు—(వదలి) ఇప్పుడు చెప్పు. పారిపోయితివా- పాతరనేయిం
చెదను- జాగ్రత్త

దమ—నీతోడు- నాతోడు- భూమితోడు- ఆకాశంతోడు- నాదగ్గర
దమ్మిడి యైన లేదు. కావలసియుంటే సోదా చూచుకో.

రేచు—(సోదాచూచి) ఇంటివద్ద నేమైన వున్నట్లైనా?

దమ—ఆ- కావలసినంత యున్నది. నేనున్నయింటిలో ధనము లేదని
యెట్లుబద్ధ మాడగలను ?

రేచు—నాకు ధనమిమ్మని యొక చీటి వ్రాసి యిమ్ము. తెచ్చుకొందును.
వ్రాయకపోతివా- చంపెదను.

దమ—(తనలో) నాకక్షరము లేరావే? ఎట్లు వ్రాయగలను. వీనికిమా
త్రము వచ్చునా? అక్షరములే వచ్చిన వీ డీదొంగపనులు
చేయనేల? (ప్రకాశము) వ్రాసి యిచ్చెదను. తీసికో!- నూఱు
రూపాయలు చాలునా?-

రేచు—నాకు బోడిబాపనివాడికి చేసినట్లు దానము చేసెదవురా పిసిని
గొట్టుపీనుగా ? ఐకువందలు వ్రాసెదవా?—అడకత్తెరలో
నొక్కి- చంపనా?

దమ—(తనలో) సన్న్యాసి సన్న్యాసి కలిసిన బూడిద రాలినదట నా
వద్ద నేమో యున్నదని వీని భ్రమ—సరే! ఆ బెట్టుసరి
పోగొట్టుకొననేల? (ప్రకాశము) బాబూ! కొట్టకు- అట్లే
వ్రాసెదను. ప్రాణములతో మాత్రము వదలు—

రేచు—సరే! నాకే అపాయమూ రాకుండా వ్రాయి- చదువుకొం
దునుసుమా!

దమ—సరే! ఈమాటతో వీని కక్షరజ్ఞానము లేదని పూర్తిగా తెలి

సది. (పరికాళము) మరి యెక్కడ వ్రాసియిచ్చాను? నావద్ద నిప్పుడు కలమా! కాగితమా!

రేచు—ఇదిగో చూడు, ఇందాక నీవంటి పిసినిగొట్టుపీను గొకడు దాపురించగా వానివద్ద నొక కోటుండగా లాగుకొంటిని. అందులో నొక కలము పుస్తకము వున్నవి. (కాగితములు చింపి కలముతో నిచ్చును)

దమ—(తనలో) ఏవియో నాలుగు గీతలు గీసి యిచ్చెదను. వీనినుండి బయట బడినతరువాత చూచుకొందము. (వ్రాసియిచ్చి) ఇక నన్ను వదలు బాబూ- వదలు.

రేచు—సరే- పో. (కొంతదూరము నడచి) పోసీ- ఈ యవస్థయంత యునేల? నీవే యింటికి వచ్చి యీయగూడదా! పోసీలే!- నీవు వచ్చినచో నన్ను పోలీసులకు పట్టి యీయగలవు.

(నిష్క్రమించును.)

దమ—అమ్మయ్యా! ఈ ముండకొడుకును బుట్టలో బెట్టితిని. తిరిగితిరిగి వీడు చావనీ! ఇక దొంగతనమున కొక దండము బాబూ! మా కరటకుని పసియే బాగున్నది.

రేచు—(తిరిగి ప్రవేశించి.) ఓరీ! ఉండుండు. నాకొక సంశయము తోచుచున్నది. నీవిందు వ్రాసిన యిల్లు, వీధి సరిగా నున్నదో లేదో నాకేమి తెలియును. నేను కనుగొని వచ్చువరకు నీవిచ్చట నే యుండుము. అబద్ధమగునేని నిన్ని చెట్టున కురిదీసెదను.

దమ—నిజమే- బాబూ! నిజమే- నీవు చచ్చినంతొట్టు- నన్నుచంపకు.

రేచు—నిజమయిన నిన్ను వదలుదునులే!- నీకేమియు భయములేదు. నిన్ను కట్టిపడవేసెదను. (త్రాటితోకట్టి నిష్క్రమించును.)

దమ—వంగలేనివాడు- వల్లకాటికి బోయినా మంచిదిగాని దొంగలలో కలవకూడదురా బాబూ! నాలాటి సోమరిపోతుల కొఱకు తం

జాఫ్ఫూరిసత్రి ముండగా నే నిట్లు బయలుదేఱ నేల? నాచావు నేడు తప్పదు. కరటకా! నీమాట వినకపోతినిరా బాబూ!

[పగటిచుక్క ప్రవేశించును.]

పగ—ఛీఛీఛీ!- ఎక్కడ తిరిగినా- ఎర్రనియేగాని దొరకలేదు—సరి కదా! ఎర్రనిపడుచైనను కనపడలేదు. ఇంత పాడురోజిదే గాని యింకొకటి లేదు. పెండ్లో పెండ్లో యని నే నేడ్చుచుండగా, దొంగతనమో, దొంగతనమో యని యీ ముండకొడుకులు నన్ను మరింత యేడ్పించుచుండిరి. ఏమహానుభావులైనా, నాకు కూతురు నిచ్చి పెండ్లిచేసి యిల్లటముంచుకొన్న యీదొంగ తనము మాని సుఖపడుదును.

దమ—(తనలో) అదుగో!- ఇందాకటి పెండ్లిపిచ్చిదొంగ వచ్చినాడు. ఇప్పుడొక పెద్దకపటము పన్ని యీ చెర తప్పించుకొందును. (ప్రకాశముగా) నాకు పెండ్లి వద్దు- నాకు పెండ్లివద్దు - నాకు పెండ్లివద్దు—(ఏడ్చుచున్నాడు)

పగ—ఎవడవురా? నీవు- ఇటుచూడు.

దమ—ఊ- ఊ- నాకు పెండ్లివద్దూ -

పగ—ఓరీ- మొద్దూ- జవాబు చెప్పవేమి ? నీ కీ బలవంతపుపెండ్లి యేలవచ్చినది?

దమ—బాబోయ్- నాకు పెండ్లివద్దు- అమ్మోయ్- నాకు పెండ్లివద్దు- నాకుపెండ్లివద్దు- నాకు పెండ్లివద్దు- ఊ- ఊ- ఊ—(పెద్దగా ఏడ్చును.)

పగ—(దమనకుని తలపట్టి పైకెత్తి) ఎవడవురా నీవు ? చెప్పెదవా ? చంపుమందువా?

దమ—(తలయెత్తి) మీ రెవ్వరు బాబూ ! మామామ పంపలేదు గదా !

పగ—నీకేల పెండ్లివద్దు ?

దమ—వద్దుబాబూ! నాకుపెండ్లివద్దు—నాకుపెండ్లివద్దూ—

పగ—తోకతెగిన నక్కవలె కేకలువేయుట మానవా ? చావగొట్ట వలెనా? నేను నీ మామపంపగా రాలేదు. నీ వెవడవు? నీ కీపెండ్లియేమి? పెండ్లికొడుకువగు నీ కీ కష్టమేమి ?

దమ—చెప్పుమందువా బాబూ! నాకు పెండ్లి వద్దనుచుండగా మా బాబు మా మామ కప్పగించి పోయినాడు. మా మామ న న్నిక్కడకట్టిపడవేసి పెండ్లికూతురిని తీసికొని వచ్చుట కూరిలోనికి వెళ్ళినాడు. ఒక గడియలో వచ్చును.

పగ—నీవేల పెండ్లివద్దంటివి ?

దమ—నాకు పెండ్లామును చూచిన దయ్యమువలె కనబడును. నాకు పెండ్లివద్దుబాబూ! పెండ్లివద్దు.

పగ—అట్లయిన నా కాపెండ్లి చేయించెదవా ?

దమ—ఓ నిముసములో నీకు పెండ్లియగును. నాకట్లు విప్పితివేని నిన్ను కట్టి యిక్కడ నుంచెదను. మామ వచ్చినప్పుడు నాకు పెండ్లి వద్దు-అని యేడ్చుచుండుము. అంతే, నీకు పెండ్లిచేయుదురు.

పగ—సెబాస్. ఈ యుపాయము బాగున్నదిరా! నిజముగా పెండ్లి యగునా?

దమ—ఓ- నిజముగానే పెండ్లియగును.

పగ—మరి నన్ను గుర్తుపట్టి పెండ్లికొడుకునుకానని విడిచిపోదురేమొ!

దమ—గుర్తింపలేరులే! వాండ్రు నన్నునయితము బాగుగా చూడ లేదు. నీ కెందులకు? నాకు పెండ్లివద్దని యేడ్చుచుండుము. పెండ్లి చేసెదరు. ఏడ్వకపోయితివా- ముప్పు వాటిల్లును.

పగ—బాగుగా నేడ్చెదను. శోకములు దీసెదను. పోనీ! ఎందుకయినా

మంచిది. మొగము కనుబడకుండ మొగముపై నొకగుడ్డ కప్పుము.

దమ—నీయిష్టమువచ్చినట్లు చేయుదును. ముం దీకట్లు విప్పుము.

పగ—(కట్లువిప్పగా దమనకుడు వానినిగట్టి గుడ్డ కప్పును.) ఇక నీవు శీఘ్రముగా నిక్కడనుండి వెళ్లు.

దమ—చావు—ముండకొడుకా! చావు. (నిష్క్రమించును.)

[రేచుక్క ప్రవేశము.]

రేచు—(తనలో) ఎంతమోసగించినాడురా యీదొంగ గాడిదెకొడుకు! వీని నీచెట్టు కురిదీసినను పాపములేదు. ఏడీవాడు- ఇదుగో! ఇంక నిక్కడనే యున్నాడు. (కొట్టుచు) దొంగముండకొడుకా! నన్ను మోసగించితివా? నిన్ను చంపెదను.

పగ—(ముసుగులోనుండి) నాకు పెండ్లివద్దు—నాకు పెండ్లివద్దు— (ఏడ్చును)

రేచు—ఛీ! ఛీ! నీకు పెండ్లి యేమిరా? దొంగా! చావు-చావు- నీ కిదే పెండ్లి. (కొట్టును)

పగ—నాకు పెండ్లి అక్కరలేదు. నాకుపెండ్లి అక్కరలేదు. (ఏడ్చును)

రేచు—అరే! ఎవడువీడు? కంఠస్వరము వెనుకటిదిగాదే? ఎవడవురా నీవు?

పగ—నాకు పెండ్లిఅక్కరలేదు.

రేచు—పగటిచుక్కా!

పగ—నాకు పెండ్లి అక్కరలేదు. నాకు పెండ్లి అక్కరలేదు.

రేచు—పగటిచుక్కా! ఇదిగో! నేను.

పగ—రేచుక్కా!

రేచు—(ముసుగుదీసి) ఓరి నీవటరా! నిన్నెవ్వరు కట్టినారు? నీకు పెండ్లి యక్కరలేకపోవుటయేమి? పిచ్చిపట్టినదా!

పగ—పిచ్చి కాదంటరా! పెండ్లి అగును. నీవిక్కడ నుండకు. వెళ్ళిపో-ముసుగు బాగుగా కప్పు.

రేచు—ఛీ! ఛీ!! వెర్రిగాడిదకొడకా! వాడేడిరా! నేను కట్టి పడవేసినవాడేడి?

పగ—నీవెవ్వరిని కట్టితివిరా?

రేచు—ఒక బాటసారి నిక్కడ కట్టి వేసితినిరా!

పగ—నీవా! కట్టినది?

రేచు—అవును.

పగ—అన్నా! మోసము చేసినాడురా గాడిదకొడుకు! కట్లు విప్పుముందు.

రేచు—(విప్పి) ఏమిచేసినాడు? నన్ను మోసపుచ్చినాడు. ఇంటికి డబ్బునకు చీటి వ్రాసినాడు. ఇల్లు లేదు—వల్లకాదు లేదు.

పగ—పెండ్లి వద్దని ఏడ్చుచుండినచో తనమామవచ్చి పెండ్లి చేయునని బొంకినాడురా! నేనాశపెట్టుకొని యిట్లేడ్చుచుంటిని.

రేచు—ఓరినాగన్నా! వానిబుట్టలో పడితివా!

పగ—ఓరిపెద్దమ్మా! నీవు పడలేదటరా!

రేచు—వాడెవడో దొంగలమిండడురా!

పగ—వాడు దొరకిన నేమిచేసెదనోచూడు.

రేచు—సరిలే!-ఎవరితో నీమాట చెప్పకొకు. పద పద.

పగ—నీవును చెప్పకొకు—పదపద.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

5 రంగము:—మైరావణుని గుహ.

మైరా— (అనుబంధము 8)

పరివారములారా! నేటిదనుక నాదురాత్ముడగుమనవైరి జాడ రవంతయైన నెఱుఁగరాకున్నను. ఏమిచిత్రమిది ?—వాఁడెంతటిఘటికుఁడైననై యుండు—ఎట్టికట్టడిపనులకైన వెరుదీయనిదిట్టఁడైనఁ గావలయు. భయానకంబగు-మైరావణగుహాంతరాళము నేమి ? నిర్భయంబుగ నుక్కండు ప్రవేశించి యొంతెంతటి కార్యంబులనైన నాచరించి మనచేఁ జిక్కకుండ దక్కుటేమి? దినదినంబును మనధనంబు క్రమంబుగ నదృశ్యంబగుచున్నది. ఇందులకు మీరేప్రతిక్రియయుఁ గావింపలేదు. మనధనంబునపహరించి మనగుట్టు వెలిబెట్టిన కట్టడింబట్టి గిట్టింపలేని-దిట్టతనంబు చచ్చిన పట్టిశవాకారంబులగు మిమ్ముఁగాంచిన నాకోపంబు మితిమీఱుచున్నది. నే నిందుల కేమిచేయుదును. మీ తెలివిలేమికి నిందింపనా ? మనదురదృష్టంబునకు వగతునా ? ఓహో ! ఏమిది ? నాచండశాసనంబు నేఁడు మండిపోవునా ? ఆదుండగీడు నిందు ధనవంతుఁడై యీగండరగండని మైరావణుని చేతఁబడక-ఖ్యాతినంది జీవింపఁగలఁడా ? పరిజనంబులారా! దీని కేదిమార్గము? ధనహీనంబగు నీగుహాం దిలకించినకొలందియు నామనం బతిడోలాయమానం బగుచున్నది. (అనుబంధము 20)

పరిచరులారా ! సావధానముగ వినుఁడు.

సీ. కందుకంబులఁ జేసి గ్రహముల నాడింతు
తారకాగణమెల్ల తల్లడిల్ల
సోమసూర్యులఁ బట్టి క్షోణిపైఁ గొట్టెద
కదలి దిక్కులు గడగడ వడంక

పాశంబుతోఁ జోరపతిని బంధించి యీ
మన్కాని నుంతు సంరతుకునిగ
మానసంబున కనుమానంబు గల్గిన
బలియిత్తు కాళి కవ్వారినెల్లఁ
చండశాసనరూపభీషణుఁడ నైన
నేనె మైరావణుఁడ నైతినేని వినుఁడు
పట్టిపాలార్తు నాశత్రుగు ట్టుటింగి
నన్ను మీఱినవాఁ డిల నున్నవాఁడె.

మీలో నెవ్వఁడైననెక్కండు సంపూర్ణప్రయత్న మొనర్చి తేఁగలవాఁడున్నచో ముందునకు వచ్చి నిలువుఁడు. లేనిచో నేనే స్వయంబుగ నరుగువాఁడ! నాపగవానిని గనిపెట్టిన మగవానికి సాధనమున సగపాలొసంగెద. వింటిరా?

(అందఱు ఒకరిమొగ మొకరు చూచుకొందురు)

పగ—స్వామీ! ఈదాసుఁడు సిద్ధముగ నున్నాఁడు.

మైరా—సెబాస్! పగటిముక్కా! ఇందఱిలో నీవు నామనస్సునకు నచ్చినవాఁడవు. నీవు నాపగవానిని బరిమార్చిగాని, పట్టి తెచ్చిగాని, నామనంబునకుఁ బ్రీతిగొల్పుదువేని—సాధనమునం దర్ధమొసంగుట నిజము కాని, లేకున్నచో నేమగునో యెఱుఁగుదువా?

పగ—నాశరీరమును రెండుగా చీలి యీగుహాకు వ్రేలాడదీయుఁడు స్వామీ!

మైరా—సెబాస్! ఎఱుంగుదువుకదా! అంతపనియుఁ జేసితీరువాఁడను సుమా! ఇఁక పొమ్ము. జాగరూకుఁడవై మెలంగుము.

పగ—చిత్తము. స్వామీ!

మైరా—లెంకలారా! మనపగటిముక్క మిగుల జాగరూకతగలవాఁడు.

కావున నింద ప్రమత్తుఁడు కాఁడు. మన మది కానందము కల్గు గాక ! మన మింక మనపనులపై నరుగుదము. రండు.

(అనుబంధము 8)

(నిష్క్రమింతురు.)

6 వ రంగము.

[వీధిలో జంబూకుఁడు ప్రవేశము.]

జంబూ—వహ్వా! వహ్వా!!- ఈవేళ నేను లేచినవేళావిశేష మేమోకాని- లెక్కలేనిధనము దొరికినది- అదృష్టగుప్తుఁడు చేసినపని న్యాయమైన నాకేమి!- అన్యాయమైన నాకేమి? ఆతడు నూనెబుంగ యని ఎంతబొంకు బొంకినను- నేనది చీల్పబడి రెండు తునకలయినశవమని గ్రహింపకపోలేదు. శవమైన నేమి !- ఏమైన నేమి ? నాడబ్బు నాకుదొరికినది. వహ్వా ! వహ్వా ! నా అదృష్టము.

[పగటిచుక్క ప్రవేశము.]

పగ—వీడెవ్వడో ధనలాభము గల్గినవాని చందమున గంతులు వేయుచున్నాఁడు. వీనియానందమున కేదియో కారణ ముండకపోదు. ఏమోయితాతా ! ఏమి గంతులు వేయుచుంటివి ?

జంబూ—పైసా-పైసా-పైసా
పైసా-పైసా-పైసా
మోదకరీ పైసా-
ఆనందకరీ పైసా-
ఎంతో భ్రాంతిఁ గలిగించెన్
పైసా-పైసా-పైసా- (ఎగురుచుండును.)

పగటి—(తనలో) ఎవరో యీబీదముసలివానికి కష్టపడకుండ ధన మిచ్చినారు. ఊరకడబ్బిచ్చుటకు పూరివా రచ్చియున్నారా ?

ఇందేదిరో గూఢతంత్ర ముండవలెను పీడు దర్జీవాడని నాకు జ్ఞాపకము. ఒకవేళ నాశవమును పీనిచే కుట్టించియుందురేమో! (ప్రకాశముగా) తాతా! పైసాయనుచున్నావు? పచ్చుబడినదా వ్యవహారము.

జంబూ—ఎవడవోయ్ నీవు—పచ్చుబడక నాకేమిక్కొరత? రెండుతో ళ్లుకుట్టి రెండువేలు సంపాదించినవా డెవ్వఁడు నాకన్న?

పగ—(తనలో) ఆ! నాఅంచనా సరిపోయినది. దారికివచ్చుచున్నాడు. (ప్రకాశముగా) ఛీ! ఛీ!! ఇందుకే పైసాపైసా యని ఎగురు చున్నావా?—తాతా! ఆమహాదాత యెవ్వఁడో? రెండు తోళ్ళు కుట్టించుకొని రెండు వేలిచ్చినాడు. అవి చచ్చినశవము తోళ్ళేకాదా! తాతా!

జంబూ—అవును. చచ్చినశవముతోళ్ళే!- కాని నీవాదాతను మెచ్చు కొనకున్నావేమి? అంతపైసా యిచ్చినవా డామాత్రపు పని చేయింప డనుకొంటివా?

పగ—దాతయైనవా డూరకే యిచ్చినగదా- గొప్పతనము! కూలీ యిచ్చినాడన్నమాట

జంబూ—కూలీ రెండువేలిచ్చెదరా!

పగ—వెధవడబ్బు—డబ్బు మనలగణించెనా? డబ్బును మనముగణిం చితిమా! ఇదిగో!—ఇదేమో కనబడుచున్నదా!

జంబూ—(తెల్లపోయి) ఏమిటిది?-వేయిరూపాయల కాగితము. నేను లేచి నక్క నేమాత్రమో తొక్కితిని. అయినా యిది నాకెం దులకయ్యా! వద్దు-వద్దు (చేయిసాచును)

పగ—(చేతిలోఁబెట్టి) తీసికో- తీసికో- తాతా! దానమనగా నేమో తెలిసినదా!—యిప్పుడు—పనిచేయించు కొనకుండ యిచ్చి నది దానము. ఇప్పుడు సావకాశముగ మాటలాడుము.

జంబూ—సెబాసురా బాబూ! మంచిదాతవు నీవు. ఛీ! ఛీ! మురుగు కంపుగొట్టు త్రోళ్లు కుట్టునప్పటికి నాముక్కులు బ్రద్దలయిపోయి నవి. వాని దొంక దానమేనా!

పగ—ఎవడుతాతా! వాడు ?—

జంబూ—వానిపేరు నాకు జ్ఞాపకము లేదోయి నాయనా!—ఆచతురకు వాని కేదోయున్నదని నానమ్మకము.

పగ—ఆచతుర యెవ్వరు ?—

జంబూ—వారియింటనున్న యెర్రిటిపిల్ల—పొట్టిపిల్ల—గట్టిపిల్ల—

పగ—వారియిల్లు చూపెదవా ?—

జంబూ—చూపెదనుకాని, ఆచతుర నాకండ్లకు గంతలుగట్టి తీసికొని పోయినది. నీవు అట్లే తీసికొనిపోయితివా చూపెదను.

పగ—(కండ్లకు గంతలుకట్టగా జంబూకుడు నడుచుచున్నాడు.)

జంబూ—ఆ- ఇక నిక్కడ నిలువుము. ఇదే యిల్లు.

పగ—(గంతలు విప్పును.)

జంబూ—ఇక నేను వెళ్ళెదను. (నిష్క్రమించును.)

పగ—ఇప్పటి కిల్లు కనుగొంటిని. కానిమ్ము. వీనిని హాతమార్చి-మాదొర చే బహుమతి నందకుందునా?- ఈయింటి కొక గుర్తు వేసికొని—చని—మాదొరయగు మైరావణునితో చెప్పెదను.

(ద్వారమునకు + గుర్తు వేసి చనుచున్నాడు.)

[చతుర ప్రవేశము.]

చతు—ఎవ్వడో యొక్కటక్కరివచ్చి యీకవాటంబులపై గుర్తుల నిడి చనినవాడు. సందేహము లేక యిది యాపందలపనియే కాని వేఱు కాదు. అన్నన్నా! ఎంతమోసము. ఇంకను మమ్ము వెంటాడిం చుచునే యుండిరి గావలయు. ఇక జాగరూకతతో నుండకున్న నెంతేని వంతగలుగకపోదు. ఈహంతకులు మాపైనింతపంతము

బూనియుందురే!—కానిమ్ము. ఈచతురకడ వీరిచాతుర్యంబు చెల్లునే?—మచ్చుమందులు చల్లి యచ్చిక బుచ్చిక తనంబు నెరపి—పచ్చెపుదొంగతనంబు సేయు చచ్చువాగమ్ములగు నీతచ్చనకాండ్రు నేనంతటి తరువాలంజిక్క-మనని తలంచిరి గావలయు—ఈవార్త సత్వరంబుగ వామనోహరుఁడగు నదృష్టగుప్తున కెఱింగింతునా!—ఏల? తొందరపడ నేల? అంతవఱకు వచ్చినఁ జూచుకొందము. ఇప్పటికి దీనికిఁ బ్రతిక్రియ చేసిన జాలును. వీరు మాయిల్లు గుర్తింపకుండ నీవీధిలోని గృహంబులకెల్ల నిటులే గుర్తులనిడి చనియెదఁగాక! ఆవల వీరలే చతురసాహసంబు చవిజూతురు. ఎప్పుడో యొకనాఁ డీతులువలెల్ల నాకటారికి గుఱికాకుందురా! ఇంతవఱకు వచ్చిన దంతవఱకు రాకుందునా!—చూచెదనుగాక—తొందరయేల?—

(అన్నియిండ్లకు + గుర్తులు వేసి నిష్క్రమించును.)

(తరువాత మైరావణుని గాని, పగటిముక్క- వచ్చి పలుగుర్తులు గని మోసపోవును. ఇరువురు నిష్క్రమింతురు.)

ఇది పంచమాంకము.

ఆలీబాబా

అను

అదృష్టవిజయము

షష్ఠాంకము.

1 వ రంగము:—మైరానణుని గృహము.

మైరా—పరిచరులారా! ఆగ్రామమ్మును బట్టియిచ్చెదనని నన్ను వంచించిన యీగ్రామమ్మునబట్టి యుండియుండు. చండశాసనుండగు మైరానణుని కార్యమున్న పిన్నాట యెఱుఁగకొంటిరా?- రోషంబున రగిలి పొగలు నామనంబునఁ గోపంబు మితిమీఱఁ బొనిచ్చినవాని నిల్లె సంహరించెదనని నమ్ముఁడు. మఱియు కరవాలమ్మున కఱుస్కం-దెగనఱికెద. మీకు శక్తియున్న వచ్చి ముందు నిలువుఁడు. వ్యర్థులరైతిరేని మిన్నకుండుఁడు. నిరర్థకప్రలాపంబుల పల్కి-ప్రాణంబులపైకి దెచ్చుకొనకుఁడు మీరందఱు వ్యర్థులైతిరేని-నేనొక్కండ నాపాపాత్ముం బరిమార్చెదను. తైలవ్యాపార వేషంబున నే నాపల్లకుని గృహంబునఁ జొచ్చి నమ్మకంబున నడురేయి వానికంఠ ముత్తరించెద. నలుబది నూనెబుంగలను జాగ్రత్తపఱచి యుంచు మీరు గుప్తముగ దాగియుండుఁడు. నేను సౌజ్ఞయొనర్చుటానవాలుగా బయలుదేఱి వానిగృహం

బెల్ల పీనుగ పెంటలుగాఁ జేసి పగ దీర్చుకొందము. ఇందు మీా రశ్రద్ధఁ జూపుదురేని మీా ప్రాణంబులు మీావి కావని యెఱుంగుడు. వానికి నేఁడు కాలము సన్నమయ్యె- కానిచో, పెద్దపులి మీాసంబులతో నుయ్యాలలూఁగఁదలంప వానికెంత సాహసము? కాలాహినికడ కాలఁదన్నిన మండుకము ప్రాణానిలంబులు నిలచు ననియే తలంచెగా!—ఇదే దారుణంబుగ నీమైరావణ సింహంబు బయలుదేఱె—ఇఁక నామార్గము నిష్కంటకంబు గావలయు! లేదన నేఁజావవలయు'—రెండే మార్గములు.

సీ. కాంతుఁగా? భయదనిర్ఘాతాహతంబునఁ
బ్రాణముల్ నిలుపుపాత్ర్యు డెవఁడో?
చూతుఁగా? సింగంబు మూతిమీాస
ముల నుయ్యాలలూఁగఁదలంచుకూళ యెవఁడో?
కందుఁగా? శమనుని కాలదండముతోడ
నయ్యాటలాడు నాజాల్మఁ డెవఁడో?
పొడగాంతుఁగా? లోకలవియదావాగ్నుల
నరచేత నిడనెంచు నధముఁ డెవఁడో?
మహిని త్రిపురారి ముక్కంటి మంటనంట
గాదలంచిన యధముని గాంతు నెవఁడో"
జగతి మైరావణుని గర్వశత్రు వైన
ఖలుని మరణంబుఁ గాంతు నాకన్నులార !!

చ. లయమయినన్ సరే- నిజకులంబు వినాశము నందినన్ సరే-
రయమున శత్రువర్గము-భరంబున పైకొనివచ్చినన్ సరే-
జయజయనాదము ల్చెలిపి సన్నుతి మీారలు సేయుచుండ నీ
భయదకరాళఖడ్గమునఁ బట్టి వధించెద వాని శీర్షమున్.

రే!- పగటిచుక్కా! నీకాయుర్దాయము చెల్లిపోయినది. రే!

రేచుక్కా! రే!— మారీచా! మీరిరువురు వీనికంఠము నుత్తరింపుఁడు. ఈవ్యర్థుండు మన వైరిగృహంబుఁ జూపింతు నని, నన్నుఁ గొనిపోయి—తానిడిన, శ్వేతచిహ్నంబులు పలు గృహంబుల నుండుటఁ దత్తరపడి, నన్నుసయితము నిరర్థకుని గావించె—ఇఁక వీని క్షమించుటకల్ల—వీని యమపురికంపి నన్ను వేగముగఁ గలయరండు; పొండు. మిగతపరివారము లనం తరకర్తవ్యముం బరికింప నరుగుదము. నాళోరంము

[అనుబంధము. 8)

(నిష్క్రమింతురు.)

2 వ రంగము.

అదృష్టగుప్తునియిల్లు.

[చతుర, అదృష్టగుప్తుఁడు ప్రవేశింతురు.]

చతు—చూచితిరా దేశ మెట్లుమాఱెనదో!

సీ. బహుధనార్జక మైనబ్యారిష్టరీపని
          యైన తృణంబుగా నవలఁద్రోసి
దీపితామూల్యవిదేశవస్త్రంబుల
          వందఁగాదిగ భస్మమందఁ జేసి
కులకాంతల శరీరముల నున్నమణిభూష
          లను స్వరాజ్యనిధి కర్పణముఁ జేసి
హోదాలు బిరుదుల కుద్యోగములకు శా
          శ్వతరతిగా జలాంజలి యొసంగి
స్వార్థమును రోసి సకలసౌఖ్యములు బాసి
సరిగ మోకాలు దిగని వస్త్రంబు గట్టి

చలికి నెండకు జంకక శాంతమూర్తు
లై ప్రచారకు లైరి మహాత్ము లిపుడు.

అదృ—ఇప్పుడే యనుమాటయేమి? మన భారతీయులకు దేశభక్తి యెంతప్రియమైనదో రాజభక్తియు నట్టిదే. వెనుకటి యైరోపా మహాసంగ్రామమునందు—

సీ. రాజాధిరాజు లరాతిభంజనబాహు
బలచమూనివహంబుఁ బంపినారు
ధనశాలురగువా రుదారభావమున, శా
శ్వతయుద్ధనిధుల నొసంగినారు
సీదలు చెంబుతపేలాలఁ దెగనమ్మి
యుద్ధఋణంబుల నొసఁగినారు
చంటివారైన, వారెంటరీపనులకై
గురుభక్తిఁ దమయంత నరిగినారు
భారతీయు లంచితరాజభక్తిచేత
చేతనైనంత సాయంబుఁ జేసినారు
తమకు విజయము హైందవోత్తములకతనఁ
గలిగె నని యాంగిలేయు లే పలికినారు.

చతు—ఏమిలాభము? "ఏరుదాఁటి తెప్పఁదగులవేసి" న చందమున, నీవిశ్వాసమేకదా యిప్పుడు మఱువఁబడినది!

అదృ—ఏదిమఱువఁబడిననేమి? ఉద్యమము యుక్తరీతిసాగినచో ఫలితము చక్కఁగనే పరిణమించును.

చతు—కాంగ్రెసుసభలవలన కావలసినంత యట్టహాసమేగాని, ఫలితమేమైనఁ గలుగుచున్నదియా?

అదృ—మనవారిస్వలాభపరాయణత నశించిననాఁడు ఫలితమునకేమి? అదిగాక దేశమున దుర్భిక్షమున్నపుడు, ప్రజలు బలవంతముగ

కాని సలుగా కేమగుదురు? కడుపుగాలుచున్నపుడు స్వార్థభావ మెట్లుచావఁగలదు?

చతు—పూర్వ మింతకన్న పంటలు విశేషమైయున్నవా? అప్పుడు లేసి దుర్భిక్షమున కిప్పు డేమి కారణము?

అదృ—వెఱ్ఱిదానా! అదికాదు కారణము? పంట లిప్పుడును పండుచునే యున్నవి కాని—

సీ. మనధాన్యమును దూరమున కెత్తుకొనిపోవఁ
గా "రయి" ళ్ళమరిన కారణమున
క్షణములోపల ధాన్యమును బియ్యముగమార్చి
యందించు "ఫ్యాక్టరి" లమరుకతన
పిలచిధాన్యమును దంపించువారలు లేక
కూలీలవృత్తులు కూలుచుంట
ప్రతిదినంబును నెగుమతులచే మనదేశ
మందు ధాన్యాభావ మౌటచేత
పండుధాన్యమెల్ల పరదేశములఁ జేర
ఘనదరిద్రితాంధకారపటలి
భరతరాజ్యమెల్ల బంధురమై క్రమ్మె
నెనరె దాస్యదీప మొకటి మనకు.

చతు—ఇదియాకారణము! అట్లయిన నీఫ్యాక్టరీలు లేనిచో మనధాన్య మెచ్చటిదచ్చట కదలకుండనుండుటచేత దేశము ధాన్యసమృద్ధమై యుండుటయేగాక దంపుళ్ళకూలీలు దరిద్రమునఁ జిక్కకుందురు గదా!

అదృ—ఇప్పుడు దేశమున వెలసిన ఫ్యాక్టరీలసంఖ్యకు మితియున్నదా? కుక్కగొడుగులవలె నూరికి నాలుగుబయలుదేఱినవి. పెద్దపట్టణములందు లెక్కయే లేదు. ఒక్కదానికిని పూర్ణమైన లాభము

పూర్ణానుస్వారమే! ఒక్క సంవత్సరము పంటలు లేకున్న నీ ఫ్యాక్టరీలలో దీపము పెట్టుటకైన దిక్కుండదు—మన దేశమున నేడిమూచిన వేలము వెఱ్ఱియే. మనధనమును, బలమును నశించుటకు విదేశవ్యామోహమే పరిపూర్ణమైన కారణము!

సీ. పంచాయతీసభల్ పరికిమాలిన వౌట
కోర్టులు ధనమెల్లఁ గొల్లగొనియె
కాఫీహోటళ్ళపైఁ గాంక్ష మిక్కుటమౌట
నారోగ్యసౌభాగ్య మంతరించె
పలురకంబులధూమపానముల్ వెలయుట
విషపానమే మహాప్రీతియయ్యె
సెల్ఫుషేవింగుచేత సంచితమగు లో
మనమతాచారముల్ మంటఁబడియె
నాకృతులు హూణ పద్ధతిననుకరించె
విప్రులకుఁ గ్రైస్తవులకు వేషభాష
లందు నడపడిని భేద మెందు లేదు
హూణనాగరికను మీరుచుంటచేత.

మనము దేశముం దలంచుకొని లోలోన విచారించుటకొఱకే సరిపోవుచున్నది. ఆచరణము శూన్యమయ్యెను.

చతు— ఇప్పుడు మనపాలకులనే మనము రక్షించుకొనుట కష్టముగ నున్నది. మన మాచోరులవని తీర్పున పిదపఁగదా దేనినైన నాలోచింపఁగలుగుట!

అధ్య— అతివా! మనల నామొక్కడిరక్కసు లేమిచేయఁగలరు! నీవు వారి కేలభీతినందెదవు? అంతగా వారు మనపై కెత్తివచ్చిన రానిమ్ము. ఈక్షణంబున వారిని రక్షకభటుల కప్పగింతుము.

చతు— ఆర్యా! ఆధనాపహర్తలు మనపై బహిరంగంబుగ నెత్తివత్తు

రని తలంచితిరా? గూఢమార్గంబునఁ గనులుగప్పి గంతలు గట్టి మరలఁ బరిమార్పదలంచుచున్న యీ మోసగాండ్రను గాసిలఁ జేసినఁగాని నాప్రాణికూరట గలుగదు. సంశయావస్థలందు భరతదేశోద్ధరణ మేమిచేయగలము? ఆనాఁడు మనకవాటకుల కుఁ దెలిగుబ్బు విడి చనినచోరుఁడు తనయజమానునితో మరల వచ్చి నామోసంబున కాయాసమంది, విఫలుండై చనుట మఱచితిరే!-మరల నెప్పటికైనఁ బగఁబూనిన తాఁచుపామువలె నాపాపి తనకోపంబుఁ దీర్చికొని మనకు సంతాపముం గూర్పకపోఁడు.

[కరటకుఁడు ప్రవేశము.]

కర—దండాలు బాబూ!

అదృ—ఏమిరా యది?

కర—నూనె లమ్మే లబ్బసాయెబాట స్వామీ! నలబై నూనెబుడ్లు దెచ్చినాఁడు. మీ సాప్రకారింట్లో వున్నాడాలని అడుగుతున్నాఁడు తన్ని తగిలేద్దునా- రానిద్దునా? సెలవేంటి బాబూ!

అదృ—ఏమి!,.........నూనె వ్యాపారముచేయు లబ్బిసాహెబా! చతురా! ఇదేమైయుండును.

చతు—ఎవ్వఁడో నియన్నగారినాటి వర్తకుఁడైయుండును. అప్పుడనేకులు వచ్చుచుండెడివారు.

అదృ—సరే! నీవు లోనికరుగుము. కరటకా! వానిని రమ్మనుము.

కర—చిత్తం బాబూ!

(నిష్క్రమింతురు.)

చతు—(తనలో) ఇదేదియో మోసంబు నామనంబునకుఁ దోఁచుచున్నది. చాటుననుండి వీనిచర్యల గనిపెట్టెదఁగాక!-(చాటున నుండును.)

[వర్తక వేషమున మైరావణుఁడు ప్రవేశము.]

మైరా—అయ్యా! నమస్కారము. మా మిత్రుఁడు లోభగుప్తుఁ డెక్కడ?

అదృ—తమ రిం దాసీనులు గండు. అయ్యా! తమరు మా సోదరుని మిత్రులని వినుట కెంతయు నానందమయ్యె!

మైరా—తమ రాతని సోదరులని తెలియుట నాకును మనోరథ మీడేరి నటుల మనం బలరెను. అయ్యా!- అతఁ డెక్కడ?

అదృ—తమ రింకనచ్చి చిరకాలమైనదని తలంతును.

చ. పురుషః కీర్త్య ఘేము నెద ? పూజ్యుఁడు నాయకుఁ డుంక కాలపా
గురుతం వ్యాధిపీడనలకుం గుఱియై మరణంబు నందె నీ
సరి కొకమా సపూర్వమున సర్వసుహృజ్జనబాధు మండలిం
బరమవిషాదభావమునఁ బాల్పడఁ జేసి దయావిహీనుఁడై.

మైరా—అకటకటా! ఎంత కష్టంబుకల్గెను. పూర్వము వ్యాపారార్థినై నే నీయూరువచ్చినప్పుడెల్ల నీసోదరుఁడు నన్ను దయఁజూచు వాఁడు. అట్టిమహాత్ముఁడు మరణించెనా?- పాపము!

అదృ—అయ్యా! అయిన నేమి?-తమ కిప్పుడుమాత్రమేల కొఱంత కల్గును. నాగృహంబు మీగృహంబుగా భావించి తమయిచ్చ వచ్చినన్నినాళ్ళు సుఖంబుగా నుండవచ్చును. తమవెంట నేదైనఁ దెచ్చియుంటిరా!

మైరా—వలుఁబడి నూనెబుంగలమాత్రము.

అదృ—కరటకా! వీరివెంటవచ్చిన నూనెబుంగలను లోన జాగ్రత్తపఱుపుము.

మైరా—అక్కఱలేదు. అవి యతిజాగరూకతతోఁ దేఁదగినవి. నేనే తెచ్చుకొందును.

అదృ—తమ చిత్తము.

మైరా—(తనలో) ఇప్పటికి వీనియింటఁ బీరము వేసితిని. ఆముచ్చు వీడేయనుటకు సంశయము లేదు. కానీ—ఈ రేయి వీని తుద ముట్టింపకపోతినా- నాపేరు మైరావణుఁడు గాదు.

(ఇరువురు నిష్క్రమింతురు.)

3 వ రంగము.

నలుబది నూనెబుంగలు గల మందిరము.

[మైరావణుఁడు ప్రవేశించి.]

హా! దురాత్మా! వంటయింటి కుందేటివలె నాచేఁ జిక్కిన నీ కింకెందుఁ బోఁగలవురా?-తులువా—నాధనంబెల్ల సాధించి, నామనంబును వేధించిన నిన్ను కసితీర గసిమసంగెద. ప్రతాపశాలి యగుమైరావణుఁడు పందయని తలంచితివో! నాగర్భశాత్రవుఁడవగు నిన్ను ఖండఖండము లొనర్చు గండరగండడనని యెఱుంగక మోసపోయితివి. జనియించినదాది యిప్పటివఱకొక్కసిచేఁ బరాభవింపఁబడని—పరాక్రమశాలినగు నేను నీ మోసంబులకు వేసరపోవుదునఁటరా!- ఖలమతీ! మందభాగ్యుఁడవగు నీ జీవితరేఖ నేఁటితో మాసిపోయినదని తలంపుము. (అటు నిటు జూచి) ఇంటియందేమియు నలికిడి లేదు. కాని యింకను సాహసింపఁగూడదు. గ్రామమున నింకను సంచలనముగా నున్నది. ఇప్పటికి వీరిని హెచ్చరించి చనియెదగాక!—రెండవయింటివాఁ డెఱుంగకుండ నీగృహ మీరేయి పీనుఁగుపెంటలతో నిండునుగాక!—నాకన్నుల కానందముగా వీరి రక్తప్రవాహములు నేలపై మడుగులై నిండుగాక!

గీ. కనుల మిఱుమిట్లు గొలుప రక్తప్రవాహ
పంకిలంబగు భూమి నీపరమనీచు

శిరము బహుశకలంబులై దొరలుచుండఁ
గనులమంటఁలు చల్లఁగాఁ గాంచువాఁడ.

(మెల్లగా చప్పట్లు జఱచి) రే!- పరిచరులారా! జాగరూకులై యుం టిరిగాదా- [బుంగలలో నుండి "స్వామీ" అనుధ్వని]

మైరా—హెచ్చరిక—మిగుల హెచ్చరిక—నేను మీబుంగలపై రాలు రుప్వ్రేటు గుఱుతుగా నెఱింగి బయటకు వచ్చి నేను శాసించిన ప్రకారము చేయువలయు. (బుంగలలో నుండి "చిత్తము" అని ధ్వని)

మైరా—ఇప్పుడు పదునొకండుగంటల రాత్రి యయినది. అదిగో! ఇంటి లోని దీప మాఱిపోయినది. ఎవ్వరో లేచిన యలికిడియు నగు చున్నది. నే నిచ్చటనుండ రాదు. సత్వరమరిగి నాశయ్యపైఁ జేర దను. (నిష్క్రమించును.)

చతుర—(దీపపుబుడ్డితో ప్రవేశము.) "హేతువు లేక తీతువు కూయ దనునట్లు" నేఁ డర్ధరాత్రిమున నింటిలోని దీప మాఱిపోవుట చూడఁగా నా కాశ్చర్యము గల్గుచున్నది. (బుడ్డి నూపిజూచి) యుందు తైలాభావమైనది. ఆ! మఱచితి. నేటి యుదయమున నొకవర్తకుఁడు నూనెబుంగలతో మాయింటి కరుదెంచెఁగదా- అందు కొంత తైలమును సంగ్రహించిన నేమిదోసముగల్గు. ఉద యమున నెఱింగించెదగాక! (బుంగలకడ కరుగును) (బుంగలలో నుండి "వేళయైనదా" అనుధ్వని)

చతుర—(ఆశ్చర్యముతో తనలో) ఏమిది! పరమాద్భుతముగా నున్న ది. ఈ బుంగనుండి మనుష్యస్వరము వినఁబడుచున్నది. ఎంత మోసము! అట్లయిన నిందున్నది తైలముకాదా! మానవులా! ఈ తైలవర్తకుఁ డాదొంగల తేఁడే యైయుండును. సందియము లేదు. ఓరీ! మోసాలమారీ!- ఇప్పుడు నాచేతఁజిక్కితి వికనీ

వెందుకుఁ బోఁగలవురా? నీ తుదముట్టింపకమానను. కానిమ్ము. ఇప్పుడు దీనికిఁ దగిన ప్రతిక్రియ చేసెదఁగాక! (తిరిగి "వేళ యైనదా" అను ధ్వని)

చతుర—(స్వరముమార్చి) మఱికొంత తడవు చననలయును. హెచ్చరిక! హెచ్చరిక!- (స్వగతం) తక్కిన బురుజులలో తెలుపు గలదో లేక నలుబదియు దొంగలతో నిండిన బురుజులేయగునో తెలియవలయు. (రెండవబురుజకడ కరిగి) "హెచ్చరిక! హెచ్చరిక! మఱికొంతతడవు వేచియుండుము" ('చిత్తము' అను ధ్వని) (ప్రతిబురుజకడ కరిగి "హెచ్చరిక!—అని చెప్పి) భళీ!— ఈ నలుబది మందిదొంగలును నాకరతలంబున జిక్కువడిరి. ఈ మాట నా యజమానున కెఱింగించి రక్షకభటుల కప్పగింతునా?—వలదు—వలదు. అట్లు గావించితినో మా యైశ్వర్యలాభరహస్యకథ యంతయు వెల్లడియై మే మిడుమలపాలగుదము. ఉదయమగుదాక నిటులే యుంచి—యజమానుఁడు లేచిన తరువాత నెఱింగింతునా!—అటులు గావించిన నీ రేయియే యీ రాత్రించరు లెంతసాహసముఁ దలపెట్టి యుండిరో!—నలుముప్పదిగురుఁ గారణంబైన యీ దొంగల గుంపు నొడిలోత్రాచుపాములవలె నింట మననీయవచ్చునా?- కానిమ్ము. సంశయింప నేల?- మా ప్రాణంబులను రక్షించుకొనుట కిప్పు డెంతటిసాహసంబైన గావింపవలసినదే!— సాహసంబని జంకక—హత్యాకృత్యమని యనుమానింపక— పాపమని భయపడక—భీకరకరవాలసహాయమున నేనే యీ నలుబదిమందిదొంగల ప్రాణంబులఁ దీసెదను. ఇంతలో నిది మాయదృష్టగుప్తన కెఱింగింప నేల?—గాఢాంధకారబంధుర యగు నీనిశారమణియే నాకు తోడగుగాక!—ప్రకృతిగంభీ

చూడగు నీకాలపురుషుఁడే నాకు సహాయుఁడు కాఁగలఁడు. మానసమా!- ధైర్యము వహింపుము. సాహసమా!—నా యందు నిలచియుండుము. కరవాలమా!—చలి- పకుము.

(అనుబంధము 21)

(కరవాలముం దెచ్చి నంబదిమాది దొంగలను పొడిచి చంపి నిష్క్రమించును.)

మైగా—(ప్రవేశించి) ఎవ్వరును మేల్కొనియుండ లేదుగదా!—ఇదియే నాతలంచిన ఘోరకార్యాచరణంబునకుఁ దగిన సమయము. నా పరివారము నింక మేలుకొలిపెదను (ఒక్కొక్క బుంగపై రాలురువ్వగా ప్రత్యుత్తరము రాకుండుటఁగాంచి) ఛీ-ఛీ-మంద మతులారా! మైమఱచి నిద్రించుచుంటిరా! పశుప్రాయులారా! ఈపెద్దనిద్దుర మీకేలగలిగెను. మీలో నొక్కరికైన మెలకువ రాదా!—జ్ఞానహీనులగు మిమ్ము మన్నింపను. (మరల రాళ్ళు విసరి ఆశ్చర్యముతో) ఏమిది? ఏదేని మోసము సంభవించి యుండునా! బుంగలలో సుస్పష్టముగ తినున్న పీరల కింత వేగిర మెట్లు మఱదెప్పెను? తప్పిన అందఱొకమారు తప్పుట సంభ వము కాదుగదా'- ఇది పరమాశ్చర్యకరమైన విషయమే!— ఆశ్చర్యమున నేల? తప్పక సందేహియో మోసము జరిగియుండునే కాని వేఱుగాదు ఈనాపరిచరు లేగతినుండిరో పరికించెదగాక! (దగ్గఱకేగి చూచి మృతిసంగాట గ్రహించి) హా! హా! ఏమివిప రీతము! మహాకష్టంబు జరిగిపోయినది. హత్యయే జరిగినది నలుబదిమంది యు నిటులే గావింపఁబడి యుందురా!—(చూచి) హా! నా ప్రయత్నమంతయు భంగమైనది. నాయనుచరులందఱు హతమయిరి. నాగుట్టు బట్టబయలైనది. జననమాది స్వప్నమం దైన భీతియెఱుఁగని నా హృదయము మీదారుణవధలం గాంచి

తల్లడిల్లుచున్నది? ఏమిసేయుదును. ఛీ- ఏమిచేయుదునని విచా
రింపనేల? నాహృదయంబునకు భీతిసయితము గలుగఁగలదా! నావ్యూహంబులకుఁ బ్రతివ్యూహంబులం బన్ని-నా తెక్కలు తెగ నఱకి—నాకంఠము నురితాఁటిచే బిగియలాగిన యాకల్మషుని నేల రాచుదనుక నిదురింతునే?—రే! పాపీ! చండాలా! ఎంతపని జేసితివిరా! తులువా! నాగొంతుకను తెగని మొండికత్తిచే గోసితివటరా!- ఇక నీమరణము దాపురించె నిలువుము. అధిక పరితాపరోషాగ్నులచే దందహ్యమానమగు నాశరీరమునకు నీరక్తచందన లేపంబునగాని శాంతికలుగదురా దుర్మదాంధా! ఎట్టిబెట్టిదంపు కష్టంబులు నాకు గలుగనున్నను నిన్ను మట్టుబెట్టి నాప్రాణంబులు బాసెద.

(పోబోవగా)

చతుర—(కత్తితో ప్రవేశించి) రే! దొంగలరేడా! నిలునిలు నీమరణము దాపురించినదిలే! ఇక నెందుబోగలవు?

మైరా—ఓహో! కడుమోసముకలిగెను- ఇప్పుడు నే నిందుండక పారిపోవుటయే ప్రాణరక్షణమునకు మార్గము. (పారిపోగా కవాటము శిరమునకు దగిలి గాయమగును. మైరావణుడు పారిపోవును.)

చతు—సెబాస్. దొంగలరేడా! ఇఁక నీ వెంతదూరము పారిపోయినను నన్ను తప్పించుకొనజాలవు. నీఫాలమునందున్న గాయమే నిన్ను పట్టియీయగలదు. (అటునిటు జూచి) అప్పుడే తెల్లవారు వచ్చుచున్నది. రక్షకభటులవలన నేభీతియు గలుగకమున్నే- యాశవములను విముక్తిగాంచు మార్గ మారయవలయును. ఈ వార్త మాయజమానునితో చెప్పెదను.

(చతుర నిష్క్రమించును)

[చతుర అదృష్టగుప్తులతో ప్రవేశము]

అదృ—బిత్తరీ! ఏటికి నీ కీతత్తరపాటు?

చతు—స్వామీ! తత్తరపాటేమత్త కాసిని యెడల రిత్తయని నీచిత్తమున నమ్ముము. నీకుత్తుక తెగనరుక నెంచిన కత్తెరగానిని నాకత్తికి గుత్తగావింప నాయత్తపడితిని గాని యింతలో నాతోత్తుకొండు కీమొత్త నావలబడి మెత్తమెత్తగ బరువెత్తె—

అదృ—ఆ- ఆ- ఎవ డాదురాత్ముడు? ఎక్కడనున్నాడు.

చతు—స్వామీ! తమ రెరుంగకుండ నే నీరేయి గావించిన యీసాహసంబునకు నన్ను మన్నింపవలయును.

గీ. ప్రకటముగ నేడు నూనెవర్తకుడ నంచు
వచ్చినట్టి తుచ్ఛుండె నీవైరిసుమ్ము
దారుణంబైన మత్ఖడ్గఘాటికోడి
విఫలమానసుడయి పరువెత్తినాడు. (కత్తిచూపును)

అదృ—ఆ- ఆ- చతురా! ఆకత్తియేమి? ఆరక్తమేమి?

చతు—ఆమహోత్సవమును కన్నులార జూచెదరుగాని రండు.

(బుంగలకడకు గొనిపోవును.)

అదృ—ఇవియేమి? ఆచోరుడు తెచ్చిన బుంగలుకావా!

చతు—బుంగలో- బుంగలలోదాగిన దొంగలో!- చూడుడు.

అదృ—దొంగలా! చతురా! ఏన్గులంతటి మనుజు లీబుంగలలో నెట్లు దూరిరి.

చతు—నాచే పీన్గలగుటకు దూరిరని తోచుచున్నది.

అదృ—ఆ- నీవువారిని చంపితివా యేమి?

చతు—క్షమింపవలయును. ఆచోరులు నేటిరేయి చావక బ్రతికి యున్నచో మనము తెల్లవారుసప్పటికి బ్రదికియుండక చచ్చి యుందుము.

అదృ—ఇదియంతయు నా కమితాశ్చర్యముగా నున్నది ఏమిజరిగినదో విపులముగా నెరింగింపుము. నామనంబు తత్తరపడుచున్నది.

చతు—తొలుత నీశవములు వలుబడియీ మనయింటియందే తెరలు మార్గము చూపుడు. వృత్తాంతము సావకాశముగ నెరింగించెదను. ఈరేయి మీప్రాణములు మృత్యులోక ముఖద్వారము వరకరిగి తిరిగి వచ్చినవని మాత్ర మెరుంగుడు.

అదృ—చతురా! నాకొరకెంత సాహసమొనరించితివి. నా ప్రాణములను రక్షించిన నీకు నాశరీరము నర్పించుటకన్న మరుమేలు వేరేదియు గావింపలేను. ఏదీ!- ఇంతటి వీరకృత్యము సల్పిన నీవు నెత్తురుచేతులతో నుండగనే యొకముద్దిమ్ము.

చతు—తప్పు- తప్పు- ఇది సమయముకాదు

అదృ—ఈయానందమున నాకు తప్పొప్పులు తెలియవు. బలవంతముగనైన నిన్ను ముద్దిడుకొనకమానను. (ముద్దిడుకొనును.)

(ఇరువురు నిష్క్రమింతురు.)

4 వ రంగము:—వీధి.

[కరటకు డొంటరిగ ప్రవేశము.]

కర—అబ్బబ్బ! ఆపదికాదా నా యీచతుర!- వలుబడియుండి దొంగల నొక్కరాత్రిలో చంపిన దీనిఁజూచిన నాగుండెలు దడదడ గొట్టుకొనుచున్నవి. మాయజమానుడు- అదృష్టగుప్తుడు రహస్యముగ నన్నుబిలిచి "కరటకా! ఎంతధనవ్యయమైననసరే!- ఈశవములు నీయింటినుండి వగలింపవలయు"నని నాకాజ్ఞాపించినాడు. నాయొక్కని కీకార్య మసాధ్యముగ నున్నది ఏసాధనముఁ బరికింపవలయునో నాకు పాలుబోకుండనున్నది. అప్పుడే దిశల తెలతెల బారుచున్నది. అదిగో ఆవచ్చువాడెవ్వడో మా దమనకునివలె నున్నాడే! ఎన్నాళ్ళకు వచ్చుచున్నాడు.

[దమనకుఁడు ప్రవేశము.]

దమ—తినుచున్నకూటిలో మన్ను బోసికొని ఆవల నేమొకలదని యోచించి పరువెత్తినవాండ్రందఱగతి యిదే! ఏ మొగము బెట్టుకొని మరల నదృష్టగుప్తుని మొగము జూడగలను? (ముందుచూచి) అదిగో! మా కరటకుఁడు పొద్దుననే యటునిటు దిరుగుచున్నాడు. కరటకా! కరటకా!!

కర—ఓరీ! దమనకా! ఎన్నాళ్ళకు వచ్చితివిరా! అచ్చువేసిన ఆఁబోతువలె తిరిగితిరిగి కొంపజేరితివా?

దమ—ఓరీ కరటకా! ఇల్లు వదలినతరువాత ఏమిచెప్పుదునురా. నా అవస్థ చెప్పుకొనుటకు సిగ్గగుచున్నది.

కర—ఏయవస్థలు పడితివి? ఏమిజరిగినది?—

దమ—ఇప్పు డవి చెప్పుట కవకాశము లేదు. ముందీమాట చెప్పు. నేను చెంపలువాయించుకొని రెండుకాళ్ళు పట్టుకొన్నచో నన్నదృష్టగుప్తుడు క్షమించునా?

కర—ఇప్పుడు నీవు చెప్పినది వినుటకు సావకాశము లేదులే! నీవు పిట్టకల్లు మానినచో క్షమించును రా! అదృష్టగుప్తునిదగ్గర జేరినతరువాత నాగొంతుతడి అభ్యాసము పోయినది.

దమ—పోనీ బాబూ! నీతోపాటు నేనుకూడ మానెదను. నీకాళ్ళు పట్టుకొందును. నన్నేలాగునైన నదృష్టగుప్తునివద్ద జేర్చి పుణ్యము గట్టుకొమ్ము.

కర—చపలచిత్తపుముండకొడుకవుగదా! నిన్ను నమ్ముటెట్లు?

దమ—తిన్నగా సాగినంతవఱకే చపలచిత్తముగాని-కూడు లేనప్పు డేమి చపలచిత్తమురా!

కర—కూడువచ్చినతరువాత మరల చపలచిత్తము తిరుగునేమో నిన్నెవరు నమ్మగలరు.

దమ—ఇంతయనుభవమైన నింక చపలచిత్తమా!

కర—అట్లయిన చెంపలు పళపళవాయించుకో!

దమ—బాబూ! బుద్ధి గడ్డితిన్నది. (చెంపలువాయించుకొనును.)

కర—(తనలో) శవములను పూడ్చిపెట్టుపనిలో వీనిసహాయముగొని వీనిపై నదృష్టగుప్తునకు దయగలిగించెదను. ఎంతసొమ్మయినను వెచ్చింపదలచినాడు గనుక మాకదృష్టగుప్త డీపనిలో నేమైన ముట్టజెప్పకపోడు. (ప్రకాశముగ) సరే! నీవు వకపనిచేసితివా! దాని కదృష్టగుప్తు డమితానందమునంది నిన్నుదయతోజూచును.

దమ—నీవు చెప్పినట్లుచేయుదును—ఏమిపనియది?

కర—అతిరహస్యమగుపని. వెల్లడిచేసిన నీప్రాణములు పోవును.

దమ—నన్నెరుగవటరా! కరటకా!

కర—సరే! రమ్ము చెప్పెదను. (ఇరువురు నిష్క్రమింతురు.)

5 వ రంగము.

మైరావణుని గుహ.

మైరా—అకటకటా! కళావిహీనమై నిర్మానుష్యమైయున్న యీగుహాతలమును జూచిన నాగుండెలు బ్రద్దలగుచున్నవి. జీవకళలతోడ నిరంతరము ధనలక్ష్మి కాస్థానపీఠమై కిలకిలలాడుచుండు నా గుహాతలము నేడీరీతి నిర్జీవమై యొసంగుటఁ జూచియు మొండితనమున నాప్రాణము లీశరీరమును వదలిపోకున్నవిగదా! నలుబది మంది పరిచరులు గొలువ గ్రహసమూహమధ్యంబున వెలుగు మార్తాండునిగతి-నిం దమందానందమునఁ జరించునేను నేడిటు లేకాకినై రావలసెఁ గదా!—కటకటా! కాలమహిమ! ధనలక్ష్మి! నిఘచఁ చఁఽగట నిన్నుఁడఁగదా స్వేన భవఁబునఁ దెఽసి కొంటిని.

సీ. పంచకల్యాణిపైఁ బఱగెడు నామ్రోలఁ
జేరెడు సరదార్లు లేరు నేఁడు
యిఱువేయుఁగనె నా కీశలావల నిల్చు
శూరమండలి గానరారు నేఁడు
సంచులకొలఁది యైశ్వర్యంబు గలగల
లాడింప నొకఁడైన లేఁడు నేఁడు
కనుదోయి మిఱుమిట్లుగల్గఁ జూపట్టునా
రజితాచలము గానరాదు నేఁడు
భయదమై రావణుని కీర్తి బాసె నేఁడు
అవనితలమెల్లఁ దలక్రిందు లయ్యె నేఁడు
విలయసమయంబు భువి నుద్భవిల్లె నేఁడు
కడకు పాతాళగుహ పాడుబడియె నేఁడు.

ఈయవనీమండలం బెల్ల నే రావణుండని పలికినంత గడగడాయమానం బగునట్లు చరించిన నేను—నేటికొక్క మానవాధమునకై మానంబు బాసి, దీనుండనై ప్రాణభంగంబున కోర్తునే! ప్రాణంబులు వీడిన వీడుగాక! కడసారి నాకంఠంబునుండి ప్రాణవాయువు లుండుదనుక నాపరితాపంబున కనుతాపంబు రానిత్తునే!—ఆకుటిలకర్ములనెల్లర నాక్రూరకరవాలంబున కాహారంబు జేయుదనుక నామనంబూరటనందుట లేదు. ప్రాణంబులు తల్లడపాటునందుచున్నవి. అకటా! ఎట్లుభరింతు? ఈకన్నులతో నీవినాశగుహాతలముంగనిభరించుటకన్న-నీకటారితోఁ బొడుచుకొని భూమి కొరగుటయేమేలు. (ఆలోచించి) ఛీ! పౌరుషంబువిసర్జించి ప్రాణహత్యకియ్యకొందునా? వలదు. ఆతులువలకు నాదోర్దర్పంబు చవిజూపించివారితోఁగలసియేపరలోకంబునకరిగెదగాక! పరలోకంబుననైన నావిరోధులైన యీపాపులహృదయాంతరంబులు

శాంతంబుగనుండనిచ్చెదవా? ఆ గాఁడు నేను, నాపరిచరులమరణం బునకు పరితాపంబునందుచుఁ బరిమార్చిన గాగిణాత్ముని నణోదను కించుచుంటిలో నొకపిశాచిని నావెనువెంట నంటివచ్చె. అప్పుడు నాయీషాలతలంబు కవాటంబునకుఁ దటాలునఁ దగులుటచే నిల్లు పలాయితుండఁ గావలసివచ్చెఁగదా! తెలతెలవాఱు నాకను వెలుతురులో నా కులట నన్ను గుర్తించియుండునా? గుఱుతించిన నేమి? పలు వేసంబులఁ బగుల కెఱుక రాకుండ సంచరింప నేర్చిన నే నొకరికిఁ జిక్కుదునా? చిక్కినవారి నుక్కడంపక దక్కవాఁడనా! పరమపిశాచస్వరూపిణియగు నా రాక్షసియే నాపరిచరులం బరిమార్చియుండును. దానిపసదూల్చు టీమైరావణున కొక లెక్కగాదు. (కొంచెము గి) అహో! యేమిది? నాకు దుర్నిమిత్తంబులనేకంబులగుచున్నవి. అయినను నీసికి నావంటివాఁడు లెక్కసేయఁగూడదు. అకటకటా! మన స్సెంత సరిపుచ్చుకొందమన్నను నా కూరటగలుగదే! -గర్భాంతరాళమునుండి పొంగిపొరలివచ్చు నీదుఃఖాగ్నిని జల్లార్ప నావిరోధుల వేడినెత్తురు దక్క వేఱుమార్గము లేదు. పరిపంథిగర్వపర్వాపహరణధూర్వహా ముకునోర వాలమా! నీకు వరాకు. చిరకాల మున్నవాసితమగు రోపాతాళ గుహాంతరాళమా! నాకు నీబుణము దీఱిపోయినది. పొరలివచ్చు దుఃఖము నణంచుకొని కన్నులగారు బాష్పంబులను రెప్పలనప్పగించి నీకడ సెలవుపుచ్చుకొనుచున్నాను. శత్రువులం బరిమార్చి యాత్మహత్యగావించుకొనను వ్యక్తుండనై యున్న యీమైరావణుఁ డిఁక నిన్నుఁ గనఁజాలఁడు. నీకిదే జోహారు. ఓ యరణ్యానమా! నాకు సెలవు.

(నిష్క్రమించును.)

6 వ రంగము.

అదృష్టగుప్తుని యిల్లు.

[ప్రమద, చతుర ప్రవేశింతురు.]

ప్రమ—చతురా! నిన్నటిదినమంతయు నేకాదశి; యుపవసించియుంటిని. పెందలకడ వంటకావలయును. నీవు గిల్లుకొనినదే గిల్లుకొనుచు పొద్దెక్కించిన మీఁబవడకు. తెలిసినదా! అదృష్టగుప్తుఁడు నిన్ను వెనుక వేసికొనరాని! నేను వెఱచువాననుగాను. మది నుంచుకొమ్ము.

చతు—అమ్మా! ఒక్కనిముసమున వంటజేసిరావా! అదెంతపని? (నిష్క్రమించును.)

ప్రమ—కరటకా!

కర—(ప్రవేశించి) పంకా లాగుతుండానమ్మా!

ప్రమ—ఓహో! ~~ఈ~~శీతకాలమున మీచతురారాణిగారికి పంకాలుగావలసివచ్చినవిగాఁ బోలు నేమి?

కర—చతురమ్మగారికి గాదమ్మా! బాబుగారికి.

ప్రమ—సరే! ఎవరికైనా నాకేల? ఐశ్వర్యవంతుల కెన్నిసుఖములైనఁ గావలయును. మగఁడు చచ్చి-విధవనై-విరాగినై సుఖమునకు నోఁచుకొనని నిర్భాగ్యురాలను నాకు వారి ప్రస్తావనమేల? నిన్నటిదినమంతయు నేకాదశి యుపవసించియుంటిని. నేఁడు శీఘ్రముగ నతిథిపూజ చేసికొని పారణచేయుదము. పంకాతాటి నటులో కమ్మీకిఁబట్ట వేసి-బయట గుమ్మమువద్దఁగూర్చుండుము. ఎవరైన సాధువులు, యోగులు వచ్చిరేని-మనయింటికి సగౌరవముగఁ గొనిరమ్ము.

కర—పంకాతాడొగ్గేస్తే బాబు సుక్కొలిగ మొసస్తాడేమో.

ప్రియ—ఏమీ! తనవలపులాడియగు చతురికొఱకు గులాబిపూలదండ లు తెచ్చిన నేమియనని మీయయ్య నాకొఱకు వ్యయపఱచిన యొక్క నిముసమునకు నీమక్కలు విఱుగఁబొడుచునా?-అపును. నాభర్త తన్ను చిన్ననాటినుండియుఁ బోషించిన విశ్వాసము నకు మీయయ్య యిట్లనడామఱి! ఎంతకాలమునుండియో నా పిడికిట్రిగుద్దులకు వెన్నొగ్గిన పిఱికిపందవు! నేటికి నేరు నీకంటికి బానిసగఁ గనుపడితిని. అదృష్టగుప్తుఁడును చతురయు నీకు యజ మానులైరి. ఆహా! విశ్వాసదేవత మొత్తగుడ్డిదైపోయినది. ఐశ్వర్యమద మెంతపనిచేయును?

కర—(తనలో) నడుమ నాకు సావొచ్చిందిరా బాబూ!

[తెరలో అదృష్టగుప్తుఁడు.]

కరటకా! వదినెగారి యాజ్ఞను శిరసావహింపుము. ఎప్పుడు వారియానతి దాఁటవలదు. నీకిదే నాయాజ్ఞ.

కర—చిత్తంబాబూ! (తనలో అయ్యకాడ నేలమీఁద తొంగున్నా వొకటే అమ్మకాడ కిందతొంగున్నావొకటే!)

ప్రియ—కరటకా! ద్వారముననుండుము. నీయయ్యగారి యాజ్ఞయైనది గాదా! సంతుష్టిపడితివా!

(నిష్క్రమించును)

కర—(ద్వారముననుండును.)

[మైరావణుఁడు యోగివేషమున ప్రవేశము]

మైరా—(తనలో) అకటా! కాలమహిమ—

గీ. తరణికిరణకాంతి ధగధగ లాడెడు
కవచ మేగి, కలిగె కావిగుడ్డ
శత్రువీరకంఠ శతధావిదారిత
చండఖడ్గ మేగి, దండ మమరె.

కానిమ్ము. వైరప్రతీకారమున కెట్టినీచవేషముఁ దాల్చినను దోషము గాదు. నా వైరిప్రాణంబులఁ దీసికదా శాంతింపవలయు! ఈఖడ్గమును గుప్తముగా నుంచుకొందును. ఈ రాత్రి వీనియంతము గాంతును. నాఁడు నాపరివారమును బరిమార్చి—నన్ను వెలిపించిన పిశాచినిం దొలుతఁ దూలించి పిదప నావిరోధిని వధించెద. అంతదనుక కపటంబున నటించి నా వేషంబు సమర్థించుకొందును.

కర—అడుగో! సన్నాసోడు రానేవొచ్చేసినాడు. మరేటి? పెమిదెమ్మ గారికాడి కొక్క పరుగు నెళ్ళి సెప్పేస్తాను సామీ!

(నిష్క్రమించును)

మైరా—వీఁడెవ్వఁడో నన్నుఁజూచినతోడనే లోపల కరిగినాఁడు. కానిమ్ము. కరవాల మొకటి నాచేతనుండఁగా నెట్టికష్టముం గలుగదు.

[ప్రమద, కరటకుఁడు ప్రవేశము]

కర—ఇల్లిడిగో- వోశమ్మా! బైరేగినాకొడుకు.

ప్రమ—ఓరీ! పూజ్యుల నట్లు దూషింపుట కడుదోషము.

కర—మంచి సెడ్డలెరిక నేని మోటు ముండాకొడుకుని. నాకుదోసమేటి. ఆఁ-

(నిష్క్రమించును)

ప్రమ—స్వామీ! తాము మహానుభావులట్లు తోఁచుచున్నారు. తమ దర్శనంబున నాకు బ్రహ్మానందము గలిగెను. మాగృహంబు పావనంబయ్యెను. నేఁడు ద్వాదశియగుట-పారణంబొనర్చి నన్ను ధన్యురాలినిగాఁ జేయవేఁడెద.

మైరా—(తనలో) ఓహో! ఇది మఱింతవింతగానున్నది. కాని మ్మటులే సమ్మతింతును పదపడి విచారింతును. (ప్రకాశముగా) అమ్మా! మే మొకరియింట తడవు తడయువారము కాము. ఐనను నీవు కడు పూజ్యురాలివిగాఁ దోఁచుచున్నావు. అటులే వచ్చెదను.

చతు—(పరి॥మైరావణునిగుఱించి)ఔరా! ఈమోసగాడు తిరిగినమ్ముల
వంచింప నేగుదెంచెను. వీని నొసట నున్నగాయమును గుఱుతిం
పనా? క్రూరత్వముం గ్రక్కుచున్న వీనిముఖచిహ్నములచే నీ
వచ్చెపుదొంగ నెఱుంగఁజాలనా!-ఈసారిమాత్రి మీ ఛండా
లుఁడు చతురబారినుండి తప్పించుకొనిపోవలేఁడు.

పరిమ—చతురా! ఈపూజ్యునిఁ జూచితివా! ఈయనకు నేఁడు మన
యింట విందు సుమా!

చతు—అమ్మా! ఇది మొదటసారి కాదు. ఈయన యిదివఱ కొకమారు
మహాకష్టమున గాండిశీకుఁడగుచుండఁ జూచినట్లు జ్ఞాపకము.

మైరా—(తనలో) ఆ!-ఏమి?-ఇది నన్ను గుర్తించెనా యేమి?

పరిమ—చతురా! పూజ్యుల నట్లు దూషించుట తప్పు. నీయభిప్రాయ
మేమి?

చతు—ఏమియును లేదమ్మా! నేనే పొరబడియుందును అయ్యా! నేను
తొందరపడినందులకు క్షమింపవలయును. రండు. మీకు తగి
నట్లు గావింతును.

మైరా—(తనలో) ఆనాటిజగజంత యిదియే యని తోఁచుచున్నది.

పరిమ—ఊ- అయినను భయము లేదు. (అందఱు నిష్క్రమింతురు.)

7 వ రంగము.

అదృష్టగుప్తుని మందిరము.

[మైరావణుఁడు ప్రవేశించును.]

మైరా—(ఆత్మగతమున) ఔరా! విధివిపరీతము! పాతాళగుహాయం
తియుం బాఁడుపడి యీనికృష్టమందిరంబునం జేరెనా! (కలయఁ
జూచి) నాకన్ను లీమందిరమును జూడఁజాలక, మిగుల సంక్షోభ
ము గల్గుచున్నయది. ప్రళయకాల, కాలదండసమాన మగు

మదీయకరవాలము నిస్తేజమైపోయెనా? ఎట్టికష్టకాలములయందైన నట్టిట్టుగాక దిట్టమైయుండు నాగుండె దిట్టతనంబు నేఁడు పట్టుచెడి యెనా? త్రిలోకశాసనపటిష్ఠంబగు నాప్రతాపసారము నిస్సారమయ్యెనా? కాదు; కాదు. అంతయు నదృష్టమహిమంబని తోఁచుచున్నది. లక్ష్మీ! నీవెంత చంచలురాలవు!

ఉ. అంచితరీతి దుఃఖ మిసుమంతయుఁ దోఁపఁగనీక నన్ను మో
హించి సతంబు మద్గృహ వసించి, భుజాగ్రములందు నిన్ను మో
యించి, జగంబులందెచట నింతటి సంపదగల్గువాఁడు లేఁ
డంచుఁ దలంపఁజేసి తగునా యిటు గోతనుద్రోయఁ జంచలా!

తలంచినకొలందియు పరితాపము మహత్తరమై కర్తవ్యజ్ఞానము నశించుచున్నది. కట్టడివిధి యీమైరావణునిజాతకంబు నిట్లు తారుమారుగావించునని స్వప్నమందైనఁ దలంచి యెఱుఁగనుగా! ఈ మహావీరుఁడు పురుషునకోటువడియెనా? కాదు. అబలయై-అసహాయయైన యొక్క-హంతకారి కుస్తంత్రమున నంతమునగతికి వచ్చెను! ఇంతకన్న పరాభవం బింకేమిగలదు! నాచేతులతోడ పౌరజనులనందఱ నాపాపినికి బలియొసంగి చేతులు గడుగుకొంటిని! (ఆలోచించి) ఛీ! ఛీ! ఏమి యీనిర్వేదము! నాకిది తగునా? దీననేమైనఁ బ్రయోజనంబగునా? ఈకపటవేషంబున-నికాళరాత్రియం దీపాపాత్మురాలిం బరిమార్పక నిదురింతునా?

సీ. భూరిసంపత్ప్రభాపూరితం బైయున్న
గుహ నమానుషముగఁ గొల్లవెట్టి
సాహసోద్ధతిఁ బూని శవఖండయుగము నైం
ద్రపుజాలమునం బలెఁ దస్కరించి
గురుతుల నెల్ల గగ్గోలు గావించి నా
చేత లేచుక్కనుఁ జెనకఁజేసి

తైలభాండంబుల దాగియుండినవారి
నతిసాహసంబున హతము జేసి
దూర్తయుగుచు నన్నుఁ బలాయితునిగఁ జేసి
నట్టిదుష్టు నాహంతకి మట్టుబెట్టి
బహుళరక్తప్రవాహము ల్బారఁజేసి
ప్రాణములు బాయువాఁడ వైరంబు దీరఁగ.

సీ. ఆసమీరకుమారుఁ డసురమైరావణు
మాత్సర్యమునఁ బరిమార్చినట్లు
కనకకశ్యపుని నేపున నారసింహుఁడు
చీల్చి వక్షంబు పెకల్చినట్లు
దుశ్శాసనుని ఱొమ్ము దోశ్శక్తిఁ బెకలించి
రక్తంబు భీముఁడు ద్రావినట్లు
కంసదానవుని భీకరమూర్తియై కృష్ణుఁ
డంచితంబుగ వధయించినట్లు
సాటిలేని శౌర్యంబున నేఁటిరేయి
ప్రకట నిహతనిర్భిన్నశిరస్కుఁ జేసి
రక్తమును గ్రోలి నాదు వైరంబు బాసి
హాయిగా ప్రాణనిచయంబుఁ బాయువాఁడ.

(అటునిటుఁ జూచి) ఎవ్వరో వచ్చుచున్నారు. ఇఁక నాపాత్రంబు నభినయింపవలయు.

(మరల మునివృత్తినుండును.)

[చతురప్రవేశము.]

చతు—(స్వగ) విజ్ఞానశాలులగువారు దొంగను ముఖవీక్షణమాత్రముననే కనిపెట్టఁగల్గుదరు.

సీ. మదికి సమ్మతిలేనిమాటలు వినసట్లు
చరియింపఁ జూచెడుజనుఁడు దొంగ
వెకిలినవ్వులు ముఖప్రీతులకొఱకునై
బలవంతముగ నవ్వువాఁడు దొంగ
నిజము వాక్యముల ఖండితముగాఁ జెప్పక
పలువిధంబులఁ జెప్పువాఁడు దొంగ
యెదుటిప్రశ్నలకుఁ దా నేదియో మఱుమాట
వచియింపఁ జూచెడువాఁడు దొంగ
అడుగ నుపకారమును సేతు ననుచు- తుదకుఁ
దొంటచేయి చూపెడుమహాత్ముఁడు దొంగ-
పరుల నెమ్మొగంబులు తేరి పారఁజూడ
కఁగునిటులఁ జూచి మాటాడునతఁడు దొంగ.

శాని- యీమైరావణచోరుని మాయానటనంబు చతురులై రంగస్థలంబులఁ బేరుగాంచిన నటశిఖామణులకు నయిత మలవడదుగదా! (ప్రకాశముగా) మహాత్మా!

మైరా—(స్వగ) కటకటా! ఈరండయే కదా నాహృదయశల్యము! అట్లుండియు దీని నేమియుం జేయ లేక నిరర్థకుండనై యుండవలసివచ్చెఁగదా! (ప్రకాశముగా) అమ్మాయీ! ఏమి పని యుండి వచ్చితివి ?

చతు—మహాత్మా! నాకు వేఱుగా నేమిపనియున్నది? మీపనియుందే యుంటిని.

మైరా—మే మింక నొకజాముకాలమువఱకుఁ దపోనిష్ఠయందు మున్గెదము. ఇప్పుడు మా కభ్యర్థనీయము లగునవేవియును లేవు.

చతు—భోజనపదార్థములందు తమ కేవి ప్రీతికరములో యని—

మైరా—ఏపదార్థంబులను సిద్ధపఱచిన సరియే—కాని వానియందు లవణముమాత్రము మా కిష్టము గాదు.

చతు—(స్వగ) నా యనుమానమే స్థిరమైనది ! (పండ్లు కొఱుకుచు) ఓరీ మైరావణహంతకా ! నీకు మాయింట లవణ మిష్టము గాకుగా ! క్రూరుఁడా ! శత్రువు నింట నుప్పు దినరాదంగదా నీవిట్లు పలుకుట! కానిమ్ము (ప్రకాశముగా) మహాప్రసాదము; కాని- స్వామీ ! ఉప్పులేని పదార్థములు జీవములేని శరీరము వలె—ధనములేని మందిరమువలె—పరిజనులు లేనియధికారి వలె—నిస్సారములుగదా ! ఇట్టికోరికకుఁ గారణమేమి ?

మైరా—(స్వగ) ఏమిది! ఈమాటలన్నియు నాకే తగిలి వచ్చుచున్నవి! (ప్రకాశముగా) అమ్మాయీ ! అది నాకొకయాచారము.

చతు—ఇట్టివి మానవులకు సహజముగ శత్రులయింట నాచారములై యుండును.

మైరా—(తనలో) దీనితోడ విశేషప్రసంగము చేయఁదగదు. అమ్మాయీ ! నాకు జపసమయమైనది.

(నిష్క్రమించును.)

చతు—(క్రోధముతో) ఓరీ కష్టా ! నికృష్టా ! దుర్మదాంధా ! నాపాల బడితివిలే ! నీ వింకెందుఁ బోయెదవు ? నీ వీరాత్రి నాకటారి పాలఁబడక బ్రదికిపోవుదుగదా యనంతమగు నీయాశాప్రవాహ మునాఁగుట ! విషసర్పంబులకు మాత్రము లుండవని తలఁచితివా ! శార్దూలంబులకు మదమాతంగంబు లుండవనుకొంటివా! ఈచతుర నీపాలిటి కాలమృత్యువని తలంపకుంటివా ! మందబుద్ధీ ! చావుఁగోరియే నీ వీమందిరమున బ్రవేశించితివి; కానీ మాతను.........(ఇంచుకాలోచించి) వీని నిప్పు డేవిధంబునఁ

బోకార్పనగు ?-నిసురెంమతటి హతమార్తునా? ఔరా ! వీఁడా నిద్రించునట్టు! ఈఘంటనా ?.....కల్ల కల్ల—సమయము వేఁచి మమ్ము దంపనెంచిన హిందూ-విద్వేషులముగ విదిర్చుచునా ?-ఇది తగనియుక్తి-వీనిని రక్షకభటుల కప్పగింతునా !-సాహసము లేపి పిఱికిపని—నాకొకటి తోఁచుచున్నది. ఆపని చేయుదునా ? ఇది యెట్లుండునో-ఈరేయి-వీని యానందమునకై-నృత్యసభనొకటి గావించి, యందు సకలపరిషజ్జనుల సమక్షమున- సాహసమున చేత కటారిఁగొని తత్కాలమున వీని శిరంబు నెగురవేసెద-పైవిధానమునకుఁ బరమేశ్వరుఁడున్నాఁడు.

సీ. కృతయుగంబున శాంకరీదేవి మహిమ
రాక్షసు ద్రుంచె నేసాహసంబుచేత
జనకభూపతిపుత్రి శతకంఠదానవు
వధియించె నేబాహుబలముచేత
సత్యభామాదేవి దైత్యుఁడౌ నరకుని
ఖండించె నేపరాక్రమముచేత
ధరణి పృథ్వీరాజ తరుణి సంయుక్త యు
ద్ధం బొనర్చె నేదర్పంబుచేత
నట్టి సాహసస్థైర్యము లలవరించి
నేఁటిరేయి మైరావణు గిటడంచి
యంచితంబుగ హితము గావించి మమ్ము
రక్షణము సేయుమయ్య! శ్రీరామచంద్ర.

(నిష్క్రమించును.)

రంగము:—అదృష్టగుప్తుని మందిరము

నృత్యసభ.

[అదృష్టగుప్తుఁడు, మైరావణుఁడు, అదృష్టగుప్తుని బాంధవులు, అనేకు లాసీనులై యుండగా, చతుర కటారిఁ గైకొని నృత్యముచేయుచున్నది.]

చతు— —పాట—

యమన్—త్రిశ్రగతి.

దుర్మద శతారి। యీ। మిఁగారిచేతిది। కటారి।
నిర్మలమానసుల కెంచు। నియతినొసగు రాముకతు
కర్మచండాలురకును। గతిపతరంబయినశితు॥ దు॥

(విచిత్రరీతుల సభికుల చేతిలోని కటారిని భయంకరముగా పై కెత్తి చూపుచుండినట్లు నృత్యము చేయుచున్నది)

అందఱు—(ఆనందించుచున్నారు)

మైరా—(మొగమున భీతి కనఁబడుచున్నది)

చతు— యమన్—త్రిశ్రగతి.

లోకులధన మపహరించి - పీకల ధృతి నుత్తరించి।
ఆకార మలతిమార్చి - నట్టికట్టడుల వధింప॥ దు॥

(కటారిని మైరావణుని గొంతుపై కత్తినుంచి యభినయించును)

మైరా—(మహాభయమున తనకత్తికొఱకు ప్రయత్నించుచున్నాఁడు)

చతు—(పై చరణమును బాడుచు క్రమముగ సభికు లందఱికంఠముల పై నట్లే కత్తినుంచి అభినయించుచున్నది.)

మైరా—(భీతివానిని ఆనందించుచున్నాఁడు.)

అందఱు—(ఆనందించుచున్నారు.)

చతు— యమన్—త్రిశ్రగతి.

చతురచేతి దీకటారి- చెనటుల జీల్చెడుకటారి-
చాతుర్య మగుకటారి। జనామోద మగు కటారి॥ చ॥

(కటారిని సభికుల తలలపై నాడించుచు నాట్యముచేయుచున్నది.)

అందఱు—(ఆనందించుచున్నారు)

చతు—(తీవ్రనాట్యము చేయుచు)

యమన్—త్రిశ్రగతి.

తొలకరిమెఱుపులను మించు। తళతళకాంతులనునించు।
నికటారి యిపుడెర- క్తప్రవాహములను గాంచు॥

(మైరావణుని గుండెలలోఁ బొడుచును.)

మైరా—హా! హా! హా! (నేలపై కొఱగి కొట్టుకొనుచున్నాడు.)

(అందఱు విభ్రాంతినందుచున్నారు. కొందఱీలలు వేయఁగా రక్షకభటులు ప్రవేశించి, చతురను బట్టుకొనుచున్నారు)

అద్భు—(కోపముతో) ఛీ! ఛీ! రాకాసీ! ఏమీపని చేసితివి?—సుగుణ రాసివని, ప్రాణంబులను రక్షించిన పరమోపకారివని, నిన్ను మన్నించినందులకు నాయింటికి వచ్చిన పూజ్యుండగు నతిథిని వధించి నాకెట్టియిక్కట్టుఁ గలిగించితివి? నీకేమైన నున్మాదము గలిగెనా?—ఏభూతమైన నిన్నావేశించెనా? పలుగాకీ!

చతు—అయ్యా! తొందఱపడవలదు. నన్నేభూతము నావేశింపలేదు. చిరకాలమునుండి మనగృహంబు నావేశించిన పెనుభూతము నేఁడు వదలిపోయినది. ఈకపటసన్యాసి యెవ్వఁడో కనులారఁ జూడుఁడు.

(గడ్డము లాగివేయఁగా నందఱు విస్మయమందుచున్నారు. పోలీసులు చతురను వదలి దూరముగ నిలతురు.)

అదృ—హా! ఏమిది? వీఁడు మైరావణుఁడనుచోరుఁడు గాఁడా?

చతు—వీఁడు మనప్రాణంబులం దీయవచ్చిన కీలెఱింగి యుపాయాంతరంబు గానక నిట్లొనర్చిన నాతప్పు మన్నింపవలయును. ఇదిగో వీనికత్తి.

(వానివస్త్రములనున్న దానిని తీసి చూపును.)

అదృ—ఓరా! ఎంతటక్కరియై యీదొంగ నాయిల్లు చేరెను! మరణాసన్నమైన వీనివదనంబుఁ గనుఁగొన్న నాగుండె లదరుచున్నవి.

చతు—గీ. దేశమం దెల్లయెడల పోలీసువారు
వెదకినను దొరుకని "వాఁడెవీఁడు" సుండు
నూనె గొనివచ్చి నినుఁ జంపఁ బూనినట్టి
"వాఁడెవీఁడు" సుఁడీ దుష్టవర్తనుండు
కపటసన్యాసివేషంబుఁ గాంచినట్టి
"వాఁడెవీఁ" డిట్లు నినుఁ జంపవచ్చినాఁడు.

ప్రియ—(ప్రవేశించి) చతురా! నాగురునాథుని జంపుటకు నీకు చేతు లెట్లువచ్చెనే పాపాత్మురాలా!

అదృ—వధూనికా! వీఁడు, నిగురునాథుఁడు కాఁడు మనము యోగ్యుఁడనిభ్రమపడిన వీఁడు మనలనందఱ జంపవచ్చిన నీచుఁడు. వీనిం జంపుటచేత నీచ యని మనమనుకొనుచున్న యీచతుర మన యందఱిప్రాణములం గాపాడిన యోగ్యురాలు.

ప్రియ—ఏమిది?—వీఁడు చోరుఁడా!

మైరా—(ఆయాసపడుచు రోషమున) ఓసీ—రాకాసీ—నాపరివారమును—నలబదిమందిని బరిమార్చి—తుదకు నన్నుసయితము—నీపొట్టను బెట్టుకొంటివి గదా!—వినోద నృత్య మని భ్రాంతినొందితిని గాని—మారణకృత్య మని యెఱుంగనైతిని

గదా—హా! హా!—ఈమైరావణుఁడు—తనప్రతీకారముఁదీర్చుకొనలేక ప్రాణంబులు బాయునా—మీరందరు ఇదె చచ్చితిరి చూడుఁడు (మైరావణుఁడు కత్తినెత్తి చతురను పొడువఁబోవ, పోలీసులు వాని నణచిపట్టుకొన తిరిగి పడిపోవును.)

మైరా—ఛీ!—ఛీ!—నన్ను మోసగించి చంపితిరి గాని, బహిరంగముగఁ జంప మీతరమా! హా! హా! (ప్రాణములు విడుచును.)

చతు—"వజ్రం వజ్రేణ భిద్యతే" మోసమునకు మోసమే ప్రతీకారమని యెఱుంగవలెరా పాపీ!

పోలీసు సూపరింటెండెంటు—(తన జేబులోనుండి యొక పటమును దీసి) చతురా!—ఈమైరావణమహాచోరుని కొఱకు సర్కారువారనేక దినములనుండియు వెదకుచుండిరి. ఈపటమును ప్రకటపఱచి వీనిని, వీనియనుచరులను నలుబదిమంది చోరులను బట్టుకొన్నవారికి పదివేల రూప్యములు బహుమాన మని సర్కారువారిదివఱకే వాగ్దానము చేసియుండిరి. ఈనీచరిత్రము నా కానందముఁ గలిగించినది ఆపదివేలరూప్యములు నీయవి. అదిగాక—నీ శౌర్యకార్యమునకు నీకు "శ్రీమతి" యని బిరుదు నిచ్చుచున్నాను. నేటినుండియు నీవు శ్రీమతి చతురాదేవి యని పిలువఁబడెదవు గాక!

(సువర్ణపతకము నిచ్చును)

(అందఱు కరతాళధ్వనులు చేయుదురు)

అదృ—(సూపరింటెండెంటుతో) అయ్యా! ఈచోరుని యనంతమగు ధనము నాచేఁ జిక్కియున్నది. దానిని నేను వ్యయపఱుపకుండ నుంచితిని. అందొక లక్షరూప్యములు కాంగ్రెసున కిచ్చుటకు నేను సంకల్పించుకొంటిని. తమ కనుగ్రహము గలదేని యట్లొనరించి మిగత ధనము సర్కారున కప్పగింపనున్నాను.

సూప—అట్లే చేయువచ్చును.

చతు—నాకు సర్కారువా రిచ్చిన పదివేలును స్వరాజ్యనిధి కొసంగితిని.

(అందఱు కరతాళములు చేయుదురు)

సూప—ఇంక మే మరిగెదము

(నిష్క్రమింతురు)

అదృ—చతురా! నీయుపకారభరమును నేను తీర్చుకొనలేను.

గీ. జముసింగననున్న నాప్రాణచయము నిలిపి
వంచకుఁ డెల్లరను వధియించినావు
వనితలను వీరకాంతవై ప్రోబలినావు
చతుర! నీయుపకారంబు మితిమీఱె

ఇందులకు నాప్రాణధనంబులు నీ కర్పించుటదప్ప వేఱేమియుం జేయలేను.

చతు—నేను స్వామిఋణముం దీర్చుకొంటిని. అధిక మేమియుం జేయలేదు.

ప్రేమ—చతురా! నిన్ను నేను పెట్టినబాధల కిప్పుడు మిగుల లజ్జించుచున్నాను. నన్ను క్షమింపుము.

చతు—అమ్మా! అటులాడఁదగునా; నాతల్లివి గావా నీవు? చిన్ననాట నుండియు నన్ను పెంచి యింతదానినిగాఁ జేసిన నీఋణమును నే నెన్నిజన్మములెత్తి తీర్చుకొనఁగలను?

ప్రేమ—నాయనా! అదృష్టగుప్తా! ఈబంధువులందఱియెదుట నీశుభకాలమున, నీవు మనసార వరించిన యీ శ్రీమతి చతురాదేవిని వివాహమాడుము.

అదృ—వధూసికా! మాయింటికి పెద్దవైన నీవే! నాకు తల్లివైన నీవే- వదినవైననీవే! నీయిష్టమెట్లో యట్లే గావింపుము—నీమాట కెదురాడుదునే!

(చతురాదృష్టగుప్తులు పూలదండలను వేసికొని పాణిగ్రహణము చేయుదురు. అందఱు మంగళము పాడుదురు.)

(అనుబంధము 22)

మంగళము.

షష్ఠాంకము.

సర్వమును

సంపూర్ణము.

అనుబంధములు.

1 ప్రమద. బ్యాగ్—ఆది.

ప॥ ఇదిగదూ నీవొనరించుచున్న దీ। యింటఁజేరి యొంటిపాటుగా నిట॥ నిది॥

అ॥ ప॥ సదభిప్రాయ విదూరుండ వగుచు। సంతతంబు నిల్లు గుల్ల సేయుచు॥ నిది॥

చ॥ (1) రాష్ట్రమువలదని—రావుబహదూరు పట్టమబ్బెననుచుఁ గులుకు చుంటివె?—కట్టడి వై—విస్కీలకు వైనులకిట్టె ధనముపాడు చేయుచును?॥ ట్లిది॥

(2) దొరలంచును దొరసానులంచును నీ। వరుసం లేక నహర్నిశంబులను। దొరలుచుంటివా క్లబ్బులలోపల। నరితమనక నీతాతచుట్టములె?॥ యిది॥

2 ప్రమద. కమాచి—ఆది.

ప॥ సైచెదనా। యిక గాచెదనా। సహీ। యిఁకచెదనా। నా। మదినీ। విధమును। పీచమడంచెద। హీనిమహ్లాద్ధతి। నెంచెద। గాంచెద। మనమున శాంతిని॥ సై చె॥

చ॥ అగునా। చతురంపైన దనకేటుతగునా। ముదిమైన దనకు మోహమూ। కపటమూ॥ సై చె॥

3 చతుర. కల్యాణి—రూపకము.

(ఏమోయిమగ్భతమునవలె)

ప॥ ఏలాజీవనము ?। మన దేశ సేవ। జేయనోపని॥ దేలా॥

చ॥ (1) శ్రీలఁజెలఁగు భరతమాత। కూళలచే సిరులఁమాయ। ఆలసింపక దేశారాధన। మాచరించి కీర్తిగాంచని॥ దేలా॥

(2) పావనచరణాంభోద । పారవశ్యమునందు మాతృ ।
దేవికనుల ధారాపాతము । తీరతన్ హరింపజాలని॥ దేలా॥
(3) శిరమువంచి దాసులగుచు । కరులఁగొల్చు భారతీయుల ।
చరితముల దొరలఁజేయు । దగినమార్గము నాలోచింపని॥ దే॥
(4) యూషతపర దేశవస్తు । మోహమున మునింగిపోంగి ।
గాఢదాస్యసాగరంబున । కంఠపూర్ణముగా మునింగిన॥ దేలా॥
(5) జయజయనాదములు సలిపి । జయతుజయతు భరతమాత ।
జయస్వరాజ్యమాతయనుచు । సంతసంబున సన్నుతింపని॥ దే॥

4 చతుర. మాల్ కౌన్—ఆది.

ప॥ పలుకఁగూడనే పాపపుమాటల । ప్రియమున ।
ననుగనుజనకుడ వేవృధా॥ ప॥
చ॥ (1) పాపమునకు మధు । పానము సలుపుచు । కోపతాపముల । కును
వెలిపొందక । నీపవిత్ర సామ్రాజ్యము నపయశ । కూపము
లంబడ క్రూరగమారుస్తువు॥ ప॥
(2) మనకులముల నిటు । సలుపుట పెంటేరె । సనయంబగు కులా
చారము నెఱుగరె । జనములు ఘనపరిహాసము సలుపరె ।
ధనమునకిడియా ఫలితము మీరిటు॥ ప॥

5 అదృష్టగుప్తుఁడు.

వాధనామక్రియ తిశ్రగతి.

ప॥ ఇంతజేసితే పరాత్పరా । నీ దాసుని న॥ న్నింత॥
చ॥ (1) ఎంతో ధనమిచ్చి । మరి । యెంతో వైభవమిచ్చి । యెంతయు
విద్యాప్రమోదితాంతరంగుఁ జేసి । సుంతయైన కరుణలేని సోద
రుని ఘటింపఁజేసి । కాంతారాంతరనివాసు । గా నొనర్చి ।
కరుణమార్చి॥ యింత॥

(2) ఏమిసేయఁదలఁచినావో? ఏమాయఘటించినావో । నీమాయల
నెఱుఁగఁదరమె । నిఖిలలోకపాలా ప॥ న్నింత॥

6. అదృష్టగుప్తుఁడు.

బీన్ ఫలాస్—ఆదితాళము.

ప॥ గోవింద దామోదరా । నారాయణ । గోకులవనసంచారీ॥
హరీ॥ గోవిం॥

అ॥ ప॥ పావనచరణ కృ । పాజలధీ ముని ।
సేవిత మోహనకార వినోదీ॥ గోవిం॥

చ॥ గృహమును బాసితి । సిహమును గోసితి । బహుమరితంబుల
నెఱుగక చేసితి । నీదయగోరితినయ్యా మురారీ॥ గోవిం॥

7. అదృష్టగుప్తుఁడు.

జయంతశ్రీ—ఆదితాళము.

(మరుగేలరా ఓరాఘవా వలె)

ప॥ గోదావరీ । కరుణాకరీ॥ గోదా॥

అ॥ ప॥ నీదాసుని న । న్నేలుకొమ్మతల్లీ । నిర్మలవిభవా । న్వితకల్ప
వల్లీ॥ గోదా॥

చ॥ నిన్ను జేరువారి । నిఖిలాఘములు । సన్నుతాంగి వేగ సమ
యింతువమ్మ । నిన్ను సన్నుతింప నేరనమ్మ దేవీ । చిన్నచూపు
మాని । చేరదీయుమమ్మ॥ గోదా॥

8. దొంగలు

బ్యాన్—రూపకం.

(చనుడందమూర వలె)

గంధమోదమూర । భుజాసాహులార । మహాశూరులారా ।

మహాధీరులార । భయాకారులారా । రిపుహారులారా । చెండు
డీ । ప్రచండులై । మహోద్దండులై । పుడమిజనము లడలి
మిగుల తల్లడిల్లగా । కాళీ । కృపావిలాస । ముననె మనకు ।
ధనచయంబు । లమరుచుండగా । హుషార్- హుషార్-
హుషార్- హుషార్॥ రండు॥

9 అదృష్టగుప్తుఁడు.

సురట—త్రిశ్రగతి.

ప॥ ఆశ్చర్యమయ్యెగా । ఈ గుహాతలముగాంచ మ॥ హాశ్చ॥

అ॥ ప॥ నిశ్చయానిశ్చయంబు । లెఱుగక మదిసందడించె । నిది మహా
ధనాన్వితంబు । సిరుపమమాయానుయంబు॥ ఆశ్చ॥

చ॥ సురకిన్నరఖేచరులకుఁ జూడ నద్భుతంబిది । నరులకలవిగాదు
కనుల । మెయి సమానుష తిలము॥ మ॥ హాశ్చ॥

10. ప్రమద.

బీన్ ఫలాస్—రూపకము.

(నాథా మీరలిటుల చింతిలుచుండగ వలె)

ప॥ నాథా । యిటులచనువు మరచి చరించుట తగునా॥ నా॥

అ॥ ప॥ దేహగేహములు సమసిన దిక్కెవ్వరు మనకూ॥ నా॥

చ॥ ఈసు రారసంబునాని । యిటులధనార్జనార్జనము మాని । నీస
ములుండుట గలదా । నింద్యమనుచు దలపవలద । దోసమార్గ
మును మానుము । తొంటివిధంబును బూనుము- అలలలలల-
అలలల వినాశమే ఘంబగున్॥ నాథా॥

11. మైరావణుఁడు.

బ్యాగ్ — త్రిశ్రగతి.

పనిగొని దొంగదొంగలన్ । చనుచను డింకగొంకకన్ ।
కనుగొని వాని యుంకువన్ । గొనియిటదెంచు తెండికన్॥ ప॥
ఘనగగనంబు దూరినన్ । వనధుందారి జేరినన్ ।
వనములఁ దోఁస బారినన్ । ఘనగుహలన్ వెలారినన్॥ ప॥

12. దొంగిలు అందఱు

బ్యాగ్ — ఆదితాళము.

దొరికితివారా । దుర్మదచోరా । దుష్టుడవే యఘచారా ।
బిరబిర నిన్ని । ఖరాసితలముల । బరిమార్తుము । కసిదీర॥ దొ॥
పరాక్రమించితివారా । బిరాననిన్ని ఘోరా । రణ్యంబునందే
భీకరగతి ప్రాణంబులు దీసెదమారా రా॥ దొ॥

13. ప్రమద.

సురట — ఆదితాళము.

ప॥ న్యాయాన్యాయములను విమర్శించుటకె నా । యిలు జేరితి
వా ఛీ । తులువా పలువా॥ న్యా॥
అ॥ ప॥ పాయ వెన్నిగతుల దూరిన । పనికిమాలినట్టి దుష్కృత్యంబుల॥ నా॥
చ॥ నామగండు నీదుపాతురూపము । నకే భ్రమసి చెడుదారుల
పాలయి । నీమకొల్ల కుంటబెట్టి నేటికి నిలువనీడ లేక తిరుగుచుం
డుట॥ న్యా॥

14 అదృష్టగుప్తుఁడు.

సింహేంద్రమధ్య — త్రిశ్రగతి (చింతిలకమ్మా వలె)

ప॥ ఇటుల నలుపుటా । మనకిపుడు శ్రేయముగున తగున॥ ఇ॥

అ॥ ప॥ కటకట యిటుపలుపు మన్న । కార్యహానిగాదటన్న॥ యి॥

చ॥ చతురత్వోడ నీయుపాయ । సమయమందు పగనుగొన్న ।
వితగ మనరహాస్యములను । వెల్లడించు । విధిదలంచు॥ ని॥

15. మైరావణుఁడు & పరివారము.

బ్యాన్—రూపకం.

మైరా—
భీతిని బొందకుడింక ని । శాతకృపాణంబుల నరి ।
వ్రాతంబు వధింపుడు హితు । లారా॥ భీ॥
పాతకుల నెల్ల । బాధించి వేధించి। పాలార్పరే । పగ। దీరా॥భీ॥

పరి—నీపద । సేవల । నేపార । జేసెదు । నీపరివారముగామా ।
మా పరాక్రమంబు । లేపార నాపాపి । రూపడంతుమో స్వా
మీ । కాళీ యనుగ్రహంబున జోహార్- జోహార్- జోహార్॥

మై రా—భీతి॥

16 మైరావణుఁడు & పరివారము.

(విమల కమల లాగు శాగు వలె)

మైరా—వెదుకబోదు
రిపుని చోగులాగా-

పరి—ఆ- ఆ- ఆ- ఆ-

మైరా—సత్వరముగ॥ వె॥

పరి.—తరులు గిరులు కరుంద రా బిరబిర నరిగెదము దోరా

మైరా—చతురనిధా । నములపధా । వళులయ ధా । గతినరయుఁడు॥
వెదు॥

17. మైరావణుడు.

ఖమాస్—ఆదితాళము.

పాతకమార్చెదన్ । ధృతిదూల్చెదన్ । ఖ్యాతిగూల్చెదన్ । రిపు
జాలముల్ । భూరిపరాక్రమ । విక్రమ । ధైర్యభు । జాసారము
సరి । నే । పా । రన్ ॥ పా ॥

భూతలమెల్లన్ । భీతినిజెందన్ । పాతకులందర । బోకార్తున్ ॥
ఏతరిసెంచిన । ఖ్యాతినిగాంచెద । శాతకరాయుధ । ధీ । శ । క్తిన్ ॥

18. జంబూకుడు & చతుర.

(ఆహా-ఆహా హే-వలె)

జంబూ—హాయి హాయిరే । రేమితాయీ । దీపకెమ్మోహి అందమైన
నారీ । సొగసైనఘటకారి । వారెవారె రేనింటారి । కులాధారి ।
సుకుమారి ; చిలుకలకొలికీ । అహో । మదనునిముల్లికీ॥ హాయి ॥

చతుర—చాలుచాలు తాతా । నీ । సరస । ముసలిసరసమూ ।
కొంగుపడి పరువమూ । పడపడి విరసమూ । వేగమే ధనమును
గొనుమా ।

జంబూ—హాయి ॥

19. జంబూకుడు.

జంఝూటి—అటతాళం.

ప॥ నారీమిటారీ । వయ్యారీ । హితకారీ । దారిజూపవె సుందరీ
అహో సుందరీ । అహో సుందరీ॥ నారీ॥

చ॥ (1) కనులగంతలుగట్టి । కర్రిచేతనుబెట్టి । నాతోడ నీతుయు
బూంతుం నాతకే॥ నారీ॥

(2) నంచిరూపాయలతో । చమడాలుగుట్టించి। గుట్టుదాచగ నన్ను।
గొంకులు దిప్పి॥ నారి॥

20 మైరావణుఁడు & పరివారము.

(ఎంతమోసగించెను యీనృపూడు వలె)

మైరా—కట । కటాచోరులా । రా మనయదృష్ట । మిటులు తారు
మా । రగుచుండెను॥ కట॥ పటుభయంకర గుహాతలమీవిధి ।
శ్మశానవిభమై తోఁచుచుండె॥ క॥

పరి—ఏలాయీగతి । జాలిదూలనో । స్వామీ । చేలతనంబిన తగు
నా । లీలనీజగజ్జాలమెల్ల గ । గ్గోలు పఱచు పరివారముండ॥

మైరా—కటకటా॥ (సాకీ) మనగుహాతలము పరులకు నలవిగానిదీ ।
సురాసురులకైన నజేయమైనదీ॥

పరి—ఏలా॥

21 చతుర. బ్యాగ్—అటతాళం.

ముదముచేకూర । వదరకచోర । సంతతముఁ గూర్చెద నంతస
మేపార॥ ము॥

మోసగించి మమ్ము । గాసిజేసిన । రోషకగ్ముల నెల్ల దుని
మెదనింక॥ ము॥

22 మంగళం.

మంధరధర । మంగళకర । మంగళంబు రా । మారసుందరా । శ్రీర
మేశబోధివరా॥ దాసభరణ దోషహరణ దానవేశనాశా ।
రాజరాజేశ్వరా । యోపరాత్పరా । శ్రీనివాస జగదీశ్వరా ।
శ్రీరమానాయకా । జగన్నాయకా॥

సంపూర్ణము.

రసపుత్రవిజయము.

(గ్రంథకర్త—శ్రీ ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారు.)

ఏరసపుత్ర వీరజ్యోతి హైందవ సామ్రాజ్య లక్ష్మీధురంధరుఁడగు నాలంఘీరు బాదుషా నుఱ్ఱూతలూగించెనో, ఏప్రచండవీరావతారము రాజకీయరంగమున నవనవాదర్శములం బ్రదర్శించెనో, ఏవీరసింహనామము క్షాత్రకగజములకు సింహస్వప్నమో యామేవాడ పార్థివుఁడగు రాజసింహుని దివ్యచరిత్ర. ఠాకూర్ దుర్గాదాసు నాటకమున సన్యాసివేషమున స్వాతంత్ర్యసంపాదనము సలిపెను. వీరమాత మహావీరమాతయై విలసిల్లినది; విమలమానసయగు విమల—ఏనారీలలామము జన్మమున, రూపనగరాధీశ్వరుని గర్భవారాశితోపాటు భారతేందిరాలలామము ధన్యురాలయ్యెనో—యా కళ్యాణగుణవతి, శ్రీరాజసింహవీరులపాణిగ్రహణాధీనమనస్కయై కావించిన యమానుషకృత్యములు—వీరవిహారములు—పడినకష్టములు చదివితీరవలయును; విమలసోదరియగు ధర్మచ్యుత కేసరీబేగం, ఆలంఘీరు బాద్షాను పెండ్లియాడి విమలతోఁ బ్రతినబూని యామెను తురకకిచ్చి పెండ్లిచేయ యత్నించి తుదకు తానే రసపుత్రుల చేతులలోఁ బడుట, ఔరంగజేబు సేన లాహారపానీయములు లేకగుహలోచిక్కుపడుట, దుర్గాదాసు ప్రచ్ఛన్నవేషమున. రూపనగర భైరవాలయమున చెప్పిన జ్యోతిషమున శృంగార రసోదయమగుచున్నది. విమల విసరినపూలగుత్తి మన్మథుని ఫిరంగిగుండై రాజసింహు వక్షమునం దగులుట, చదువరుల నానందసాంబుధిని నోలలాడించును. గులాముని చంద్రభోగల హాస్యము, తురకపెండ్లికొడుకు వెఱ్ఱిసరసము, గులాము చమత్కారము బాలుండగు అజితసింహుని శూరత్వము. అద్భుతసమన్వితములు. వింతలోనివింత-విమలను గాపాడుటకై మగవేషముతో వచ్చిన, వీరమాతను గాంచి విమల రాజసింహునిగా నెంచి శృంగారసంభాషణము చేయుట, ఆసమయమునకే వచ్చిన రాజసింహుడు వీరమాతను పరపురుషునిగ భ్రమించి యాగ్రహపడుట మిగుల చమత్కార రంగము. ఆలంఘీరు కాశీవిశ్వేశ్వరాలయధ్వంసము చేయుట, హిందువులమానసములం గలసి గగుర్పాటు గలిగించుట-వేదము-దేశభక్తిపూరితము. పద్యములొక్కొక్కటి లక్షరూపాయల విలువగలది. ఆంధ్రదేశ రంగస్థలములందెంతను వీరతాండవము సల్పిన మహాచరిత్రవీర నాటకము. ఔరంగజేబు పరిపాలనమంతయు నిందున్నది చదివిచూడుడు. నవరసములు వర్షించు నాటకము. ఇప్పుడిట్టి నాటకరాజమే తెలుగున రచింపఁబడుటలేదు.

వెల 1—0—0

వలయువారు—కురుకూరిసుబ్బారావు,
బుక్కు-సెల్లర్, భీమడోలు,
కృష్ణాజిల్లా అనివ్రాయవలెను.

ఆంధ్ర నాటకములు

	రు.	అ.
ఊర్వశీశాపవిమోచనము అ॥ సు॥	1	0
జయచంద్రచంద్రరేఖావిజయము	0	10
పకజాబుకావళి	1	0
గులేబకావళి	1	0
శ్రీకృష్ణవిలాసము	0	12
గర్వభంగము	0	10
శ్రీరామాంజనేయము పి॥ చి॥	1	0
సంపూర్ణభాగవతము శే॥ రా॥	0	12
శ్రీకృష్ణదేవరాయవిజయము	0	12
[illegible] విజయనగర్	0	12
విజయభాస్కరము జ॥ ల॥	1	0
ప్రభాకర డిట్టో	0	8
శారదావిజయం వే॥ స॥	0	12
చంద్రకాంత డిట్టో	0	12
[illegible] డిట్టో	0	12
[illegible] రాజసూయము శే॥ రా॥	0	12
మాలతీమధుకరము బు॥ స్వా॥	1	0
స్త్రీసాహసము వెం॥ వె॥	0	10
సత్యహరిశ్చంద్ర కా॥ పి॥	0	12
సంగీతసావిత్రి చి॥ మా॥	1	0
సత్యహరిశ్చంద్ర డిట్టో	1	0
సంగీత ప్రహ్లాద డిట్టో	0	12
సంగీత స్త్రీసాహసము	0	12
పద్మవ్యూహము	1	0
కృష్ణరాయబారము	0	12
చిత్రనళీయము	1	4
లవకుశ నా॥ స॥	1	0
రాధాకృష్ణ డిట్టో	1	0
వరవిక్రయము డిట్టో	1	0
[illegible] త్యా॥ వెం॥	1	0

	రు.	అ.
కుశలవ నాటకం పి॥ కు॥	0	12
సారంగధర డిట్టో	0	12
సంపూర్ణోత్తర రామాయణము రా॥ నా॥	1	4
సుమతీదేవి బు॥ కో॥	0	12
హనుమద్రామసంగ్రామము	0	12
లక్ష్మణ మూర్ఛ సో॥ రా॥	0	12
శకుంతల సో॥ రా॥	0	12
దాన వీరకర్ణ డిట్టో	1	0
సంగీత గులేబకావళి చ॥ మా॥	1	0
పాండవాజ్ఞాతవాసము ద్రో॥ పి॥	0	8
చతుర చంద్రహాస డిట్టో	0	8
మిష్ట్ర నారాయణరావు	0	10
రామదాసు [illegible]	0	10
శ్రీరామ వనము	0	8
శ్రీరామ ప్రవాసము	0	8
శ్రీరామోద్యోగము	0	8
శ్రీరామ విజయము	0	8
శ్రీరామాశ్వమేధము	0	8
వైదర్భీవిలాసము	0	12
ఆంధ్ర పతాకము	0	12
సంసారతరిణి దా॥ పు॥	1	0
రుక్మిణీ పరిణయం గ॥ శే॥	1	0
సీతాకల్యాణము బు॥ సీ॥	0	8
సంగీత విష్ణులీల చ॥ మా॥	1	0
చిత్రనళీయము నా॥ స॥	1	4
తపతీ సంవరణము కా॥ కో॥	0	12
సుక[illegible]త్రి రా॥ నా॥	1	0
సుగ్రీవ పట్టాభిషేకం సో॥ రా॥	0	12
సీతాకల్యాణము డిట్టో	0	12
శ్రీరామ జననము డిట్టో	0	12

పంపువారు:— కుసుమూరి సుబ్బారావు,
బుక్ సెల్లరు అండ్ పబ్లిషర్, భీమడోలు, పశ్చిమ గోదావరిజిల్లా.

రామదాసు

[గ్రంథకర్తలు:—రామనారాయణకవులు]

భద్రాచలరామదాసు నెఱుంగనివా రాంధ్రులలో నెవ్వరుందురు! ఆంధ్రులందఱును వ్యయప్రయాసములకోర్చి ప్రతిసంవత్సరము నరుగుచున్న భద్రారణ్యమధ్య క్షేత్రమే! శ్రీరామదాసుఁడగు కంచెర్ల గోపన్న, యీపురమున రామాలయమును నిర్మించి యందులకై తానీషాధనమును వ్యయపఱచిన కారణమున పండ్రెండేండ్లు కారాగారమున నున్న భక్తిరసపూరితదివ్యచరిత్రము! శ్రీరామదాసు గోలకొండలోని చెఱసాలలోఁబడి శ్రీరామనామమే జీవనముగ భక్తిపరవశుఁడై పాడినపాటలను మన మనేకమారులు వినియుందుము. భిక్షుకుల దీనారావములయందును, దాసరుల తంబురలందును, భక్తుల పాగవళ్ళములయందును భాగవతుల పదఘట్టనములందును మూర్తిభవించిన వీరామదాసుగారి పాటలే! నిర్జనములగు వరణ్యముల మధ్యమునుండి, మహోన్నతమగు నంతరాళమునుండి అగాధమగు సాగరాంతరమునుండి, దివ్యకంఠములనుండి శ్రోత్రపేయము చేయునవి యీ రామసంకీర్తనములే!

ఈరామదాసుగారు కారాగారప్రాకారములనడుమ, భక్తితన్మయుఁడై పద్మాసనము వేసికొని, యీహాప్రపంచమున శ్రీరామునితో నాయప్పనాకిమ్మని తగవులాడినాఁడు. ఒక్కొక్కప్పుడు రామా అపచారము సల్పితినని, యాతనిపాదములపైఁ బడి చిన్నపిల్లవానివలె నేడ్చినాఁడు. మఱొకప్పుడు రామునిఁజూచి వెఱ్ఱివానివలె నూరక నవ్వదొడఁగినాఁడు. ఆహా రామభక్తిప్రబోధము! ఈభాగములన్నియు నీనాటకరాజమున కవిబ్రహ్మచేఁ జిత్రింపఁబడినవి!

తానీషా రామదాసుల పూర్వజన్మచరిత్రలు-కబీరు నాదేశమున, రామదాసు శ్రీరాముని జాడగోర, రాముఁడు మహిషాకారమునరాగా రామదాసు భగవంతుఁడని యెఱుంగక కొట్టుట, శ్రీరాముని తాడనము చేసినందులకై రామదాసు కారాగృహముల దెబ్బలుతినుట, ఆలయనిర్మాణము, రామదాసు పుత్రుడు మరణించి రామానుగ్రహమున జీవించుట, తానీషా ఆగ్రహము, రామదాసు తానీషాల సంవాదము రామలక్ష్మణులర్ధరాత్రి రాజభటవేషములతో తానీషాఅంతఃపురముఁ బ్రవేశించి సంవాదము చేయుట, తానీషాకు సొమ్ముచెల్లించి యాతనిని ప్రాణహత్యా ప్రయత్నమునన్న రామదాసునకు కారాగృహమున నిచ్చియదృశ్యులగుట, తానీషా క్షమార్పణము, రామదాసు భద్రాచలమున శ్రీరామ కైంకర్యము చేయుట-భక్తిరసభరితములగు పాటలతోనున్నది చదువవలసిన నాటకము. వెల 1—0—0

వలయువారు—కురుకూరి సుబ్బారావు,

బుక్కుసెల్లర్, భీమడోలు.